WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, మార్చి 2, 2025 | సంపుటి - 21 | సంచిక 165 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

**ఉదహరింపు ..**

శిల్పం చెక్కక
ముందు బండ...
శిక్షణ పొందక
ముందు మొండి...
ప్రతిభ వెనకాల
ఎంతో ప్రయాస...
సో..
కాలానికి వదలకు
భరోస..



- అలిశెట్టి ప్రభాకర్

## తీన్మార్ మల్లన్నకు బిగ్ షాక్..
# కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్



- ఆదేశాలు జారీ చేసిన కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి
- పార్టీ నియమాలు పాటించకపోవడమే కారణం..!

**హైదరాబాద్, (నినాదం):** కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశారు. ఈమేరకు ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## ఇసుక అక్రమ రవాణాపై
# ఉక్కుపాదం

'నిర్మాణరంగ సంస్థలకు అవసరమైన ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలి. సరైన ధరలకు సరఫరా చేస్తే అక్రమాలకు ఆస్కారం ఉండదు. హైదరాబాద్ నగరానికి మూడు వైపులా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలి. క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. మైనర్ ఖనిజాల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలి' అని సీఎం ఆదేశించారు.

- ప్రభుత్వం చేపట్టే పనులకు అందుబాటులో ఇసుక
- అధికారులను ఆదేశించిన సిఎం



**హైదరాబాద్,మార్చి1(నినాదం):** మోపాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే పనులకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ నుంచే ఇసుక సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ఖనిజాభివృద్ధి శాఖపై నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడారు. ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. తొలుత గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని,

▸▸తరువాయి2లో

## మహిళాదినోత్సవ కానుకగా పలు కార్యక్రమాలు

- 8న పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించనున్న సిఎం రేవంత్

## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్ ఆవిష్కరించిన సిఎం

వివరాలు 2లో..

## తనిఖీలు ఉన్నా
# తగ్గేదేలే..!

## ఇసుక రీచ్ నిర్వాహకుల అడ్డదారులు

- నిబంధనలకి విరుద్ధంగా అర్ధరాత్రి లోడింగ్
- సూరవీడు, చొక్కాల ఇసుకరీచ్‌లో నిబంధనలు పాతర
- రాత్రివేళ కొరవడిన అధికారుల నిఘా



ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపి ఇసుక రీచ్ లలో అక్రమాలు అరికట్టాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలంలో అధికారులు సక్రమంగా అమలు చేయడంలేదనే ఆరోపణలు వ్యక్తమౌతున్నాయి. అక్రమ ఇసుక రవాణా నిరోధానికి, నిబంధనల అమలుకి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను పక్కనబెట్టి ఇక్కడి ఇసుక రీచ్ నిర్వాహకులు ఎత్తులకి పైఎత్తులు వేస్తున్నారు.

**వెంకటాపురం(నూగూరు) నినాదం:** మండలంలో నిర్వహిస్తున్న సూరవీడు కాలనీ, చొక్కాల ఇసుక రీచ్‌లలో నిబంధనలకి విరుద్ధంగా అర్ధరాత్రి లారీలకి ఇసుక లోడింగ్ చేసి పంపుతున్నారు. అర్ధరాత్రి అయితే తనిఖీలు చేసే అధికారులు ఎవరు ఉండరని లారీ యాజమానులతో మాట్లాడుకొని లారీలు అక్కడే ఉండేలా చూసుకొని అర్ధరాత్రి లోడింగ్ చేసి జిల్లా సరిహద్దు దాటించేందుకు ప్రణాళిక వేసి పక్కగా అమలు చేస్తున్నారు. చీకటిమాటున ఓవర్ లోడ్ వేసి సొమ్ము చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**నిబంధనలకి విరుద్ధంగా లోడింగ్**

ఇసుక మాఫియా ఇక్కడ నిబంధనలకి విరుద్ధంగా లోడింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది.

▸▸తరువాయి2లో



## త్వరలో ఉప ఎన్నికలు తప్పవు

- మంచి చెప్పడానికి రేవంత్ చేసిందేమీ లేదు
- తెలంగాణ భవన్‌లో కెటిఆర్ వ్యాఖ్యలు

వివరాలు 2లో..

## మామునూర్ ఎయిర్‌పోర్ట్ ఘనత మాదే

కాంగ్రెస్, బిజెపిల పరస్పర ఘర్షణ

**వరంగల్, నినాదం:** మామునూర్ ఎయిర్‌పోర్టు ప్రాంగణం దగ్గర తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. మామునూరు ఎయిర్ పోర్ట్‌కు ఆమోదం రావడంతో కాంగ్రెస్, బీజేపీ ఆధ్వర్యంలో వేరువేరుగా సంబరాలు చేసుకుంటున్నారు.

వివరాలు 2లో..

## 5 నుంచి ఇంటర్ పరీక్షలు..
# డిజిటల్ వాచీలు బ్యాన్

విద్యాశాఖ కార్యదర్శి శాంతికుమారి ఆదేశాలు

**యాదగిరిగుట్ట, నినాదం:** ఇదంతా హైటెక్ యుగం టెక్నాలజీ చేతిలో ఉంటే ఏదైనా చేయొచ్చు. అయితే టెక్నాలజీని మంచికి ఎంతగా వాడుతున్నారో చెడుకు కూడా అంతే సమానంగా, ఇంకో మాట చెప్పాలంటే ఓ మెట్టు ఎక్కువే వాడుతున్నారు. అయితే హైటెక్ కాపీయింగ్ అనేది ఈమధ్య మరీ పెరిగిపోయింది.

వివరాలు 2లో..

## భౌతికకాయాల వెలికితీతకు తీవ్రంగా కృషి

- ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో
- 8మంది సజీవసమాధి
- సహాయక చర్యల్లో ఎక్కడా పొరపాట్లు లేవన్న మంత్రి జూపల్లి



**దోమలపెంట, నినాదం:** ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతి చెందినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు.ఈ మేరకు ప్రమాదంపై కీలక ప్రకటన చేశారు. ఉదయం టన్నెల్ ప్రమాదస్థల ప్రాంతానికి

▸▸తరువాయి2లో

## ఉత్తరాఖండ్ ప్రమాదంలో నలుగురు
# మృత్యువాత

కొనసాగుతున్న సహాయక చర్యలు



**డెహ్రాడూన్, నినాదం:** ఉత్తరాఖండ్ లో గత కొన్ని రోజులుగా మంచు కురుస్తుండటంతో భారీగా మంచు చరియలు విరిగిపడిన క్రమంలో ప్రమాదానికి గురైన వారిలో నలుగురు మృత్యువాత పడ్డారు. మంచుచరియలు విరిగిపడ్డ కారణంగా వాటిని తొలగిస్తున్న కార్మికుల్లో 55 మంది అక్కడే చిక్కుకుపోయారు. శుక్రవారం నుంచి కొనసాగుతోన్న సహాయక చర్యల్లో భాగంగా 50 మందిని ఆర్మీ రక్షించింది. అయితే వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండగా..

▸▸తరువాయి2లో



## ప్రజల వద్ద రూ.6400 కోట్ల విలువైన
# 2వేల నోట్లు

మరోమారు మార్చుకునే అవకాశం ఇచ్చిన ఆర్‌బిఐ

దేశంలో రూ.2వేల విలువైన కరెన్సీ నోటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉపసంహరించుకుని దాదాపు 20 నెలల పైనే అయినా ఇంకా రూ.6400 కోట్ల విలువైన నోట్లు ప్రజల చేతుల్లోనే ఉన్నాయని తాజాగా ఆర్‌బీఐ వెల్లడించింది.

# అజేయశక్తిగా ఎదుగుతున్న భారత్

- కుంభమేళాతో నైపుణ్యాన్ని చాటాం
- ఎన్ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025 లో ప్రధానమంత్రి మోడీ



**ఇన్నేళ్లు శ్రామిక శక్తిగా పేరుపొందిన భారతదేశం ప్రస్తుతం ప్రపంచ శక్తిగా రూపొందుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇటీవల పెద్దఎత్తున మహాకుంభమేళా నిర్వహించి నిర్వహణా నైపుణ్యాన్ని చాటుకుందని, రోజుకో రికార్డును భారతదేశం సృష్టిస్తోందని చెప్పారు.**

**న్యూఢిల్లీ, నినాదం:** భారతదేశ నిర్వహణా నైపుణ్యం, ఆవిష్కరణల సామర్థ్యాన్ని ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని మోదీ అన్నారు. దేశ రాజధానిలో శనివారంనాడు నిర్వహించిన ఎన్ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025 లో ప్రధానమంత్రి మాట్లాడుతూ, భారత్ గురించి ప్రతిరోజూ సానుకూల సమాచారం వస్తుండటంతో ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తూ, భారత్‌కు రావాలని తహతహలాడుతున్నాయని చెప్పారు. ఫిబ్రవరి 26వ తేదీతో ప్రయాగ్‌రాజ్‌లో

▸▸తరువాయి2లో




## తీన్మార్ మల్లన్నకు బిగ్ షాక్..
## కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్



పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించడమే కాకుండా బీసీ కులగణన ప్రతులు చించడంపై ఆ పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. దీనిపై వివరణ ఇవ్వాలంటూ మల్లన్నకు ఫిబ్రవరి 5న షోకాజ్ నోటీస్ జారీ చేశారు. 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరినా.. మల్లన్న నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు మల్లన్నను సస్పెండ్ చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదన్నారు. మల్లన్నను ఎన్నో సార్లు హెచ్చరించినా మార్పు రాలేదన్నారు. బీసీ కులగణన ప్రతులు చించడంపై ఏఐసీసీ సీరియస్ అయిందన్నారు. మల్లన్న చేసిన వాఖ్యలు చాల తప్పు అని ఆయన పేర్కొన్నారు. ఏఐసీసీ నిర్ణయం మేరకే తీన్మార్ మల్లన్న సస్పెండ్ : టీ పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెన్షన్‌పై టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. తీన్మార్ మల్లన్న విషయంలో ఏఐసీసీ నిర్ణయం తీసుకుందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతోనే తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి ఇది ఒక హెచ్చరిక అని ఆయన తెలిపారు. భవిష్యత్‌లో ఎవరైనా పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఆ పార్టీ వేటు వేసిన సంగతి తెలిసిందే. తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరి 5న తీన్మార్ మల్లన్నకు కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ వ్యతిరేక చర్యలపై మల్లన్నను కమిటీ వివరణ కోరింది. ఫిబ్రవరి 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని మల్లన్నకు కమిటీ గడువు ఇచ్చింది. వివరణ ఇవ్వకపోవడంతో తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ పార్టీ వేటు వేసింది.

## అజేయశక్తిగా ఎదుగుతున్న భారత్



ముగిసిన మహాకుంభ్–2025 గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఒక టెంపరరీ సిటీలో నదీతీరాల వెంబడి కోట్లాది మంది ప్రజలు పవిత్రస్నానాలు చేయడంపై యావత్ ప్రపంచం ఆశ్చర్యంతో చూసిందని,మహాకుంభ మేళా నిర్వహణ భారతదేశం పాటించే నిర్వహణా నైపుణ్యాలు, ఆవిష్కరణలను ప్రపంచానికి చాటిచెప్పిందని అన్నారు. భారతదేశం గ్లోబల్ శక్తిగా ఎదుగుతున్న వైనాన్ని మోదీ వివరిస్తూ, ఏఐ సదస్సులో భారతదేశం కో-హోస్ట్‌గా వ్యవహరించిందని, భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో భారత్ కీలక భూమిక పోషించనుందని చెప్పారు. తదుపరి ఏఐ సమ్మిట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుందని చెప్పారు. ఏఐ, గ్లోబల్ ఎకనామిక్ సమ్మిట్ల ద్వారా టెక్నాలజీ, ఇన్నొవేషన్, గ్లోబల్ డిప్లొమసీలో ఎదుగుతున్న శక్తిగా భారత్ కీలక పాత్ర పోషించనుందని స్పష్టం చేశారు. భారతదేశం సెమికండక్టర్లు, విమాన వాహక నౌకల తయారీ వంటి వాటితో వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆటోమొబైల్ ఉత్పత్తిదారుగా కూడా మరిందని వివరించారు. భారత దేశం పాటించే యోగా, ధ్యానం వంటివి విదేశీయులు ఆచరిస్తున్నారని, మన సూపర్‌ఫుడ్ మఖానా, మిలలెట్, ఆయుష్ ఉత్పత్తులు విరివిగా వాడుతున్నారని మోదీ చెప్పారు.

## భౌతికకాయాల వెలికితీతకు తీవ్రంగా కృషి

మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి చేరుకుని అక్కడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు.ఆదివారం రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుందన్నారు. మిగిలిన వారి ఆచూకీకి మరింత సమయం పడుతుందని తెలిపారు. టన్నెల్ బోరు మిషన్ కట్ చేసి ఆపరేషన్ చేస్తున్నారని చెప్పారు. టన్నెల్ సహాయక చర్యలపై ప్రతిపక్షాలు ఘటనపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోవడం అత్యంత విచారకరమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రాడార్ ద్వారా నలుగురి మృతదేహాలు ఒకచోట.. మరో ఇద్దరివి మరోచోట.. మరో ఇద్దరివి మరోచోట గుర్తించారని తెలిపారు. అక్కడ తవ్వకాలు జరుగుతున్నాయని.. రేపు మధ్యాహ్నానికల్లా మృతదేహాలు బయటపడే అవకాశం ఉందని ఎమ్మెల్యే వంశీ కృష్ణ పేర్కొన్నారు.

## టన్నెల్ దగ్గర కొనసాగుతున్న సహాయక చర్యలు

**ఘటనాస్థలికి చేరుకున్న ఉస్మానియా ఫోరెన్సిక్ వైద్యులు**

మహబూబ్‌నగర్ : శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గరకు ఉస్మానియా ఫోరెన్సిక్ వైద్యులు చేరుకున్నారు. ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ శ్రీధర్ చారితో పాటు ఇద్దరు ఫ్యాకల్టీ, ఇద్దరు పీజీ వైద్యులు సంఘటనాస్థలికి చేరుకున్నారు. ఇదిలా ఉంటే టెన్నల్ దగ్గర ఇప్పటికే మృతుల బంధువులు, కుటుంబ సభ్యులు చేరుకున్నారు. మృతదేహాలను గుర్తించి అధికారులు బంధువులకు అప్పగించనున్నారు. మరోవైపు ప్రమాద స్థలం వరకు లోకో ట్రాక్‌ను జైపీ కంపెనీ సిద్ధం చేస్తోంది. ప్రమాదం జరిగిన స్థలంలో 200 మీటర్ల పొడవు, 9.2 మీటర్ల ఎత్తులో బురద, మట్టి, రాళ్లు ఉన్నాయి. ఇక్కడే టీబీఎం సగ భాగం కూరుకుపోయింది. మట్టిని బయటకు తరలించేందుకు మ్యానువల్‌గా సాధ్యం కాకపోవడంతో లోకోను అక్కడి వరకు తెచ్చే ప్రయత్నం చేస్తు?న్నారు. కన్వేయర్ బెల్టు కూడా అందుబాటులోకి వచ్చింది. 12వ కిలోమీటర్ నుంచి 13.5 కిలోమీటర్ల వరకు పేరుకుపోయిన మీటరున్నర మట్టిని రెస్క్యూ టీమ్స్ ఎత్తి పోస్తున్నాయి. లోకోను 13.5 కిలోమీటరు వరకు తీసుకొచ్చి మట్టిని బయటకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. కొన్నిరోజుల క్రితం ఈ టన్నెల్లో నిర్మాణ పనులు జరుగుతుండగా అనుకోని ప్రమాదం చోటుచేసుకుంది. 8 మంది లోపల చిక్కుకుపోయారు. ఈ సంఘటన ఎనిమిదో రోజుకు చేరుకుంది. కానీ ఇంకా పూర్తి స్థాయిలో రెస్క్యూ పూర్తవ్వలేదు. పనులు పూర్తి చేసేందుకు రెస్క్యూ బృందాలు నిరంతరం శ్రమిస్తున్నాయి. ప్రస్తుతం మట్టి తొలగింపు పక్రియ తుదిదశకు చేరుకుంది.



# తనిఖీలు ఉన్నా తగ్గేదేలే..!



మొదటిపేజీ తరువాయి

ఇంతక ముందు సాయంత్రం 5. 30 గంటల వరకే రీచ్.లలో లోడింగ్ నిర్వహించే వారు. ఇప్పుడు నిబంధనలు కఠినతరం చేసి కొంత సడలింపు ఇచ్చారు. దీనినే అదునుగా చేసుకున్న అక్రమార్కులు అర్ధరాత్రి దందాకు తెరలేపారు. అధికారులకి మాత్రం డంపింగ్ చేస్తున్నట్లు పక్కదారి పట్టిస్తున్నారు. ఇలాగే అర్ధరాత్రి నిర్వహణ పనులు కొనసాగితే అసాంఘిక శక్తులు వారి ఉనికి చాటుకోవడానికి ఇసుక రీచ్‌లనే టార్గెట్‌గా ఎంచుకుని విధ్వంసం చేసే ప్రమాదం లేకపోలేదు.

### మిగిలిన ఇసుక పేరిట మరో దందా

గత ఏడాది సూరవీడులో ఇసుక రీచ్ నిర్వహించిన నిర్వాహకులు అప్పుడు పూర్తి స్థాయిలో అమ్మకాలు జరిపి రాత్రి పూట జేసీబీ, టిప్పర్‌లతో తోలకాలు జరిపి డంపింగ్ చేసిన ఇసుక ఇంకా మిగిలిందని వారి పలుకుబడితో మళ్ళి ఇప్పుడు కొత్తగా అనుమతులు తెచ్చుకొని మళ్ళి కొంతమేర రోజు గోదావరి నుండి డంపింగ్ చేస్తూ అర్ధరాత్రి లోడింగ్‌లకి తెరలేపారు. ఏజెన్సీలో రాత్రి పూట నిఘా తక్కువగా ఉంటుంది అని ఈ రకంగా ఇసుక మాఫియా పథకం రచించినట్లు తెలుస్తుంది.

### కొరవడిన అధికారుల నిఘా :

ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికి అధికారుల కళ్ళు గప్పి ఇసుక మాఫియా వారి పని వారు కానిచ్చేస్తున్నారు. మొన్నటి వరకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం పోలిస్టేషన్ పరిధిలో తనిఖీలు జరిపిన పోలీసులు అధికలోడ్‌తో వెళ్తున్న లారీలను గుర్తించి వాటిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. దీనిని గమనించిన ఇసుక మాఫియా కొంతకాలం వేచి చూసి అధికారులు తనిఖీలలోలేని రాత్రి సమయాన్ని ఎంచుకొని నిబంధనలకి విరుద్ధంగా అర్ధరాత్రి లోడింగ్ చేసి జిల్లా సరిహద్దులు దాటించేందుకు ప్లాన్ చేసి మరీ అమలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని ఈ అర్ధరాత్రి దందాకి చెక్ పెట్టె దిశగా చర్యలు తీసుకోవాలనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం ఆవుతుంది.

## ఉత్తరాఖండ్ ప్రమాదంలో నలుగురు మృత్యువాత

జోషిమఠ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నలుగురు ప్రాణాలు కోల్పోయారని తెలిపింది. ఇంకా ఐదుగురిని కాపాడేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. బద్రీనాథ్ క్షేత్రానికి సమీపంలో ఛమోలీ జిల్లాలోని మనా గ్రామం వద్ద శుక్రవారం మంచు చరియలు విరిగిపడిన ఘటన చోటుచేసుకుంది. ఇది భారత్–టిబెట్ సరిహద్దులో మన దేశానికి చెందిన చివరి గ్రామం. జాతీయరహదారిపై భారీగా పేరుకుపోయిన మంచుమేటలను సరిహద్దు రహదారుల సంస్థ సిబ్బంది తొలగిస్తున్నప్పుడు ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రదేశం సముద్ర మట్టానికి 3,200 మీటర్ల ఎత్తులో ఉంది. మంచుతో కూడిన వర్షం దట్టంగా కురుస్తుండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. నిన్న 33 మందిని, ఈ రోజు 17 మందిని ఆర్మీ కాపాడిరది. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో హెలికాప్టర్‌లో జోషిమఠ్‌లోని సివిల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు భారత ఆర్మీ తెలిపింది. ఏటా శీతాకాలంలో హిమాలయ పర్వత ప్రాంతాల్లో మంచు చరియలు విరిగిపడటం సాధారణమే. ఈ చరియలు 5 సెకన్ల కాలంలోనే గంటకు 80 మైళ్ల వేగంతో కిందకు జారుకుంటాయి. ఇలాంటి ఘటనల్లో 2.3 లక్షల ఘనపు మీటర్ల వరకూ మంచు విడుదలవుతూ ఉంటుంది. అంటే 20 ఫుట్‌బాల్ మైదానాల్లో 3 మీటర్ల మందం వరకూ కప్పిన హిమంతో సమానమన్న మాట.

## మామునూర్ ఎయిర్‌పోర్ట్ ఘనత మాదే

వరంగల్, నినాదం: మామునూర్ ఎయిర్‌పోర్టు ప్రాంగణం దగ్గర తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. మామునూరు ఎయిర్ పోర్ట్‌కు ఆమోదం రావడంతో కాంగ్రెస్, బీజేపీ ఆధ్వర్యంలో వేరువేరుగా సంబరాలు చేసుకుంటున్నారు. ఒకే సమయంలో ఎయిర్ పోర్ట్ ప్రధాన గేటు వద్దకు కాంగ్రెస్, బీజేపీ నేతలు.. కార్యకర్తలు చేరుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాలు భారీగా వచ్చారు. దీంతో.. ఇరు పార్టీల నేతలు ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు. కాగా.. కార్యకర్తలు, నాయకుల మధ్య తోపులాట, ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న పోలీసులు.. అక్కడికి చేరుకుని శాంతింప చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు.. బీజేపీ నేతలు ప్రధాని మోడీకి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. అటు.. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి అదే చోట పాలాభిషేకం చేసేందుకు కాంగ్రెస్ నేతలు యత్నించారు. దీంతో.. రెండు వర్గాల మధ్య వాగ్వాదం తోపులాట జరిగింది. కాగా.. మామునూరులో కొత్త విమానాశ్రయం నిర్మాణానికి కీలక ముందడుగు పడిన సంగతి తెలిసిందే.. ఎయిర్‌పోర్ట్ అభివృద్ధిపై గత కొంతకాలంగా కొనసాగుతున్న కసరత్తులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మామునూరును విమానాశ్రయంగా అభివృద్ధి చేయాలని గతంలోనే ప్రతిపాదనలు పంపగా, తాజాగా కేంద్రం దీనికి అంగీకారం తెలిపింది. ఈ నిర్ణయంతో వరంగల్ ప్రాంతానికి ప్రయాణ సౌకర్యాలు మరింత పెరగనున్నాయి.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి

పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేప్టటే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలన్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండిరగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

### మహిళాదినోత్సవ కానుకగా పలు కార్యక్రమాలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు గుడ్ న్యూస్ అందించబోతోంది. మహిళలకు అండగా నిలిచి వారి అభివృద్ధికి బాసటగా నిలిచేందుకు పలు పథకాలను ప్రారంభించనున్నది. ఇప్పటికే మహిళల కోసం మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అద్భుతమైన పథకాలను ప్రారంభించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం మార్చి 8న పరేడ్ గ్రౌండ్ లో పలు పథకాలకు శ్రీకారం చుట్టనున్నది. మహిళలపై వరాలు కురిపించనున్నది. మహిళా సంఘాలచే ఆర్టీసీ అద్దె బస్సులు ప్రారంభించనున్నది. మొదటి విడతలో 50 బస్సులకు పచ్చాజెండా ఊపి సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లింపులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నారు. 31 జిల్లాల్లో మహిళా సంఘాలచే పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం అయిల్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకోనున్నది. 32 జిల్లాల్లో జిల్లాకు 2 మెగా వాట్ల చొప్పున 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లకు వర్చువల్ గా శంకు స్థాపన చేయనున్నారు. ధీరా మహిళా శక్తి 2025 విడుదల చేయనుంది ప్రభుత్వం. 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల భర్తీకి సంబంధించి నియామక నోటిఫికేషన్ ను జారీ చేయనున్నారు.



### యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్ ఆవిష్కరించిన సీఎం

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్, వెబ్ సైట్ ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. స్కూల్ యూనిఫార్మ్స్ నమూనాలను పరిశీలించిన సీఎం. సైనిక్ స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్ కూడా దేశానికే రోల్ మోడల్ గా ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంబించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్పోర్ట్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించిన సీఎం, పోలీస్ అమరుల కుటుంబాల పిల్లలకు అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# త్వరలో ఉప ఎన్నికలు తప్పవు

హైదరాబాద్ :

త్వరలో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోమారు అన్నారు.కాంగ్రెస్ మీటింగ్‌లో మూడు ఆణిముత్యాల మాటలు చెప్పారు.. మంచి మైక్‌లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలి అన్నారు.. మంచి చెప్పడానికి నువ్వు చేసిన ఒక్క మంచి పని లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి చేసిన చెడు చెబితే.. చెవిలో రక్తాలు కారుతాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పలువురు కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కార్తీక్ రెడ్డి అసెంబ్లీకి ఎమ్మెల్యేగా వస్తారని తెలిపారు. కేసీఆర్ దళం గులాబీ వనంలోకి వస్తున్న అందరికీ స్వాగతం అని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన ఇంచార్జి మీనాక్షి తన బ్యాగ్ మోయొద్దు అని చెప్పింది.. నీ పక్కన కూర్చున్న రేవంత్ రెడ్డినే బ్యాగ్‌లు మోసి పైకి వచ్చాడని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ చూసినా రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు.. రైతు బంధు ఎవరికీ పడడం లేదు అని తిడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు టింగ్ టింగ్ మని పడేవి అని చెబుతున్నారు.. అందుకే రేవంత్ రెడ్డికి టింగ్ టింగ్ అనే పదం పడదని విమర్శించారు. అందుకే టకీ టకీ మని రైతు భరోసా పడుతుంది అంటున్నాడు.. ఎక్కడ చూసినా రైతు భరోసా పడట్లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ఫాం హౌస్‌లు ఎవరికీ లేవు లోకం మీద.. నాకు ఒక్కడికే ఉన్నట్లు చెబుతున్నారు.. జెన్వాడలో ఉన్న తన కోసమే హైడ్రా ఏర్పాటు చేశారని కేటీఆర్ ఆరోపించారు. మరోవైపు.. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ మండిపడ్డారు. వేగంగా కమిషన్ల కోసం పనులు స్టార్ట్ చేశారు.. ఎస్ఎల్‌బీసీ వద్ద ఒక మంత్రి చేపలు తిందాం అంటాడు.. ఇంకో మంత్రి నీళ్లు వాటర్ కలవడం వల్ల జరిగింది అంటున్నాడు.. ఇలాంటి మంత్రులు ఉన్నారని దుయ్యబట్టారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కేసీఆర్ అని అంటున్నారు.. అధికారం కోల్పోయి ఇన్ని నెలలు అయినా కేసీఆర్ అనే అంటున్నారని పేర్కొన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికలు అయినా.. పార్లమెంట్ ఎన్నికలు అయినా గులాబీ జెండానే ఎగురుతుందని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ వాళ్లు వచ్చి మాయ మాటలు చెబుతారు.. ఇంకోసారి అసలు మోసపోవద్దని కేటీఆర్ పేర్కొన్నారు.



## 5 నుంచి ఇంటర్ పరీక్షలు... డిజిటల్ వాచీలు బ్యాన్

పరికరాలతో కాపీయింగ్ సులువుగా చేసేస్తున్నారు. అసలు టెక్నాలజీ ఉపయోగించి ఆ కాపీయింగ్ ఎలా చేస్తున్నారో కనిపెట్టడం కూడా అంత సులువు కాదు. అందుకే పరీక్షల సమయం దగ్గర పడుతున్నప్పుడు, ఇటు పరీక్షలు నిర్వహించే వారికి, తల్లిదండ్రులకు కాపీయింగ్ పై పెద్ద టెన్షన్ ఏర్పడుతుంది. ఇప్పుడు ఇంటర్ ఎగ్జామ్స్ కి టైం దగ్గర పడుతుంది. విద్యార్థులందరూ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు. మార్చి ఐదు నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ నిర్వహించేందుకు బోర్డ్ అని ఏర్పాట్లు చేసింది. అయితే ప్రభుత్వం కూడా పరీక్షలపై సమీక్ష నిర్వహించింది. సాధారణంగా పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, డిజిటల్ వాచీలు ఇవన్నీ పూర్తిగా బ్యాన్ చేశారు. ఇది ఎప్పటినుంచో అమల్లో ఉన్న అంశం. అయితే అన్ లాగ్ వాచ్‌లు అదే మామూలు గడియారాలు చేతికి ధరించి ఎగ్జామ్స్ కు వెళ్ళవచ్చు అనేది గత సంవత్సరం వరకు ఉన్న నిబంధన. కానీ, ప్రస్తుతం టెక్నాలజీ పెరిగిపోవడంతో ఎవరు ఎక్కడ ఎలా టెక్నాలజీతో కాపీకి పాల్పడుతున్నారో అర్థం కాని పరిస్థితి ఉండటంతో అనలాగ్ వాచ్ లను కూడా ఎగ్జామ్ హాల్ లోకి అనుమతించకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ సిఎస్ శాంతి కుమారి పరీక్ష ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా గతంలో ఇంటర్ విద్యార్థులకు చేతికి అనలాగ్ వాచ్ లను అనుమతించేవారు. ఇకనుంచి అవి కూడా బ్యాన్ చేయాలని సిఎస్ అధికారులకు సూచించారు. దీంతో మార్చి 5 నుంచి జరిగే ఇంటర్ ఎగ్జామ్స్‌కి చేతికి ఎటువంటి గడియారం పెట్టుకున్న పరీక్ష హాల్లోకి అనుమతించరు. అయితే మూడు గంటల పరీక్ష రాసేటప్పుడు విద్యార్థులు టైం చూసుకుంటూ దాని అనుగుణంగా ఎగ్జామ్ రాస్తుంటారు. అందుకోసమే విద్యార్థులకు సమయం తెలిసే విధంగా ప్రతి 30 నిమిషాలకు ఒకసారి అలారం మోగించాలని దాంతోపాటు ఇన్విజిలేటర్లు కూడా ప్రతి అరగంటకి టైం చెబుతూ ఇప్పటివరకు ఎంత టైం గడిచిపోయింది.. ఇంకా ఎంత సమయం మిగిలి ఉంది.. అనేది విద్యార్థులకు చెప్పబోతున్నారు.

## ప్రజల వద్ద రూ.6400 కోట్ల విలువైన 2వేల నోట్లు

న్యూఢిల్లీ, నినాదం:



దేశంలో రూ.2వేల విలువైన కరెన్సీ నోటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉపసంహరించుకుని దాదాపు 20 నెలల పైనే అయినా ఇంకా రూ.6400 కోట్ల విలువైన నోట్లు ప్రజల చేతుల్లోనే ఉన్నాయని తాజాగా ఆర్‌బీఐ వెల్లడిరచింది. చలామణీలో ఉన్న వాటిల్లో 98.18 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల వద్దకు చేరినట్లు కేంద్ర బ్యాంకు తెలిపింది. రూ.2వేల విలువైన నోటును ఉపసంహరించుకుంటున్నట్లు 2023 మే 19న ఆర్‌బీఐ ప్రకటించింది. ఆ నిర్ణయం వెలువడే నాటికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు చలామణీలో ఉన్నాయి. తొలుత బ్యాంకుల్లో నోట్ల మార్పిడి/డిపాజిట్‌కు ప్రజలకు 2023 సెప్టెంబర్ 30 వరకు అవకాశం ఇచ్చారు. అనంతరం అదే ఏడాది అక్టోబర్ 7 వరకు ఆ గడువును పొడిగించారు. ఆ తర్వాత నుంచి ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను స్వీకరిస్తున్నారు. అలా ఫిబ్రవరి 28, 2025 వరకు 98.18 శాతం నోట్లు బ్యాంకులను చేరినట్లు ఆర్‌బీఐ వెల్లడిరచింది. ఇంకా రూ.6471 కోట్ల నోట్లు ప్రజల వద్దే ఉన్నట్లు తెలిపింది. ఆర్ఐబీ ప్రాంతీయ కార్యాలయాల వద్ద నోట్లను మార్పిడి/ డిపాజిట్ చేసుకోవచ్చని కేంద్ర బ్యాంక్ తెలిపింది. రీజనల్ ఆఫీసులకు చేరుకోలేనివారు పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆయా కార్యాలయాలకు పంపొచ్చని పేర్కొంది. హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, బేల్‌పుర్, భోపాల్, భువనేశ్వర్, ఛండీగఢ్, చెన్నై, గువాహటి, జైపుర్, జమ్మూ, కాన్పుర్, కోల్‌కతా, లఖ్‌నవూ, ముంబయి, నాగ్‌పుర్, దిల్లీ, పట్నా, తిరువనంతపురంలో ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి.

## హన్మాజీపేట రెడ్డిసంఘం కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా మేర్పుల రాకేశ్ రెడ్డి నియామకం





**వేములవాడ రూరల్ (నినాదం):**

వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట రెడ్డిసంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని రెడ్డిసంఘ భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కార్యవర్గంపై చర్చించి ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేర్పుల రాకేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎల్లాల సంతోష్ రెడ్డి, క్యాషియర్‌గా వెంకట్ రెడ్డి, కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి, ఉప కార్యదర్శిగా తీపిరెడ్డి రాంరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా జగన్ రెడ్డి, ఎల్లాల ఎల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, జంకె శ్రీనివాస్ రెడ్డి, దేవా రెడ్డి, సుధాకర్ రెడ్డి, అన్నాడి రాజిరెడ్డిలను ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన సంఘ కుల బాంధవులకు రాకేష్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హరినందన్ రెడ్డి, చెన్నాడి గోవర్ధన్ రెడ్డి, నల్ల కమలాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**LOSS OF PASSPORT**

I, ARSHIA GOUHER, W/o: MOHAMMAD SHAFIURRAHMAN, H.No.1-7-128/1, Road No.6/C, Revenue Colony, Hanamkonda Dist -506001. have Lost my Passport bearing No. **A5287688** dated: 16-04-1998. While shifting the house from Kakatiya Colony to Revenue Colony, Hanamkonda. If anybody found please inform to my **Cell No: 7893599013.**

ఘనంగా గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్

# జన్మదిన వేడుకలు

## జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ కు సిఎం రేవంత్ రెడ్డి విషెస్

**హైదరాబాద్, (నినాదం):**



గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ దంపతులు జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డినీ రేవంత్ రెడ్డి ఆశీర్వదించారు. నగర అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తున్నందుకు, మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నందుకు శ్రీలత శోభన్ రెడ్డిని ముఖ్యమంత్రి అభినందించారు. భవిష్యత్తులో ఆమె మరెన్నో పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఈ సందర్భంగా సీఎం ఆకాంక్షించారు.

**ఘనంగా గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ జన్మదిన వేడుకలు**



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని, జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హౌస్ కీపింగ్ సిబ్బంది, మెయింటెనెన్స్ సిబ్బంది, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ గారు కేక్ కట్ చేసి, పుట్టినరోజు వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

**డిప్యూటీ మేయర్ నివాసంలో...**



గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా డిప్యూటీ మేయర్ నివాసంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్, సికింద్రాబాద్ నియోజకవర్గ, అలాగే హైదరాబాద్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు, అభిమానులు హాజరై, ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్పందించిన డిప్యూటీ మేయర్, తమ పుట్టినరోజు వేడుకలను ప్రత్యేకంగా జరుపుకున్న అభిమానులు, నాయకులు అందించిన ప్రేమకు కృతజ్ఞతలు తెలిపారు.



# రాజీ మార్గమే రాజ మార్గం

**చెన్నూర్, మార్చ్ 1 (నినాదం న్యూస్) :**

రాజీ మార్గమే రాజ మార్గమని చెన్నూర్ మున్సిఫ్ కోర్ట్ జడ్జి రవి పేర్కొన్నారు. శనివారం నేషనల్ లోక్ అదాలత్ ఆధ్వర్యంలో కోఆర్డినేషన్ సమావేశం జరిగింది లోక్ అదాలత్ లో సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు చెక్ బౌన్స్ కేసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు తదితర ఏ కేసులు ఉన్నా పరిష్కరించబడతాయని పేర్కొన్నారు. రాజీమార్గమే రాజా మార్గమని అందరిలో అవగాహన కల్పించాలని చెన్నూరు కోర్ట్ జడ్జ్ అధికారులకు తెలిపారు ఈకార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ p. మల్లేశం, జూనియర్ అడ్వకేట్ పూనం నాగులు, చెన్నూర్, కోటపల్లి భీమారం సీఐఎస్ఐ లు,బ్యాంక్ మేనేజర్ లు పాల్గొన్నారు.

**Unity Small Finance Bank Limited** UNITY Small Finance Bank

నమోదిత కార్యాలయము : బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూ ఢిల్లీ-110057

కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

**డిమాండ్ నోటీస్ సెక్షన్ 13(2) క్రింద**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (రూల్స్) లోని నిబంధనల క్రింద.

రూల్ 3తో చదవుబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (బ్యాంక్)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత(ల)ను నోటీసు(ల)లో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కొన్ని నోటీసు(లు) పోస్టల్ రిమార్క్స్ ప్రకారం అందజేయబడలేదు, అందువలన సదరు నోటీసు(ల)ను సర్వీసు యొక్క ప్రత్యామ్నాయ విధానము అనగా వార్తా పత్రికలలో ప్రచురించడం ద్వారా రుణగ్రహీత(ల)కు అందజేయబడుతుంది.

| 1 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. లాచిరామ్ ఎలక్ట్రికల్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్ (రుణగ్రహీత) 2. భుక్య లాచిరామ్ (సహ-రుణగ్రహీత) 3. భుక్య పద్మ (సహ-రుణగ్రహీత) 4. భుక్య కోబాల్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) మంజూరు తేదీ: 21/02/2023 & 24/02/2024. ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. రుణ మొత్తం: రూ. 20,28,859.00/- రుణ ఖాతా సంఖ్య: - USFBWARLOAN000005007851 & USFBWARLOAN000005016556 | డిమాండ్ నోటీసు తేదీ 05/02/2025 (11/02/2025న పంపబడింది) & మొత్తం: 05/02/2025 నాటికి రూ. 20,51,170.88/- (రూపాయలు ఇరవై లక్షల యాభై ఒక్క వేల నూట డెబ్బై మరియు పైసలు ఎనభై ఎనిమిది మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్ రిజిస్ట్రార్ నర్సంపేట్ కార్యాలయ పరిధిలోని వరంగల్ జిల్లా, నర్సంపేట్, యెల్లగూడెం, చెరువోకుమ్ము తాండ గ్రామం వద్ద ఉన్న 559.31 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో ఇం.నెం. 6-18 గల 277.77 చ.గ.ల విస్తీర్ణము గల భూమి స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: జి.పి. రోడ్ దక్షిణం: భుక్య పద్మ ఓపెన్ ప్లేస్, తూర్పు: భుక్య ఉమ ఓపెన్ ప్లేస్, పశ్చిమం: భుక్య పద్మ ఓపెన్ ప్లేస్.

| 2 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. సాన్వి ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత) 2. బద్రిగారి క్రాంతి కుమార్ (సహ-రుణగ్రహీత) 3. పట్లోల్ల చైతన్య (సహ-రుణగ్రహీత & తనఖాదారు) మంజూరు తేదీ: 31/12/2021 & 26/08/2023 ఎన్‌పిఎ తేదీ: 02/02/2025 రుణం మొత్తం: రూ. 86,15,342.00/- రుణం ఖాతా సంఖ్య: - CFSLHYD-LOAN000005001407 & USFBHYD-LOAN000005011852 | డిమాండ్ నోటీసు తేదీ 05/02/2025 (11/02/2025న పంపబడింది) & మొత్తం: 05/02/2025 నాటికి రూ. 81,19,034.90/- (రూపాయలు ఎనభై ఒక్క లక్షల పంతొమ్మిది వేల ముప్పై నాలుగు మరియు పైసలు తొంభై మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ మండలం, అమీన్‌పూర్ మునిసిపాలిటీ పరిధిలోని బీరంగూడ గ్రామంలో ఉన్న 9-83, పిటిన్ నంబర్ 1244104683, 305 చదరపు గజాల విస్తీర్ణంలో, 500 చదరపు అడుగుల పైకప్పు కలిగిన ఇంటి స్థలం కలిగిన స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: ఇల్లు పొరుగువారికి చెందినది. దక్షిణం: ఇల్లు విక్రయదారుకు చెందినది. తూర్పు: 20' వెడల్పు రోడ్డు. పశ్చిమం: ఇల్లు శశికళ యాదవ్ రెడ్డికి చెందినది.

| 3 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. చాపర్తి సరేష్ (రుణగ్రహీత) 2. చాపర్తి నర్సయ్య (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. చాపర్తి విజయ (సహ-రుణగ్రహీత) 4. చాపర్తి సంధ్య (సహ-రుణగ్రహీత & తనఖాదారు). ఎన్‌పిఎ తేదీ: 02/02/2025 మంజూరు తేదీ: 27-09-2023 రుణం మొత్తం: రూ. 50,72,062/- రుణం ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005012434 | డిమాండ్ నోటీసు తేదీ 10-02-2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: 03/02/2025 నాటికి రూ. 52,14,356.38/- (రూపాయలు యాభై రెండు లక్షల పద్నాలుగు వేల మూడు వందల యాభై ఆరు మరియు పైసలు ముప్పై ఎనిమిది మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: తనఖా పెట్టిన ఆస్తి యొక్క వివరణ షెడ్యూల్-1:- సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (రూరల్) అధికార పరిధి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలోని చింతలపల్లి గ్రామ పంచాయతీ బోర్డు పరిధిలో వరంగల్ జిల్లా, సంగెం మండలం, చింతలపూడి రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న 840.00 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, 300.66 చ.గ.లు (లేదా) 251.38 చ.మీ.ల విస్తీర్ణము గల ఇం.నెం.3-31 (పాతది), 3-37 (కొత్తది) గల ఆర్‌సిసి రూఫ్ ఇంటి ఖాళీ ప్రదేశము కలిగిన స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: దాసరి బుచ్చయ్య ఇల్లు మరియు ఖాళీ స్థలం. పశ్చిమం: సిహెచ్. విజయ భూమి. ఉత్తరం: సిహెచ్. విజయ భూమి. దక్షిణం: 10 అడుగుల వెడల్పు రోడ్డు.

తనఖా పెట్టిన ఆస్తి వివరణ షెడ్యూల్-2: సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (రూరల్) అధికార పరిధి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలోని వరంగల్ జిడబ్ల్యుఎంసి పరిధిలో వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం, మొగిలిచెర్ల రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న 268.00 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, 153.50 చ.గ.లు (లేదా) 128.34 చ.మీ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 48-2-63 పార్ట్ (పాతది), 48-2-63/1 పార్ట్ (కొత్తది) గల ఆర్‌సిసి రూఫ్ ఇంటి ఖాళీ ప్రదేశము కలిగిన స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: 15 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: గనిపాక బాబు ఇంటి నెం.48-2-65. ఉత్తరం: గనిపాక రాజేందర్ ఇంటి నెం.48-2-63 భాగం. దక్షిణం: 12 అడుగుల వెడల్పు రోడ్డు.

| 4 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. ఫార్మర్స్ చైనీస్ కిచెన్ (రుణగ్రహీత) 2. మల్లెల శ్రీనివాస్ యాదవ్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. మల్లెల రమాదేవి (సహ-రుణగ్రహీత). ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 21-09-2023 రుణం మొత్తం: రూ. 51,09,822/- రుణం ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005012262 | డిమాండ్ నోటీసు తేదీ 10-02-2025 (11/02/2025న పంపబడింది) & మొత్తం: 03/02/2025 నాటికి రూ. 50,78,068.78/- (రూపాయలు యాభై లక్షల డెబ్బై ఎనిమిది వేల అరవై ఎనిమిది మరియు పైసలు డెబ్బై ఎనిమిది మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: తెలంగాణ రాష్ట్రం, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, ఎల్‌బి నగర్ జోన్, హయత్‌నగర్ సర్కిల్ 3 క్రింద రంగారెడ్డి జిల్లా, మన్సూరాబాద్ గ్రామం వద్ద ఉన్న 200 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన 682 చ.గ.లలోని 134.61 చ.మీ.లకు సమానమైన లేదా 161 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో నెం. 3-7-366 (పాతది), 3-7-366/1 (కొత్తది) (పిటిఐ నెం. 1036000536) గల ఇంటిలోని ఉత్తర భాగము కలిగిన స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు:- సరిహద్దులు (తనఖా ప్రకారం):- ఉత్తరం: రాజయ్య ఇల్లు, దక్షిణం: ఇంటి నం.3-7-45 (పాతది) 3-7-366 (కొత్తది) దక్షిణ భాగం, తూర్పు: 15' వెడల్పు రోడ్డు, పశ్చిమం: నరసింహ ఇల్లు.

| 5 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. జై మాతాది ఫర్నీచర్స్ (రుణగ్రహీత) 2. దీప్ చంద్ చౌహాన్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. సుందరి సుందరి (సహ-రుణగ్రహీత). ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 22-02-2024 రుణం మొత్తం: రూ. 22,52,863/- రుణం ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005016131 | డిమాండ్ నోటీసు తేదీ 10-02-2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: 03/02/2025 నాటికి రూ. 23,45,909.46/- (రూపాయలు ఇరవై మూడు లక్షలు నలభై ఐదు వేల తొమ్మిది వందల తొమ్మిది మరియు పైసలు నలభై ఆరు మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి, సబ్ జిల్లా: హయత్‌నగర్ అధికార పరిధిలోని జి.హెచ్.ఎం.సి. పరిధిలో హయత్‌నగర్ సర్కిల్-3, బ్లాక్ నెం.3, వార్డు నెం.4 క్రింద రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, హయత్‌నగర్ గ్రామం, ఆన్మగల్ వద్ద ఉన్న ఆర్‌టిసి కాలనీకి ఆనుకొని ఉన్న సర్వే నెం.లు 68 మరియు 69 లలోని 167.23 చ.మీ.లకు సమానమైన 200 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.21 గల భూమి యావదాస్తి. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: ప్లాట్ నెం.28, దక్షిణం: 25 అడుగుల వెడల్పు రోడ్డు. తూర్పు: 25 అడుగుల వెడల్పు రోడ్డు పశ్చిమం: ప్లాట్ నెం.20.

| 6 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. మహేష్ బ్యూటీ సెంటర్ (రుణగ్రహీత) 2. మాదాసు మధు (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. మాదాసు మహేందర్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 4. పుట్ట ప్రియాంక (సహ-రుణగ్రహీత). మంజూరు తేదీ: 26-02-2023. ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. రుణం మొత్తం: రూ. 22,52,863/- రుణం ఖాతా సంఖ్య: - USFBHYDLOAN000005008143 | డిమాండ్ నోటీసు తేదీ 10-02-2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: 03/02/2025 నాటికి రూ. 23,45,909.46/- (రూపాయలు ఇరవై మూడు లక్షల నలభై ఐదు వేల తొమ్మిది వందల తొమ్మిది మరియు పైసలు నలభై ఆరు మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, రాయిపోల్ గ్రామం వద్ద ఉన్న ప్లింత్ ఏరియా: 749.375 చ.అ.ల ఆర్‌సిసి కలిగిన 307 చ.గ.లు లేదా 256.69 చ.మీ.ల విస్తీర్ణము గల ఇంటి నం. 3-42 యావదాస్తి. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: రసూరి ఐలయ్య ఇల్లు: దక్షిణం: 10 అడుగుల ఉమ్మడి మార్గం మరియు 3 అడుగుల మార్గం తరువాత రసూరి నరసింహ ఇల్లు తూర్పు: నక్క దానయ్య ఇల్లు పశ్చిమం: కామన్ వే తరువాత వంకా నారాయణ ఇల్లు

| 7 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. మేడి రాణి టైలర్ షాప్ (రుణగ్రహీత) 2. మేడి రాణి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. మేడి జగన్ (సహ-రుణగ్రహీత). ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 29-07-2023, రుణం మొత్తం: రూ. 18,48,270/- రుణం ఖాతా సంఖ్య: - USFBWAR-LOAN000005011406 | డిమాండ్ నోటీసు తేదీ 10-02-2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: 03/02/2025 నాటికి రూ. 18,94,577.19/- (రూపాయలు పద్దెనిమిది లక్షల తొంభై నాలుగు వేల ఐదు వందల డెబ్బై ఏడు మరియు పైసలు పంతొమ్మిది మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: జిల్లా రిజిస్ట్రార్ మహబూబాబాద్, సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ కార్యాలయ పరిధిలోని మహబూబాబాద్ జిల్లా, గూడూర్, పొనుగోడు గ్రామం వద్ద ఉన్న 720.00 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కట్టుబడి ప్రదేశముతో 296.45 చ.గ.ల విస్తీర్ణము గల ఇంటి నెం. 3-35/2 ప్రదేశముతో స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం) తూర్పు: 30'-00" అడుగులు జి.పి. రోడ్డు దక్షిణం: ముల్కాపురి ప్రభాకర్ ఇల్లు పశ్చిమం: కట్టయ్య ఇల్లు ఉత్తరం: ముల్కాపురి చిరంజీవి ఇల్లు.

| 8 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. గీతా మెన్స్ బ్యూటీ పార్లర్ (రుణగ్రహీత) 2. రాచికొండ బాలమణి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. రాచికొండ చంద్రమౌళి (సహ-రుణగ్రహీత). ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 16.08.2023 రుణం మొత్తం: రూ. 11,00,000.00/- రుణ ఖాతా సంఖ్య: - USFBWAR-LOAN000005012191 | డిమాండ్ నోటీసు తేదీ 05/02/2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: 03/02/2025 నాటికి రూ. 11,36,178.00/- (రూపాయలు పదకొండు లక్షల ముప్పై ఆరు వేల నూట డెబ్బై ఎనిమిది మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (ఆర్.ఓ.) అధికార పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో హనుమకొండ సిటీ మరియు జిల్లా, పోచమ్మకుంట వద్ద ఉన్న 216.00 చ.అ.ల ఎ.సి.షీట్ రూఫ్ ప్లింత్ ఏరియా మొదటి అంతస్తుతో కవర్ చేయబడి ఉండి మరియు 700.00 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా గల గ్రౌండ్ ఫ్లోర్‌తో కవర్ చేయబడి ఉండి 97.63 చ.మీ.లకు సమానమైన 116.77 చ.గ.ల విస్తీర్ణము గల లస్కర్ సింగం రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం. 72 లో జిడబ్ల్యుఎంసి ఇం.నెం. 5-11-1071/1 గల ఖాళీ ప్రదేశముతో నివాస గృహం గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు : సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: సి.సి. రోడ్ పశ్చిమం: చంద్రమౌళి ఇల్లు ఉత్తరం: ఐలయ్య ఇల్లు దక్షిణం: లింగయ్య ఇల్లు.

| 9 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. రాజ్‌కుమార్ ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత) 2. ధన్వత్ రాజ్‌కుమార్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. ధన్వత్ జ్యోతి (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 29.10.2023 రుణం మొత్తం: రూ. 10,14,382.00/- రుణం ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005013258 | డిమాండ్ నోటీసు తేదీ 10/02/2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: 03/02/2025 నాటికి రూ. 10,39,347.54/- (రూపాయలు పది లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు వందల నలభై ఏడు మరియు పైసలు యాభై నాలుగు మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్ మండలం, జాంపల్లి గ్రామం వద్ద ఉన్న 200.0 చ.గ.లు లేదా 167.2 చ.మీ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 1-64 (అసెస్‌మెంట్ నం. (ఒక గది & ఎసిసి షీట్‌తో ఓపెన్ యార్డ్ 100 చదరపు అడుగులు) కలిగిన స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: సి.సి. రోడ్ పశ్చిమం: డి. బుజమ్మ ఇల్లు ఉత్తరం : డి. బుజమ్మ ఓపెన్ ప్లేస్, దక్షిణం: డి. సుదర్శన్ ఓపెన్ ప్లేస్.

| 10 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. న్యూ మెట్రో ఫుట్‌వేర్ షాప్ (రుణగ్రహీత) 2. మహ్మద్ గౌస్ (సహ-రుణగ్రహీత) 3. కాజా భాను (సహ-రుణగ్రహీత & తనఖాదారు) ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 31-10-2023 రుణం మొత్తం: రూ. 46,12,720/- రుణం ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005013431 | డిమాండ్ నోటీసు తేదీ 10/02/2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: 03/02/2025 నాటికి రూ. 47,71,937.36/- (రూపాయలు నలభై ఏడు లక్షలు డెబ్బై ఒక వేల తొమ్మిది వందల ముప్పై ఏడు మరియు పైసలు ముప్పై ఆరు మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: సబ్ రిజిస్ట్రేషన్ & జిల్లా రిజిస్ట్రేషన్, తెలంగాణ-509103, వనపర్తి మండలం & జిల్లా, వనపర్తి టౌన్ & మున్సిపాలిటీ, హై స్కూల్ రోడ్ వద్ద ఉన్న మొత్తం 68.21 చ.మీ.లు లేదా 33×22.3= 81.58 చ.గ.ల విస్తీర్ణము గల ఎసిసి షీట్స్ (453.75 చ.అ.లు)తో కవర్ చేయబడిన 3 గదులతో ఇం.నెం. 31-56 యావదాస్తి. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: 8 అడుగుల రోడ్డు. దక్షిణం: అబ్దుల్లాఖాన్ ఇల్లు. తూర్పు: ఎండి షరీఫ్ ఇల్లు. పశ్చిమం: అబ్దుల్లాఖాన్ ఇల్లు.

| 11 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. పూజిత క్రాఫ్ట్ స్టోర్ అండ్ టైలరింగ్ (రుణగ్రహీత) 2. భూదతి బేబీ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. భూదతి సుబ్బారావు (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 29-05-2023 రుణం మొత్తం: రూ. 35,68,490/- రుణ ఖాతా సంఖ్య: - USFBWAR-LOAN000005009995 | డిమాండ్ నోటీసు తేదీ 10/02/2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: 03/02/2025 నాటికి రూ. 36,71,159.14/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల డెబ్బై ఒక్క వేల నూట యాభై తొమ్మిది మరియు పైసలు పద్నాలుగు మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: జిల్లా రిజిస్ట్రార్ ములుగు, సబ్ రిజిస్ట్రార్ ములుగు కార్యాలయ పరిధిలోని ములుగు జిల్లా, గోవిందరావు పేట్ మండలం, పార్శనగరం గ్రామం వద్ద ఉన్న 842.00 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, ఇం.నెం. 3-26/1 గల 228.72 చ.గ.ల విస్తీర్ణము గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: బి.సందీప్ ఇల్లు. దక్షిణం: పి సాంబ శివరావు ఇల్లు. తూర్పు: సి.సి. రోడ్డు. పశ్చిమం: రోడ్డు (మేడారం వరకు).

| 12 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. ఎస్‌సిఆర్ ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత) 2. ఎస్ విజయ్ వర్ధన్ రెడ్డి (సహ-రుణగ్రహీత) 3. నిర్మల సదల (సహ-రుణగ్రహీత) 4. చంద్ర రెడ్డి సదల (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 5. పి కీర్తన (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 16-03-2023. రుణ మొత్తం: రూ. 1,52,57,093/- రుణ ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005008301 | డిమాండ్ నోటీసు తేదీ 10/02/2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: 03/02/2025 నాటికి రూ. 1,48,29,915.26/-(రూపాయలు ఒక కోటి నలభై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల తొమ్మిది వందల పదిహేను మరియు పైసలు ఇరవై ఆరు మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్, కాటేదాన్ గ్రామం వద్ద ఉన్న 888.14 చ.గ.లు లేదా 742.48 చ.మీ.ల మొత్తం విస్తీర్ణము గల సర్వే నెం. 101/ఎఎ/3, 84/ఎ, 84/ఎఎ & 84/ఇ లోని భూమి యావదాస్తి. సరిహద్దులు:- సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం) ఉత్తరం: జి.రాజశేఖర్ రెడ్డి & ఇతరుల భూమి. దక్షిణం: ఎస్. యాది రెడ్డి భూమి. తూర్పు: జి.రాజశేఖర్ రెడ్డి & ఇతరుల భూమి. పశ్చిమం: యజమాని భూమి & కార్ట్ వే.

| 13 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. మెస్సర్స్ మణికంఠ టిఫిన్ సెంటర్ (రుణగ్రహీత) 2. గడ్డం సురేష్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. గీతాంజలి గడ్డం (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 31.12.2023. రుణ మొత్తం: రూ. 15,25,022.00/- రుణ ఖాతా సంఖ్య:- USFBHYDLOAN000005014929 | డిమాండ్ నోటీసు తేదీ 10/02/2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: 03/02/2025 నాటికి రూ. 16,05,464.10/- (రూపాయలు పదహారు లక్షల ఐదు వేల నాలుగు వందల అరవై నాలుగు మరియు పైసలు పది మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: జి.పి. బస్వాన్‌పూర్ క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, బస్వాపూర్ గ్రామం వద్ద ఉన్న 306 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ఏరియాతో 109.516 చ.మీ.లకు సమానమైన లేదా 131 చ.గ.ల విస్తీర్ణము ఒక గది, ఒక పూజ గది, ఒక వంటగది మరియు టాయిలెట్లతో కూడిన ఓపెన్ ప్లేస్ కలిగిన నం. 1-53, (గ్రామకంతం), అసెస్‌మెంట్ నం. 62 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: - సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: గడ్డం కలమ్మ ఇల్లు పశ్చిమం: మోతుకుపల్లి పోషయ్య ఓపెన్ ప్లేస్, ఉత్తరం: గుజ్జ రాజు ఇల్లు దక్షిణం: 3'-0" వెడల్పు ఓపెన్ ప్లేస్ జి. యాదగిరికి చెందినది మరియు 15'-0" వెడల్పు దారి.

| 14 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. స్రవంతి ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత) 2. ఎ అనిల్ కుమార్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. ఎ స్రవంతి (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 24.02.2023. రుణ మొత్తం: రూ. 20,39,532/- రుణ ఖాతా సంఖ్య:- USFBHYDLOAN000005008760 | డిమాండ్ నోటీసు తేదీ 15/02/2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: 15/02/2025 నాటికి రూ. 20,05,777.96/- (రూపాయలు ఇరవై లక్షలు ఐదు వేల ఏడు వందల డెబ్బై ఏడు మరియు పైసలు తొంభై ఆరు మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ క్రింద నాగారం గ్రామ శివారు దమ్మాయిగూడ వద్ద ఉన్న 850 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 195 చ.గ.లు లేదా 163.02 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 411లోని సవరించిన ప్లాట్ నెం. 25ఎ (పాత ప్లాట్ నెం. 34) లోని ఇంటి నెం. 8-227 (పాత నెం. 8-187 & నెం. 8-32/11) (పిటిఐఎన్ నం. 1226203678) గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: సవరించిన ప్లాట్ నం. 26 (పాత ప్లాట్ నం. 33) దక్షిణం: సవరించిన ప్లాట్ నం. 25 (పాత ప్లాట్ నం. 35) తూర్పు: సవరించిన ప్లాట్ నం. 2 (పాత ప్లాట్ నం. 30 భాగం & 31 భాగం) పడమర: 25' వెడల్పు రోడ్డు

| 15 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. సోమనాథ్ ట్రేడింగ్ కో (రుణగ్రహీత) 2. బస్వబోయిన ప్రణవంత్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. బస్వబోయిన శారద (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 22-03-2024. రుణం మొత్తం: రూ. 51,43,814/- రుణం ఖాతా సంఖ్య:- USFBHYDLOAN000005017524 | డిమాండ్ నోటీసు తేదీ 10/02/2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: 03/02/2025 నాటికి రూ. 53,15,602.41/- (రూపాయలు యాభై మూడు లక్షల పదిహేను వేల ఆరు వందల రెండు మరియు పైసలు నలభై ఒక్కటి మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: ఆస్తి నం. 1:- హైదరాబాద్, పంజాగుట్ట వద్ద ఉన్న సర్వే నెం. 118/2 మరియు 118/4 లలోని ఆవరణ నెం. 8-3-949/4 & 5 లలో "మధు హౌస్"గా పిలువబడే భవనములోని మొత్తం 640 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో 14.35 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 700 చ.అ.ల (కామన్ ఏరియా, టూ వీలర్ పార్కింగ్‌తో కలుపుకొని) విస్తీర్ణము గల సూపర్ బిల్టప్ ఏరియాతో విడి ఇం.నెం. 8-3-949/4 & 5/I-g-1, (పిటిఐఎన్ నెం.1100831725)తో లోయర్ గ్రౌండ్ ఫ్లోర్, షాప్ నెం. Ig-1 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా ప్రకారం):- ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: మార్గం, తూర్పు: Lg-2, పడమర: పొరుగువారి భూమి.

ఆస్తి నెం.2:- హైదరాబాద్, పంజాగుట్ట వద్ద ఉన్న సర్వే నెం. 118/2 మరియు 118/4 లలోని ఆవరణ నెం. 8-3-949/4 & 5 లలో "మధు హౌస్"గా పిలువబడే భవనములోని మొత్తం 640 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో 4.35 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 212 చ.అ.ల (కామన్ ఏరియా, టూ వీలర్ పార్కింగ్‌తో కలుపుకొని) విస్తీర్ణము గల సూపర్ బిల్టప్ ఏరియాతో విడి ఇం.నెం. 8-3-949/4 & 5/g-2, (పిటిఐఎన్ నెం.1100831728)తో లోయర్ గ్రౌండ్ ఫ్లోర్, షాప్ నెం. g-2 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులుగా:- సరిహద్దులు (తనఖా ప్రకారం):- ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: కారిడార్ మరియు మెట్లు, దక్షిణం: షాప్ నెం. జి-1, తూర్పు: షాప్ నెం.జి-4, పడమర: కారిడార్.

| 16 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. శ్రీ హయగ్రీవ (రుణగ్రహీత) 2. చౌహాన్ ఉపేందర్ సింగ్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. చవాహన్ సంతోషి (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 29-06-2023 రుణం మొత్తం: రూ. 50,72,682/- రుణ ఖాతా సంఖ్య: - USFBHYDLOAN000005010877 | డిమాండ్ నోటీసు తేదీ 10/02/2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: 03/02/2025 నాటికి రూ. 50,96,933.96/- (రూపాయలు యాభై లక్షలు తొంభై ఆరు వేల తొమ్మిది వందల ముప్పై మూడు మరియు పైసలు తొంభై ఆరు మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, శామీర్‌పేట్ మండలం, తూముకుంట మున్సిపాలిటీ, దేవర్ యాంజల్ వద్ద ఉన్న మెస్సర్స్ సాయి మహాలక్ష్మి రెసిడెన్సీ (మెస్సర్స్ సాయి మహాలక్ష్మి రియల్ ఎస్టేట్స్ ద్వారా అభివృద్ధి చేయబడింది మరియు హుడా ద్వారా ఆమోదించబడిన లేఅవుట్ లెటర్ నెం. 11609/mp2/plg/huda/04, తేదీ.02-06-2005, నివాస లేఅవుట్ ఏర్పాటు కోసం) అని పేరు పెట్టబడిన లేఅవుట్‌లో సర్వే నెం.లు 3 భాగం, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13/భాగం, 16, 18, 19, 20, 743, 758, 759 & 779/భాగం లోని ప్లింత్ ఏరియా 1300.0 చ.అ.లు (సుమారు) ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్‌తో కలుపుకొని) 148.24 చ.మీ.లకు సమానమైన లేదా 177.33 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 224 భాగము (దక్షిణం వైపు), ఇంటి నెం.3-125/224 (పిటిఐఎన్ నెం.1231102948) యావదాస్తి. సరిహద్దులు :- సరిహద్దులు (తనఖా ప్రకారం):- ఉత్తరం: ప్లాట్ నం. 224 భాగం, దక్షిణం: ప్లాట్ నం. 223, తూర్పు: ప్లాట్ నం. 213, పడమర: 40' వెడల్పు రోడ్డు.

| 17 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. శ్రీచరిత ఫెసిలిటేటర్ సర్వీసెస్ (రుణగ్రహీత) 2. శ్రీనివాస అకుల (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. అకుల సబిత (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 25-03-2023 రుణం మొత్తం: రూ. 77,53,677/- రుణ ఖాతా సంఖ్య: - USFBHYDLOAN000005008575 | డిమాండ్ నోటీసు తేదీ 10/02/2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: 03/02/2025 నాటికి రూ. 76,77,360.02/- (రూపాయలు డెబ్బై ఆరు లక్షల డెబ్బై ఏడు వేల మూడు వందల అరవై మరియు పైసలు రెండు మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్-గండిమైసమ్మ మండలం, కొంపల్లి గ్రామం మరియు మున్సిపాలిటీ వద్ద ఉన్న సర్వే నెం.లు 178/ఇ, 179/ఎ, 179/బి, 179/, "నాగార్జున డ్రీమ్ ల్యాండ్" జి+5 అప్పర్ అంతస్తులు కలిగిన భవనము "మారింగ్ గ్లోరీ" బ్లాక్‌లోని 2050 చ.గ.లలో ఒక్కొక్కటి 31 చ.గ.లు & 31 చ.గ.లు భూమి దామాషా అవిభాజ్య వాటాతో ప్లింత్ ఏరియా 1258 చ.అ.లు మరి4యు 1259 చ.అ.లు (దామాషా కామన్ ఏరియాతో కలుపుకొని) ఇంటి నం.3-183/4/206/207, పిటిఐఎన్ నం.1265204268, రెండవ అంతస్తులో, ఫ్లాట్ నం. 206 & 207 యావదాస్తి. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: డక్ట్ & కారిడార్ తూర్పు: కారిడార్ & పాక్షికంగా ఓపెన్, పశ్చిమం: కారిడార్ & పాక్షికంగా ఓపెన్.

| 18 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. సుధా రాణి బౌటిక్యూ అండ్ ఎంబ్రాయిడరింగ్ వర్క్స్ (రుణగ్రహీత) 2. మాసాపేటి సుధారాణి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. మాసాపేట చంద్ర ప్రకాష్ (సహ-రుణగ్రహీత). ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 27-01-2024. రుణ మొత్తం: రూ. 35,86,120/- రుణ ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005015852 | డిమాండ్ నోటీసు తేదీ 10/02/2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: రూ. 03/02/2025 నాటికి రూ. 37,35,366.30/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల ముప్పై ఐదు వేల మూడు వందల అరవై ఆరు మరియు పైసలు ముప్పై మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: తెలంగాణ రాష్ట్రం, సికింద్రాబాద్, చిలకలగూడ వద్ద ఉన్న 58.3 చ.గ.లు లేదా 47.84 చ.మీ.ల విస్తీర్ణము గల నెం. 11-4-358 (పిఐటి సంబర్ 1181103388) (పాత సంబర్ 8522) కు సంబంధించి నివాస 2/3వ అవిభాజ్య వాటా యావదాస్తి. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: మార్గం. దక్షిణం: టి. భ్రమయ్య ఇల్లు. తూర్పు: మార్గం. పశ్చిమం: రోడ్.

| 19 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. వంగపల్లి శివ కుమార్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 2. వంగపల్లి ధన లక్ష్మి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 27-09-2023. రుణ మొత్తం: రూ. 1,00,78,667/- రుణ ఖాతా సంఖ్య: - USFBHYD-LOAN000005012370LOAN000005015852 | డిమాండ్ నోటీసు తేదీ 10/02/2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: 03/02/2025 నాటికి రూ. 1,00,00,113.22/- (రూపాయలు ఒక కోటి నూట పదమూడు మరియు పైసలు ఇరవై రెండు మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: స్థిరాస్తి యొక్క వివరణ-1: శ్రీ వంగపల్లి శివకుమార్‌కు చెంది ఉన్న/సొంతమై ఉన్న రంగారెడ్డి జిల్లా పిన్ కోడ్ 501512, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, హయత్‌నగర్, అనాజ్‌పూర్, టాలీవుడ్ గార్డెన్స్, సర్వే నెం.లు 229, 230, 232, 233, 234, 235, 237, 243, 263 మరియు 264, లలోని 334.4 చ.మీ.లకు సమానమైన 400 చ.గ.ల మొత్తం విస్తీర్ణములో ఒక్కొక్క ప్లాట్ 200 చ.గ.ల విస్తీర్ణము కలిగి ఉన్న ప్లాట్ నెం.702 మరియు 703 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం) ఉత్తరం: ప్లాట్ నం. 701 దక్షిణం: ప్లాట్ నం. 704 తూర్పు: ప్లాట్ నం. 708 & 709 పశ్చిమం: 33'-0' వెడల్పు రోడ్డు

స్థిరాస్తుల వివరణ - 2 శ్రీమతి వంగపల్లి ధనలక్ష్మీకి చెంది ఉన్న/సొంతమై ఉన్న రంగారెడ్డి జిల్లా పిన్ కోడ్ 501512, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ, రాంపల్లి గ్రామం, ఎలిఫ్యాంట్ ఎన్‌క్లేవ్ ఎ-బ్లాక్, వార్డు నెం.2, సర్వే నెం.లు 753 754, 755, 757, 758, 759, 760 మరియు 761యొక్క భాగములోని కట్టుబడి ప్రదేశము 1780 చ.అ.లు (గ్రౌండ్ ఫ్లోర్ 890 చ.అ.లు + మొదటి అంతస్తు 890 చ.అ.లు), 167 చ.గ.లు లేదా 139.6 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 176లోని ఇం.నెం. 8-5-176/ఎ/1 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం) ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు దక్షిణం: ప్లాట్ నెం-175 తూర్పు: ప్లాట్ నెం-159 పడమర: 30' వెడల్పు రోడ్డు

| 20 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. వీరభద్ర ట్రేడర్స్ (రుణగ్రహీత) 2. గడ్డం ప్రదీప్ యాదవ్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. బొల్లమైనా విద్య (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 30-03-2024. రుణ మొత్తం: రూ. 1,31,16,094/- రుణ ఖాతా సంఖ్య: - USFBHYDLOAN000005017323 | డిమాండ్ నోటీసు తేదీ 10/02/2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: 03/02/2025 నాటికి రూ. 1,35,11,408.84/- (రూపాయలు ఒక కోటి ముప్పై ఐదు లక్షల పదకొండు వేల నాలుగు వందల ఎనిమిది మరియు పైసలు ఎనభై నాలుగు మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: ఆస్తి నం.1: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, కవాడిగూడ వద్ద ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 486 చ.అ.లు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 486 చ.అ.లు కట్టుబడి ప్రదేశముతో పాటు 54 చ.గ.లు లేదా 45.14 చ.మీ.ల విస్తీర్ణము గల మునిసిపల్ నం.1-3-184 & 1-2-186, (పిటిఐఎన్ నం.1090103123) కలిగిన స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం) ఉత్తరం: ఇంటి నం.1-3-187 దక్షిణం: ఇంటి నం.1-3-185 తూర్పు: 20' వెడల్పు రోడ్డు పశ్చిమం: ఇంటి నం.1-3-184(భాగం)

ఆస్తి నం.2: రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి మండలం, అల్వాల్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద అల్వాల్ గ్రామం, శ్రీ వెంకటేశ్వర నగర్ వద్ద ఉన్న మొత్తం ప్లింత్ ఏరియా 1750 చ.అ.లలో గ్రౌండ్ కట్టుబడి ప్రదేశము 800 చ.అ.లతో 92.88 చ.మీ.లకు సమానమైన లేదా 111.11 చ.గ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 407లోని ప్లాట్ నెం.35 9 (ఉత్తరము వైపు), నెం. 1-30/35 గల సగం పూర్తి అయిన నివాస గృహము కలిగిన స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం) ఉత్తరం: ప్లాట్ నెం.32 దక్షిణం: ప్లాట్ నెం.35 భాగం (దక్షిణ వైపు) తూర్పు: ప్లాట్ నెం.36 భాగం పశ్చిమం: 25'-0" వెడల్పు రోడ్డు.

| 21 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. శ్రీ బీరప్ప స్క్రాప్ ట్రేడర్స్ (రుణగ్రహీత) 2. దిడ్డిగ సత్యనారాయణ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. దిడ్డిగ స్వరూప (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 26-02-2023. రుణ మొత్తం: రూ. 51,59,069/- రుణ ఖాతా సంఖ్య:- USFBHYDLOAN000005008539 | డిమాండ్ నోటీసు తేదీ 10/02/2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం: 03/02/2025 నాటికి రూ. 50,08,760.91/- (రూపాయలు యాభై లక్షల ఎనిమిది వేల ఏడు వందల అరవై మరియు పైసలు తొంభై ఒక్కటి మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: షెడ్యూల్-1:- తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బేగంపేట్, (మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, బాలానగర్ మండలం, న్యూ ఎక్స్‌టెన్షన్ కాలనీ) ప్రకాష్ నగర్ వద్ద ఉన్న 500 చ.గ.లు లేదా 418 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం.194/8/1, 185,186 & 187లో ఆవరణ నం.1-10-ప్లాట్ నం. 21 (జిహెచ్ఎంసి అసెస్డ్ హౌస్ నెం.1-10-27/34/ఎ/21/సి, పిటిఐఎన్ నెం.1295500564 ప్రకారం) గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా ప్రకారం):- ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి ఓపెన్ భూమి. పశ్చిమం: 30' వెడల్పు రోడ్డు. షెడ్యూల్ -2:- రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, బేగంపేట్, ప్రకాష్ నగర్ వద్ద ఉన్న సర్వే నెం. 194/8/1లోని 500 చ.గ.ల విస్తీర్ణము ప్లాట్ నెం.20/బి (జిహెచ్ఎంసి అసెస్డ్ హౌస్ నెం.1-10-27/34/ఎ/20/బి, పిటిఐఎన్ నెం.1295500566 ప్రకారం) గల ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు:- సరిహద్దులు (తనఖా ప్రకారం):- ఉత్తరం: పొరుగువారి ప్లాట్, దక్షిణం: 30'-0 వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి ఇల్లు, పశ్చిమం: 30'-0 వెడల్పు రోడ్డు.

| 22 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | |
|---|---|
| 1. శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రికల్స్ (రుణగ్రహీత) 2. బోడ లక్ష్మి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. బోడ సోనీ (సహ-రుణగ్రహీత) 4. బోడ సాగర్ (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేదీ: 02/02/2025. మంజూరు తేదీ: 26.09.2023 రుణ మొత్తం: రూ. 10,13,216.00/- రుణ ఖాతా సంఖ్య:- USFBWARLOAN000005012510 | డిమాండ్ నోటీసు తేదీ 10/02/2025 (18/02/2025న పంపబడింది) & మొత్తం రూ. 03/02/2025 నాటికి రూ. 1,35,11,408.84/- (రూపాయలు ఒక కోటి ముప్పై ఐదు లక్షల పదకొండు వేల నాలుగు వందల ఎనిమిది మరియు పైసలు ఎనభై నాలుగు మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: జాయింట్ సబ్-రిజిస్ట్రేషన్ ఆఫీస్ నర్సంపేట్ అధికార పరిధిలోని రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలో వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, చెరువుకొమ్ముతాండ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 587.12 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 624.44 చ.గ.లు లేదా 522.10 చ.మీ.ల విస్తీర్ణము గల వార్డు నెం. 6లోని ఇం.నెం. 6-27 గల ఖాళీ ప్రదేశముతో ఎం.జి.టి. రూఫ్ ఇల్లు గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: బొడ్డ బద్దు నాయక్ యొక్క ఇల్లు మరియు ఓపెన్ ప్లేస్ పడమర: గ్రామపంచాయతి రోడ్డు ఉత్తరం: బోడ సాగర్ నాయక్ యొక్క ఇల్లు మరియు ఓపెన్ ప్లేస్ దక్షిణం: గ్రామపంచాయతి రోడ్డు

(60) రోజులలో పైన తెలిపిన బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనట్లయితే, సదరు చట్టములోని నిబంధనల క్రింద పై సెక్యూర్డ్ ఆస్తులను అమలు చేయుటకు దిగువసంతకందారు ముందుకు సాగెదరు. చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులలో దేనినైనా బదిలీచేయుట లేదా విక్రయించుట నుండి మీరు నిషేధించబడినారు. ఈ నిబంధనను ఉల్లంఘించినచో చట్టం క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీస్ కాపీ రుణగ్రహీత(లు) కోరినట్లయితే దిగువంతకందారు వద్ద లభ్యమగును, వాటిని ఏదేని పని దినమున వద్ద కార్యాలయ వేళలల్లో దిగువ సంతకందారు నుండి సేకరించుకోవచ్చును.

ప్రదేశం: తెలంగాణ | సం/- అధీకృత అధికారి.
తేదీ: 02.03.2025 | యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

## జాతీయ స్థాయికి ఎంపికైన ఐపీఎస్ విద్యార్థులు

**అభినందించిన ఐపిఎస్ అధినేతలు కృష్ణప్రియ, సంజీవ్ కుమార్**


**సుల్తానాబాద్,మార్చి 01 (నినాదం న్యూస్):**

ఇటీవల హైదరాబాదులో విశ్వం ఎడ్యూటేక్ గా మా అధ్వర్యంలో నిర్వహించిన అబాకస్, వేదీక్ గణిత, స్పెల్ బి రాష్ట్ర స్థాయి పోటీల్లో సుల్తానాబా ద్ పట్టణంలోని ఇండియన్పబ్లిక్ పాఠశాల విద్యా ర్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల నుండి ముగ్గురు విద్యా ర్థులు రాష్ట్రస్థాయి పోటీలకు హజరవ్వగా కే. మాన్ వీక్ మూడవ తరగతి విద్యార్థి, ఎం రితన్య ఐదో తరగతి విద్యార్థిని, ఎం సంచిత్ రెండవ తరగతి వి ద్యార్థి ఉత్తమ ప్రతిభకనబరిచి ఈనెల రెండవ తే దీ ఆదివారం హైదరాబాద్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల చైర్మన్ మా టేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణ ప్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం, తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులను

# పూర్తి చేయాలి : కలెక్టర్



**పెద్దపల్లి,మార్చి01(నినాదం):**

పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. శనివారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురో గతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, పాఠశాలల మరమ్మతు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల, హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మం జూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ ఏప్రిల్ లోపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఉపాధి హామీ కింద మంజూరు చేసిన సి.సి.రోడ్డు నిర్మాణ పనులను మార్చి 15 లోగా పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ.ఈ. పంచాయతీరాజ్ గిరీష్ బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధి కారి రవీందర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


సీఎం రేవంత్ రెడ్డి సభను

# జయప్రదం చేయండి

## రూ.721 కోట్లతో అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం - కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుమల మహేష్

**వనపర్తి ప్రతినిధి మార్చి1 (నినాదం న్యూస్):**

వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుమల మహేష్ పిలుపునిచ్చారు. వనపర్తి నియోజకవర్గంలో రూ.721 కోట్ల నిధులతో పలు శంకుస్థాపనలు సీఎం రేవంత్ రెడ్డి చేయనున్నారని ఆయన వివరించారు. వనపర్తిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.1 కోటితో శంకుస్థాపన చేయనున్నారని, రూ. 257 కోట్లతో హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన, రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.రూ.60 కోట్లతో సీఎం రేవంత్ రెడ్డి చదువుకున్న జెడ్పి హైస్కూల్, జూనియర్ కళాశాల అభివృద్ధికి శంకుస్థాపన చేస్తారని, రూ.22 కోట్లతో ఐటీ టవర్ కు,రూ. 81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి, రాజనగరం నుండి పెద్దమందడి రోడ్డుకు రూ.40 కోట్లతో శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలో వనపర్తిలో రూ.397 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి సహకార అందించారని ఆయన గుర్తు చేశారు. వనపర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని చెప్పారు. సీఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి మొట్ట మొదటిసారిగా వనపర్తికి రానున్న సందర్భంగా వనపర్తి నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు





తెలంగాణ, ఏపీ విభజన..

# కేంద్రం చోద్యం !

ఉమ్మడి ఎపి విభజన వల్ల రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. దాదాపు ఓ పదిహేను లక్షల కోట్ల అప్పులు రెండు రాష్ట్రాల నెత్తిన పడ్డాయి. బాగుపడ్డది మాత్రం కెసిఆర్ కుటుంబం, జగన్ కుటుంబం మాత్రమే. విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన దుందుడుకు చర్యల కారణంగా అనేకానేక సమస్యలు ఏర్పడ్డాయి. పదేళ్లు దాటినా సమస్యలు కొలిక్కి రావడం లేదు. విభజన సమయంలో శాస్త్రీయత లోపించింది. ఆస్తులు, అప్పులు ఎలా పంచుకోవాలన్నదానిపైనా స్పష్టత లేకుండా చేశారు. తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అన్న చందాన విభజన చేసి వదిలి పెట్టారు. ఈ పదేళల్లో పాలకులు ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసినా, కేంద్రం దృష్టి పెట్టలేదు. పట్టించుకోలేదు. నిలదీయలేదు. అప్పులు చేసారని పెదవి విరిచారు. అనుమతించిన ఢల్లీ పెద్దలే ఇప్పుడు చోద్యం చూస్తున్నారు. తరవాత అధికారంలోకి వచ్చిన మోడీ నేతృత్వంలోని బిజెపి కూడా చిత్తశుద్ధితో పనిచేయడం లేదు. సమస్యలు ముదురుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. విభజన చట్టం ప్రకారం.. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నేతృత్వంలో.. ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసి..దానికి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అని పేరు పెట్టి.. మార్గ దర్శకాలు జారీచేసినా.. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా సాగదీస్తున్నారు. దీంతో.. ఏయేటికాయేడు కృష్ణానదీ జలాల పంపకం సంక్లిష్టంగానే మారుతూనే ఉంది. దశాబ్దం గడిచినా.. ముఖ్యమంత్రులు మారినా చిక్కుముళ్లు వీడిరది లేదు. తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయిందే నీళ్లు నిధులు నియామకాల పంచాయితీ మీద. ఇందులో మొదటిది నీళ్లు. విభజన జరిగితే నీటి యుద్దాలు ఖాయమని, మనతో మనమే కొట్లాడుకుంటామని అప్పట్లో వచ్చిన విమర్శలను విభజనవాదులు పట్టించు కోలేదు. సరికదా కేంద్రం చోద్యం చూస్తోంది. దీనికి గోదావరీ,కృష్ణా జలలాల వివాదమే నిదర్శనం. ఇరు రాష్ట్రాలకు ఆమోద యోగ్యంగా ఈ వివాదం పరిష్కరించడంలో కేంద్రజలశక్తి సంఘం పూర్తిగా విఫల మయ్యింది. పూతమందు లాగా అప్పటికప్పుడు ఏదో ఒక పరిష్కారం చూపి తప్పించు కుంటోంది. ఇది అన్ని రాష్ట్రాల విషయంలో అలాగే ఉంటుంది. స్పష్టమైన జలవిధానం అవలంబించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంకా చెప్పాలంటే జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం అంశాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. రెండురాష్ట్రాల మీదుగా ప్రవహిస్తున్న కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్ల వాటాలు తేలక..పాలి పంచాయితీల్లాగా సాగుతున్నాయి. వివాదాల పరిష్కారం కోసం కెఆర్ఎంబీ, జీఆర్ఎంబీ పేర్లతో మేనేజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసినా.. అవన్నీ ఉన్నా లేనట్టు.. ఉత్సవ విగ్రహాలుగానే మిగిలి పోతున్నాయి. ఎవరి రాష్ట్ర ప్రయోజనాలను వాళ్లు ఏకరూవు పెట్టుకుంటూ.. వాళ్ల వాళ్ల రాష్ట్రాల్లో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయి. దీంతో సమస్య సజీవంగా ఉంటూ వస్తోంది. ముఖ్యంగా తెలంగాణ గడ్డమీద నీటి కటకట తీవ్రస్థాయిలో ఉంది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నారు. సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా అనేక జిల్లాల్లో తాగునీటి అవసరాలు తీరనేలేదు. దీంతో సహజంగానే కృష్ణా నదీజలాల విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పుడే కాదు.. ఖరీఫ్, రబీ సీజన్లు మొదలయ్యే వేసవికాలం వస్తుందంటే చాలు ఏటా ఇవే ఒత్తిళ్లు ఉంటున్నాయి. కెఆర్ఎంబీ దగ్గర పంచాయతీలతో రెండు రాష్ట్రాల మధ్య అగాధం పెరుగు తూనే ఉంది.. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ, దానిమీద కట్టిన ప్రాజెక్టులు ఎక్కువ. ఎగువున ఉన్న కర్నాటక అనేక ప్రాజెక్టులు కట్టడం వల్ల చుక్కనీరు రాని దుస్థితి ఉంది. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల్లో నిండిన తరవాత అధిక వర్షాలు వచ్చినప్పుడే దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. ఈ విషయంలో కర్నాటక జలదోపిడీ చేస్తున్నా కేంద్రం నిలదీయలేక పోతోంది. ఇకపోతే గోదావరి నదిలో నీళ్లు ఎక్కువ.. కట్టిన ప్రాజెక్టులు తక్కువ. పోలవరం చేపట్టినా అది పూర్తి కాలేదు. తెలంగాణలో కాళేశ్వరం కట్టినా..అది నీటిని నిల్వ చేసుకునే ప్రాజెక్ట్ కాదు. దీంతో గోదావరి నీటిని పుష్కలంగా వాడుకునే వీలున్నా ఏటా వేలాది టిఎంసిలు వృథాగా సముద్రం పాలవుతున్నాయి. వీటిని ఉపయోగించుకునేలా ప్రణాళికలు లేవు. ఉన్నా ప్రాజెక్టులకు డబ్బులు లేవు. డబ్బులన్నీ పెన్షన్లు, ఉచిత పథకాలకే సరిపోతున్నాయి. గోదావరి నీళ్ల మళ్లింపు కోసం ఇరు రాష్ట్రాలు ఉమ్మడి ప్రణాళికులు చేయలేకపోతున్నాయి. ఇక ఉన్న కృష్ణా జలాల విషయంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కల్పించుకున్నా.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ..ఏటా పంచాయితీలు తప్పడం లేదు. వేసవి ముంచుకొొచ్చి సాగు`తాగు నీళ్ల అవసరాలు గుర్తుకొొచ్చి నదీజలాల వాటాలపై రెండు తెలుగు ప్రభుత్వాలు తన్నులాడుకుంటున్నాయి. పట్టువిడుపుల ఊసే లేకుండా.. చెరోపక్క లాగుతూనే ఉన్నాయి రెండు ప్రభుత్వాలు. రాజకీయాలొద్దంటూనే రాజకీయాలు మాత్రమే చేస్తున్నాయి. పదేళ్లు దాటినా.. ప్రభుత్వాలు మారినా.. అదే లొల్లి.. ప్రతీ వేసవికీ ఈ పంచాయతీ తప్పడం లేదు. 66:34 నిష్పత్తితో 512`299 టీఎంసీల చొప్పున కృష్ణా నీళ్లను ఏపీ`తెలంగాణలు పంచుకోవాలి. ఇదీ విభజన తర్వాత జనాభా ప్రాతిపదికన 2015లో కుదిరిన ఒప్పందం.ఇటీవల నెల రోజుల వ్యవధిలో నాలుగుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి సంప్రదింపులు జరిపినా.. పంపకాల సమస్య కొలిక్కి రాలేదు. పైగా.. కొత్త సమస్యలు ఎదురవ్వడంతో మీరూ మీరూ కూర్చుని మాట్లాడుకోండి.. న్యాయబద్ధంగా వాటాలు పంచుకోండి అంటూ చేతులెత్తేసింది కెఆర్ఎంబి. నీటివాటాలే కాదు.. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల భద్రత.. ఏపీలో ఏర్పాటు కాబోయే కృష్ణాబోర్డు కార్యాలయం.. ఇలా వేటికవే ఎడతెగని సమస్యలుగా మారాయి. పదేళ్లపాటు కృష్ణా జలాల సమస్యలను పెద్దగా పట్టించుకోకుండా గాలికి వదిలేసిన ఆనాటి బిఆర్ఎస్ పాలకులు ఇప్పుడు విమర్శలతో ఆనందం చేసుకుంటున్నారు. కృష్ణానదిలో నీళ్ల వాడకం లెక్క పక్కాగా తేలాలంటే టెలిమెట్రీ పరికరాలు అమర్చాలన్న డిమాండ్లు కూడా వస్తున్నాయి. అయినా.. తమ వాదనలను కేఆర్ఎంబీ పెడచెవిన పెడుతోందని.. ఏపీకి వత్తాసు పలుకుతోందని, పైనుంచి కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని తెలంగాణ సర్కార్ ఆరోపిస్తోంది. ఈ విధంగా బీజేపీ కూడా ప్రేక్షకపాత్ర వహిస్తోంది.

# పదేళ్లయినా
# కొలిక్కిరాని పంచాయితీ



**నీటి వాటాలు తేల్చుకోవడంలో విఫలం**
**ఇరు రాష్ట్రాల మధ్య కుదరని ఏకాభిప్రాయం**
**శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లపై పట్టు కోసం పోటీ**

శ్రీశైలం :

శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లపై పట్టు కోసం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం కొలిక్కి వచ్చేలా లేదు. ఇప్పటికీ రెండు రాష్ట్రాలు కలబడుతూనే ఉన్నాయి. 2023 డిసెంబర్ మొదటి వారంలో సాగర్ డ్యామ్‌పై ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. దీంతో ఇరు రాష్ట్రాల పోలీసుల మధ్య ఇరిగేషన్ అధికారులు బాహాబాహీని తిలకించారు. నీళ్ల వాటా విషయంలో కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఇప్పుడు రేవంత్.. కృష్ణా జలాల వివాదాన్ని జఠిలం చేస్తూనే ఉన్నారు. ఎన్నికలొొచ్చిన ప్రతీసారీ ఇదొక ప్రచారాస్త్రంగా కూడా మారుతోంది. నదీ జలాల వివాదాలు.. ఏ రాష్ట్రానికీ కొత్త కాదు. ఏ నదికీ లేనివీ కావు. కావేరీ, నర్మద, మహానది, పెరియార్, మహాదాయి ఇలా వివాదాల్లో చిక్కుకున్న నదుల జాబితా చాంతాడంత. ఆ జాబితాలో తెలుగు రాష్ట్రాల నీటివాటాల గొడవ చాలా ప్రత్యేకం. రెండు రాష్ట్రాలకూ జీవనాధారమైన కృష్ణ, గోదావరి జలాల వివాదం కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖకు పెద్ద సమస్యలా మారింది. పాక్, భారత్ కన్నా తీవ్రంగా చూడడం సరికాదు. మహారాష్ట్రలో పుట్టి తూర్పు దిశగా పయనించి కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలిసే కృష్ణానది.. నాలుగు రాష్ట్రాల నీటి అవసరాలకు ఆసరానిస్తోంది. ఆ మేరకు వివాదాలకూ తావిచ్చింది. 70 ఏళ్లకిందట 2060 టీఎంసీలున్న కృష్ణా జలాల పంపకం దగ్గర నాలుగు రాష్ట్రాల మధ్య వివాదం ముదిరింది. పరిష్కారం కోసం రెండుసార్లు ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వం. ట్రిబ్యునళ్లను దాటి సుప్రీంకోర్టు దాకా వెళ్లింది కృష్ణా జలాల వివాదం. రాయలసీమ ఎత్తిపోతలకు తెలంగాణ ససేమిరా అంటే.. పాలమూరు, దిండి ప్రాజెక్టుల మీద ఏపీ సర్కార్ చెయ్యడ్డం పెట్టడంతో.. గతంలో కూడా కేఆర్ఎంబీ సమావేశాల్లో వాడీవేడి చర్చలు సాగాయి. నీటి వాటాలపై జగన్, కేసీఆర్ ప్రభుత్వాధినేతలుగా ఉన్నప్పుడూ రాజీ కుదిరింది లేదు. ఒక శాశ్వత పరిష్కారం వారు చూపలేక పోయారు. చంద్రబాబు, రేవంత్ సన్నిహితులే అయినా సమస్య పరిష్కారం కావడం లేదు. అంటే ఎవరి పట్టువారిదే. ఇక్కడ ప్రజలకన్నా, రాజకీయాలే పైచేయి సాధించాయి. 2021లో కూడా కృష్ణా జలాల పంపకాలపై రెండు రాష్ట్రాల మధ్య లేఖల యుద్ధం జరిగింది. కృష్ణా జలాలను చెరి సగం పంచాలని తెలంగాణ, రెండో ట్రైబ్యునల్ ఆదేశాల మేరకే పంపకాలు జరగాలని ఏపీ.. గట్టిగా వాదించాయి. ఉమ్మడి ప్రాజెక్టుల్లో కూడా నీటి వాటాలు ప్రాజెక్టుల వారీగా జరగలేదని కేఆర్ఎంబీ దృష్టికి ఏపీ సర్కార్ తీసుకెళ్లింది. శ్రీశైలం నుంచి చెన్నైకు, సాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీటి కోసం మాత్రమే నీళ్లను తీసుకునేందుకు వెసులుబాటు ఉందని, మిగతాదంతా పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరింది. నాలుగేళ్లు గడిచినా.. తెలంగాణ కోరుతున్న ఫిఫ్టీ`ఫిఫ్టీ డిమాండ్ ముందుకు జరగడం లేదు. ఇదే విషయంలో పదేళ్లు నాన్చిన బిఆర్ఎస్ నేతలు నీతులు వల్లిస్తున్నారు. వాటం తీరు మాట్లాడుతున్నారు. సిగ్ఊఎగ్గూ లేకుండా పంచాయితీలో ఆజ్యం పోస్తున్నారు. నీటి వాటాల సమస్య పరిష్కారం కోసం ముందుగా చిత్తశుద్దితో ఉండాలి. కెఆర్ఎంబి ముందు సామరస్యంగా మాట్లాడుకోవాలి. గత ఏడాది ఏప్రిల్‌లో హైదరాబాద్ జలసౌధలో త్రిసభ్య కమిటీ సమావేశం జరిగింది. కానీ.. రెండు తెలుగు రాష్ట్రాల అధికారులు దుమ్మా కొట్టారు. కెఆర్ఎంబి ఉనికినే ప్రశ్నిస్తున్న తెలంగాణ వాదన వివాదాస్పదంగా మారుతోంది. కెఆర్ఎంబి లేకుంటే ఏపీ, తెలంగాణ మధ్య సమన్వయం ఎలా అని కేంద్ర జలశక్తి శాఖ ప్రశ్నిస్తోంది. విభజన చట్టంలో కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డును ప్రతిపాదించిందే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం. ఇప్పుడు ఆ కాంగ్రెస్ పార్టీ నుంచే వ్యతిరేకత రావడం ఏంటన్నది ఆలోచించాలి..ఏపీ, తెలంగాణ పరస్పరం మాట్లాడుకొని.. పట్టువిడుపులకు పోతే తప్ప ఈ గొడవ సద్దుమణిగేది కాదన్నది నిజం. ప్రాజెక్టుల వారీగా రెండు రాష్ట్రాలకూ నీటి కేటాయింపులు జరగాలని, నీటి విడుదలకూ ప్రొటోకాల్స్ సిద్ధం చేయాలని, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ఛైర్మన్‌గా ఒక ఎపెక్స్ కమిటీని వేయాలని విభజన చట్టం ప్రతిపాదించింది. అప్పటి కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఛైర్మన్‌గా ఏర్పాటైన అపెక్స్ కమిటీ అపెక్స్ కమిటీ తొలి సమావేశం 2016లో జరిగింది. నాలుగేళ్ల తర్వాత రెండోసారి సమావేశమైంది. 2015 జూన్‌లో జరిగిన ఒప్పందం ప్రకారమే నీటి పంపకాలు జరగాలి.. దీన్ని కృష్ణా బోర్డు అమలుచేయాలి.. అని గట్టిగా చెప్పారు జగన్. ఇటు.. తెలంగాణ వైఖరి కూడా అంతే కఠినంగా ఉంది. రాయలసీమ ఎత్తిపోతల, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుల్ని వెంటనే నిలిపెయ్యాలన్నది అప్పట్లో కేసీఆర్ పెట్టిన ప్రధాన డిమాండ్. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను తమకే అప్పగించా లన్నది మరో మెలిక. కృష్ణా బోర్డు ఏపీకి మద్దతుగా, తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేస్తోందని ఆరోపించడం ద్వారా.. అప్పట్లోనే కేసీఆర్ మండిపడ్డారు. ఇలా.. నీటి వాటాలపై నాలుగేళ్ల కిందట పడ్డ పీటముడి ఇప్పటికీ విడిపోలేదు. రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారి.. కొత్త ముఖ్యమంత్రులు వచ్చినా.. కృష్ణానదీ జలాల విషయంలో రాజీ కుదరలేదు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కోరిక మేరకు.. కేఆర్ఎంబీ ప్రత్యేకంగా సమావేశమైనా.. పరిష్కారం దిశగా అడుగులు పడలేదు.నీటివాటాలు తేలకుండా కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత జరిగిందని, ఒక్క సంవత్సరం కోసం చేసుకున్న ఒప్పందాన్ని పదేళ్ల తర్వాత కూడా కాంగ్రెస్ కొనసాగించిందని.. దీంతో సమస్య మరింత క్లిష్టమైందని బీఆర్ఎస్ వాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారం లేకపోతే కృష్ణానది నీటివాటాలు తేలడం అసాధ్యమని తేలిపోయింది. కానీ.. నీళ్లను పరిమితికి మించి వాడుకుంటోందని, కేంద ప్రభుత్వాన్ని మేనేజ్ చేస్తూ కేఆర్ఎంబీని తమకు అనువుగా మలుచుకుంటోందని తెలంగాణ వైపు నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

# వెగటు పుట్టిస్తున్న
# బిఆర్ఎస్ నేతల విమర్శలు



**సొరంగ ప్రమాద ఘటనపైనా రాజకీయం**
**అర్థంపర్థం లేని విమర్శలతో అభాసుపాలు**

హైదరాబాద్ :

నోరుంది కదా అని ఏదిపడితే అది మాట్లాడరాదు. అయితే తమకు నోరుంది కదా అని కాంగ్రెస్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్న బిఆర్ఎస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్న తీరు దారుణం కాక మరోటి కాదు. నోరు పెద్దది చేయడం ద్వారా పదేళ్ల పాపాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తోంది. తప్పుచేసిన వాళ్లే గట్టిగా అరిచేస్తారు. ఇంతకాలం తమదే అధికారం అనుకున్నారు. జీవితాంతం తామే అధికారంలో ఉంటామని అనుకున్నారు. తండ్రి తరవాత తనయుడే సిఎం అవుతాడని భావించారు. గడీల రాజ్యం నెలకొల్పి దానిని కొనసాగిద్దామనుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల దెబ్బతో ..ఓటమిని తట్టుకోలేక పోతున్నారు. అందుకే ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. తెలంగాణను అప్పులకుప్ప చేసి, దోపిడీకి తెరలేపి, సర్వనాశనం చేసిన వారే ఇవాళ..నోరు పెద్దది చేస్తున్నారు. అప్పులపై ప్రశ్నలకు సమాధానం లేదు. కాళేశ్వరం అవినీతిపైనా సమాధానం లేదు. ధరణి అక్రమాలపై నోరు మెదపరు. ప్రభుత్వ భూముల మాయంపైనా జవాబు చెప్పారు. నాటి ఎమ్మెల్యేలు, మంత్రుల భూ దందాలపైనా నోరువిప్పరు. ఎమ్మెల్యేలను అప్పనంగా పార్టీలో చేర్చుకున్న వారు ఇప్పుడు జరిగింది మాత్రం తప్పంటారు. ఎల్ఎస్బిసి సొరంగంలో ప్రమాదం జరిగి 8మంది కూరుకుపోతే ప్రభుత్వానిది తప్పట. ఇంతకన్నా దారుణమైన విమర్శ మరోటి ఉండదు. అలా అయితే కొండట్టు ప్రమాదానికి, మాసాయిపేట స్కూలు బస్సు ప్రమాదానికి కెటిఆర్, హరీష్ రావులు బాధ్యత వహించాలి. ఇదంతా ఎందుకంటే ఎక్కడ తమ పునాదులు కదులుతాయోనన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే ప్రతి చిన్నాచితకా విషయాలపై ఎదురుదాడి దిగుతున్నారు. అక్రమాలపై నిలదీస్తుంటే...వాటికి సమాధానాలు పక్కన పెట్టి జీతాలు ఇవ్వడం లేదంటారు. సకాలంలో నీళ్లు రావడం లేదంటారు. అప్పుడే కరెంట్ పోయిందని అంటారు. ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారని అంటారు. అందుకే ఓ క్రమపద్ధతిలో గత ఏడాదిగా ఎదురుదాడితో బిఆర్ఎస్ ముఖ్యులు ముందుకు సాగుతున్నారు. లోక్‌సభ ఎన్నికలు ముందు ఇలాగే అరచి గీపెట్టినా ప్రజలు ఒక్కటంటే ఒక్కసీటు గెలిపించలేదు. అందుకే ఎమ్మెల్యేను కొనుగోలు చేసారని గీపెడుతున్నారు. సుప్‌రీం కోటులో దావా వేశారు. ఉప ఎన్నికలు తప్పవని ఊదరగొడుతున్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ఉనికి కోల్పోవడం ఖాయమని ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్, బిజెపిలకన్నా ఆ పార్టీ ఎక్కువగా ఒత్తిడికి గురవుతోంది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన మూడు నెలల్లో మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు ఎదుర్కోవాల్సి రావడం..అవినీతి, అక్రామల పాపాలు వెన్నాడడంతో పాటు, ప్రజల్లో ప్రాభవం కోల్పోవడంతో తట్టుకోలేకపోతున్నారు. అధికారంలో ఉండగా ప్రజలను ఎందుకు కలవాలన్న వారే ఇప్పుడు నా ప్రజలు అంటూ బయలుదేరారు. ఓ వైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. మరో వైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా లేని పార్టీ నేతలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. కాంగ్రెస్ చేసే తప్పులను ఓ రకంగా వీరుకప్పిపుచ్చుతున్నారనే చెప్పాలి. ఈ సమయంలో బలంగా ప్రజల్లోకి వెళ్లడానికి ఓ అజెండా కూడా కరవైంది. దీనికితోడు కాళేశ్వరం పాపాలను నిత్యం ప్రశ్నిస్తున్నారు. మేకపోతు గాంభీర్యం ప్రదర్శించకుంటే బాగుండదని అనుకున్నారో ఏమో...ఏదిపడితే అదే విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ ఆరోపణలను తిప్పి కొట్టవచ్చన్న భావన కావచ్చు. తెలంగాణ ఉద్యమంలో కీలకమైన నీళ్ల అజెండాతోనే మళ్లీ వెళ్లాలని.. కాళేశ్వరం విషయంలో తాము చేసిన కృషిని తక్కువ చేస్తున్న ప్రభుత్వ వైఖరిని తప్పు పడుతూ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించడం కూడా కావచ్చు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణ ఉద్యమం నాటి నినాదం మరోమారు తెరపైకి వచ్చింది. ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు నినాదం ఇప్పుడు మార్మోగిస్తున్నారు. పదేళ్లతో దానికి పాతర వేసిందే బిఆర్ఎస్. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్దం కావొస్తున్నా ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు సాకారం కాలేదన్నది జగమెరిగిన సత్యం. ఎందుకంటే కెసిఆర్ పాలనలో కాళేశ్వరం కట్టి కల్లబొల్లి ఇకబుర్లు చెప్పారు. తెలంగాణ ప్రజలు అంతా ధనవంతులయ్యారని, ఎకరా భూమి ఎక్కడా 30 లక్షలకు తక్కువ లేదని నమ్మబలికారు. ఇలా ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చామని పదేళ్లుగా ప్రచారంలో ప్రజలను ముంచారు. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై కాంగ్రెస్ బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడంతో పదేళ్ల అధికార మత్తులో ఉన్నవారి కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. గతంలో అధికారంలో ఉండగా మేడిగడ్డకు ఒక్కరిని కూడా పోకుండా పోలీసులను కాపలా పెట్టింది. కాళేశ్వరంప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ ఎన్నికలకు ముందు కుంగిపోయిన విషయం వెలుగు చూసింది. అప్పటినుంచి రాష్ట్ర రాజకీయాల్లో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టేందుకు అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై శ్వేత పత్రం విడుదల చేసింది. 'కాళేశ్వరం ఓ విఫల ప్రాజెక్టుగా ఎత్తిచూపింది. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని తెలంగాణ ప్రజానీకానికి తెలియచేసింది. మొత్తంగా అనేక విషయాల్లో బిఆర్ఎస్ ఎదురుదాడికి గురవు తోంది. పాపాలు బద్దలవుతున్నాయి. అందుకే నిజాలు మరచి సొరంగ ప్రమాదంపై ఇష్టం వచ్చినట్లుగా విమర్శలుచేస్తూ అభాసుపాలయ్యారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తే ఉంటారు.. లేకుంటా కాలగర్భంలో కలసిపోతారు. రాజకీయ అవినీతికి పాల్పడే పార్టీలను ప్రజలు ఎప్పటికప్పుడు గుర్తించి తగిన శాస్తి చేసతేనే రాజకీయాలు మలినం కావు.

# దక్షిణ భారత మెడపై డీలిమిటేషన్ కత్తి !

ప్రస్తుతం తమిళనాడు సిఎం స్టాలిన్ జాతీయ హిందీ భాషను బలవంతంగా దక్షిణ భారత రాష్ట్రాలపై రుద్దడం వల్ల స్థానిక భాషలు అంతరిస్తాయని, హిందీని తప్పనిసరి చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకిస్తుండడం చూస్తున్నాం. దీనికి తోడుగా 2026లో చేపట్టనున్న డీలిమిటేషన్ ప్రయోగం పూర్తి అయితే దక్షిణ భారతంతో పోల్చితే ఉత్తర భారతంలో పార్లమెంట్/అసెంబ్లీ స్థానాలు భారీగా పెరుగుతాయనే ఆందోళనలో దక్షిణ భారత పార్టీలు, పౌర సమాజం మునిగిపోతున్నది. ఎక్కడ చూసినా డీలిమిటేషన్ చర్చ జరుగుతున్నది. డీలిమిటేషన్ అమలు చేస్తే జనాభా ప్రాతిపదిక కుటుంబ నియంత్రణ పాటించని ఉత్తర భారతంలో ఎంపీ సీట్లు అతిగా పెరగడం, కుటుంబ నియంత్రణతో జనాభా పెరుగుదలను అదుపులో పెట్టుకున్న దక్షిణ భారత రాష్ట్రాల్లో ఎంపీ/ఎంఎల్ఏ సీట్లు తగ్గడం జరగవచ్చనే అనుమానాలను కేంద్ర ప్రభుత్వం తాజాగా కొట్టిపారేసినప్పటికీ దక్షిణ భారతం దీని పట్ల పలు అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు.

## డీలిమిటేషన్ అంటే ఏమిటి ?

ప్రతి పదేళ్లకు ఒకసారి జనగనణ తర్వాత జనాభా ప్రాతిపదికన రాష్ట్రాల పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలు, నియోజకవర్గ ప్రాంతాలను పునర్విభజన చేసే ప్రక్రియను డీలిమిటేషన్ అని పిలుస్తున్నాం. అధిక జనాభా కలిగిన రాష్ట్రాలకు అధిక నియోజకవర్గాలు, తక్కువ జనాభా కలిగిన రాష్ట్రాలకు తక్కువ స్థానాలు కేటాయించడం జరుగుతూ వస్తున్నది. డీలిమిటేషన్ ద్వారా ఎస్సీ, ఎస్టీ స్థానాలు కూడా పునర్ నిర్వచించబడతాయని తెలుసుకోవాలి. రాజ్యాంగంలోకి ఆర్టికల్ 82, 170 ప్రకారం, పార్లమెంట్‌లో చట్టం చేసి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే స్వయం ప్రతిపత్తిగల "డీలిమిటేషన్ కమీషన్" ద్వారా ప్రతి జనగణన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన చేయడం జరుగుతుంది. ఇప్పటి వరకు 1951, 1961, 1971లలో జనగణన వరుసగా 36.1 కోట్లు, 43.9 కోట్లు, 54.8 కోట్ల జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేయడంతో పార్లమెంట్ స్థానాలు 494, 522, మరియు 543 వరకు పెంచడం జరిగింది.

## 2026 వరకు పొడిగించిన డీలిమిటేషన్ ప్రక్రియ:

1976లో కుటుంబ నియంత్రణ అమలును పెద్ద ఎత్తున చేపట్టిన నేపథ్యంలో డీలిమిటేషన్ ప్రక్రియను 25 ఏండ్ల వరకు పొడిగించడం జరిగింది. జనాభా నియంత్రించని రాష్ట్రాలకు అధిక నియోజకవర్గాలు కేటాయించాల్సి వస్తుందనే కారణంగా 1976లో 42వ రాజ్యాంగ సవరణతో డీలిమిటేషన్ ప్రక్రియను 25 ఏండ్ల వరకు, అనగా 2000 వరకు పొడిగించడం జరగడం చూసాం. 2001 సంవత్సరంలో 84వ, 2003లో 87వ రాజ్యాంగ సవరణతో తిరిగి మరో సారి డీలిమిటేషన్ ఎక్సర్‌సైజ్‌ను మరో 25 ఏండ్ల వరకు, అనగా 2026 వరకు పొడిగించారు. అనగా 1971 తర్వాత డీలిమిటేషన్ ప్రక్రియను 50 ఏండ్ల వరకు పొడిగించడం జరిగిందని తెలుసుకోవాలి. 2026లో డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తి అయితే 141 కోట్ల జనాభాకు పార్లమెంట్ స్థానాలు 753 వరకు పెరగవచ్చని అర్థం అవుతున్నది.

## డీలిమిటేషన్‌పై దక్షిణ భారత అభ్యంతరాలు ఏమిటి ?

ప్రస్తుతం దక్షిణ భారతంలో 24 శాతం అనగా 129 ఎంపీ స్థానాలు (543 మొత్తం స్థానాలు) ఉన్నాయి. తెలంగాణలో 17, ఏపీలో 25, కేరళలో 20, తమిళనాడులో 39, కర్నాటకలో 28 ఏంపీ స్థానాలు ఉన్నాయి. ప్రతి ఎంపీ స్థానానికి 20 లక్షల జనాభాను నిర్ణయించి 2026లో డీలిమిటేషన్ చేసిన యెడల తెలంగాణలో 20, ఏపికి 28, కేరళలో 19, తమిళనాడులో 41, కర్నాటకలో 36 సీట్లు మాత్రమే కేటాయించడం జరుగుతుంది. అనగా దక్షిణ భారతంలో ఎంపీ స్థానాలు 129 నుంచి 144 వరకు, అనగా 15 సీట్లు మాత్రమే పెరుగుతాయని దక్షిణ భారతం ఆవేశపడుతున్నది. 2026 డీలిమిటేషన్ అమలుతో తెలంగాణలో 03, ఏపీలో 03, తమిళనాడులో 02, కర్నాటకలో 08 ఏంపీ స్థానాలు పెరగడం, కేరళలో మాత్రం 01 ఏంపీ స్థానం తగ్గవచ్చని తెలుస్తున్నది. దేశవ్యాప్త 753 ఎంపీ స్థానాల్లో 19 శాతం (24 శాతం నుంచి 19 శాతానికి 5 శాతం పడిపోవడం) నియోజకవర్గాలు మాత్రమే దక్షిణాది రాష్ట్రాల్లో పెరగడం జరగవచ్చు. 2026 జనగణన ఆధారంగా డీలిముటేషన్ ప్రక్రియ అమలు అయితే యూపీలో ఎంపీ స్థానాలు ప్రస్తుత 80 నుంచి 128 వరకు(పెరుగుదల 48), బీహార్‌లో 40 నుంచి 70 వరకు(పెరుగుదల 30), మధ్యప్రదేశ్‌లో 29 నుంచి 47 వరకు(పెరుగుదల 18), మహారాష్ట్రంలో 48 నుంచి 68 వరకు(పెరుగుదల 20), రాజస్థాన్‌లో 25 నుంచి 44 వరకు(పెరుగుదల 19) నియోజకవర్గాలు పెరుగుతాయి.

జనాభాను నియంత్రించిన పుణ్యానికి బహుమతిగా దక్షిణాదికి ఎంపీ సీట్లు తగ్గడం, జనాభాను అదుపు చేయని ఉత్తర భారతానికి అధిక ఎంపీ సీట్లు కేటాయించడం జరిగితే




దక్షిణ – ఉత్తర భారతాల మధ్య విభేదాలు పెరిగడం, దక్షిణ భారతాన్ని ఒక దేశంగా విభజించాలని ప్రతిపాదనలు కూడా బలపడవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. దేశాభివృద్ధిలో ప్రధాన భూమికను నిర్వహిస్తున్న దక్షిణాది మెడపై డీలిమిటేషన్ కత్తి చూపితే రెండు ప్రాంతాల మధ్య ఘర్షణ వాతావరణం మొలకెత్తడం తప్పనిసరి కావచ్చు. దేశ హితం కోరే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ప్రకటించడానికి బదులు డీలిముటేషన్ వేదికగా అన్యాయం చేయడం విచారకరం, అభ్యంతరకరం కూడా.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037


# టీడీపీ పాలనతోనే అభివృద్ధి సాధ్యం

- బడ్జెట్ రూపకల్పనలో ముందుచూపు
- ఇక శరవేగంగా అమరావతి నిర్మాణం : కాల్వ

**అనంతపురం,మార్చి1 (నినాదం న్యూస్) :** టీడీపీ పాలనలోనే పట్టణాలు, నగరాల్లో అభివృద్ధి సాధ్యమయ్యిందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాల్వ శ్రీనివాసులు అన్నారు. గత ఐదేళ్ల పాలనా పాపాలను కడిగే పనిలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్టపడుతోంద న్నార. బడ్జెట్ కేటాయింపులు ఇందుకు నిదర్శనమ న్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్ళుగా బడ్జెట్ రూపకల్పన జరిగిందని అన్నారు. టిడిపితోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమన్నారు. గత వైకాపా పాలనలోదోపిడీ, అధికార దుర్వినియోగం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోయాయ న్నారు. వైసిసి అధికారంలోకి వచ్చాక ఆర్టీసీ చార్జీలు పెంచేశారన్నారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగి సామాన్యుల జీవనం భారమైందన్నారు. ఇసుక సరిగ్గా దొరక్కపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులు పస్తులుండే పరిస్థితులు దాపురించా యన్నారు. వైసీపీ అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు టీడీపీ పోరాడుతూనే ఉందన్నారు. జగన్ పాలనలో ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులను స్వేచ్ఛగా ప్రజల వద్దకు వెళ్లే హక్కులేకుండా చేశారని అన్నారు. అయితే చంద్రబాబు మాత్రం ఇప్పుడు జగన్ స్వేచ్ఛగా తిరిగేలా చేశారని అన్నారు. ప్రజాక్షేత్రంలోనే తమ వైఫల్యాలు, అవినీతిని, గూండాగిరిని ప్రజలకు వివరిస్తామని...తమ పాలనపై ప్రజలు విసిగెత్తారు కాబట్టే ప్రజల తరఫున నిలబడుతున్న నేతలను ఇళ్లలో నిర్బంధిస్తున్నారని కాల్వ శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. నవ్యాంధ్ర కలల రాజధాని అమరావతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాజధాని అభి వృద్ధి కోసం కిందటి బడ్జెట్లో కేటాయించిన నిధుల కంటే రెట్టింపు కేటాయించింది. రాజధానిపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిని మరోమారు ప్రకటించింది. గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై బడ్జెట్లో ప్రస్తావనకు కూడా నోచుకోని రాజధాని అమరావతి, కూటమి ప్రభుత్వంలో అగ్రతాంబూలం అందుకుంది. కిందటి బడ్జెట్లో రూ.3వేల కోట్లు కేటాయించగా ఈసారి అమరావతి కేపిటల్ సిటీ డెవలప్మెంట్ ప్రాజెక్టుల కింద ఆ మొత్తాన్ని రూ.6 వేల కోట్లకు పెంచింది. ఇప్పటికే ఐకానిక్ టవర్స్‌గా ఉన్న సచివాలయ భవన సముదాయం, అసెంబ్లీ, హైకోర్టు భవనాల నిర్మాణ పనులు జోరందుకోనున్నాయని అన్నారు. ఇప్పటికే ఆ పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ తుది దశకు చేరింది. అన్నీ సకాలంలో జరిగితే మార్చి 15 నుంచి రాజధాని నిర్మాణ పనులు మరింత జోరం దుకో నున్నాయి. 2014- 19ల మధ్య ప్రాధా న్యతను సంతరించుకున్న మెట్రో రైలు ప్రాజెక్టు వైసీపీ హయాంలో ప్రస్తావనకు కూడా నోచుకోలేదు. కీలకమైన భూ సమీకరణకు నిధులు కేటాయిం చారు. తాజాగా రాజధాని పరిధిలోని కీలక రహదారులను జాతీయ రహదారి ఎన్‌హెచ్- 16కు అనుసంధానించే ప్రక్రియ తెరమీదకి వచ్చింది. కరకట్ట రహదారి విస్తరణ ప్రక్రియ కూడా కొనసాగుతోంది. అలాగే గతంలో కొన్ని గ్రామాల్లో రైతులు రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు నిరాకరించారు. ఇప్పుడు వారంతా భూములు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు.

# నా చుట్టూ తిరగకండి.. ప్రదక్షిణలు చేస్తే పదవులు రావు

- వైకాపా వలలో పడితే అంతే సంగతులు
- కార్యకర్తలకు సీఎం చంద్రబాబు హెచ్చరిక



**చిత్తూరు, మార్చి1 (నినాదం న్యూస్) :** నా చుట్టూ తిరగకండి.. ప్రదక్షిణలు చేస్తే పదవులు రావు అంటూ కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. పదవులు మిమ్మల్ని వెతుక్కుంటూ రావాలి అంటే మీరు ప్రజలతో ఉండాలి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి డైరెక్ట్ గా గాని ఇన్ డైరెక్ట్ గా గాని పనులు చేసే పరిస్థితి ఏ స్థాయిలో కూడా రాకూడదు అని సూచించారు. మీరు ఆ పని చేస్తే పాముకి పాలు పోసినట్టేనని అన్నారు. అలా చేసే వారి మొత్తం వివరాలను నేను తెప్పించుకుంటున్నాను అని తెలిపారు. జీడి నెల్లూరు బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్న విషయం తెలిసిందే. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కార్యకర్తలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. మాటలు కాదు ఓట్లు తెప్పించుకున్న వాడే విజేత. నా చుట్టూ తిరుగుతూ వీరుడు సూర్యుడు అని పొగడ్తలు చేస్తే ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. జీడి నెల్లూరు తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారాలన్నారు. జీడి నెల్లూరు సభ్యత నమోదులో 90వ ర్యాంకు ఉంది. పేదల సేవ అనే మీటింగ్స్ 8 పెడితే 5 మీటింగులకు డుమ్మా కొట్టారు. మూడింటికి మాత్రమే ఎమ్మెల్యే అటెండ్ అయ్యారన్నారు. ఈ లెక్కల్లో నాకు ఏమీ సంబంధం ఉండదు.. చిత్రగుప్తుని లెక్కల్లాగా ఇక్కడ అన్ని రికార్డు అవుతుంటాయి. ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరి మీద ప్రజా అభిప్రాయ సేకరణ నిరంతరం కొనసాగుతూనే ఉందన్నారు. సోషల్ మీడియానే భవిష్యత్తు ఆయుధం? మనం చేస్తున్న పనులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడానికి ఇదే సరైన వేదిక అని స్పష్టం చేశారు. ఎక్కడ ఎన్ని పనులు పెట్టుకున్నా కార్యకర్తలను కలవడం ఒక బాధ్యతగా పెట్టుకుంటాను అని తెలిపారు. కార్యకర్తలకు గౌరవం ఇవ్వడమే కాదు అవసరమైతే కొరడా జులిపిస్తాను అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. కార్యకర్తలతో 45 సంవత్సరాల అనుబంధం నాది.. గత ఎన్నికల్లో నా దగ్గరి స్నేహితులను సైతం ప్రజా ఆమోదం లేదని పక్కన పెట్టాను.. సీటు ఇవ్వలేను కావాలంటే కాఫీ, టీ ఇస్తా, డిన్నర్ పెడుతా.. కానీ, పార్టీనీ త్యాగం చేయాలేను అని చెప్పారు. ఇకపై నిరంతరం పార్టీ నేతలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండేలా నా ప్రణాళికలు ఉంటాయని సీఎం ప్రకటించారు.

# డీ లిమిటేషన్‌పై అమిత్‌షా ప్రకటన మోసపూరితం

**- సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు**

**విజయవాడ, మార్చి1 (నినాదం న్యూస్) :** పార్లమెంటు సీట్ల పునర్విభజనపై అమిత్‌షా చేసిన ప్రకటన పచ్చి మోస పూరితమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సహా దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గించబోమన్న మాటలో నిజాయితీ లేదని, దీనిపై అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఉమ్మడి అభిప్రాయం మేరకు అమోదయోగ్య ప్రక్రియ చేపట్టాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పిలుపునిచ్చారు. బిజెపి పాలకులు వారు కోరుకున్న రాష్ట్రాలకు సీట్లు పెంచుకోవడానికే ఇలాంటి ప్రకటనలు చేస్తు న్నారని అన్నారు. జానాభా ప్రాతిపదికన విభజన చేస్తామని చెబుతున్నారని, అలా చేస్తే దేశం కోసం జనాభాను నియం త్రించి అభివఅద్ధికి దోహదపడిన రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, దేశాన్ని పట్టించుకోకుండా జనాభాను పెంచిన రాష్ట్రాలకు ఇన్సెంటివ్ ఇచ్చినట్లు అవుతుందని వివరించారు. దీనిపై ఇప్పటికే పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, తమిళనాడు సిఎం కూడా అదే ఆందోళన వ్యక్తం చేశారని, అంతకుముందు ఇతర ముఖ్యమంత్రులూ ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారని తెలిపారు. 'మీ సీట్లు తగ్గవు, ఇతరులకు పెరుగుతాయి' అని షా చెప్పడం పచ్చిమో సమన్నారు. పార్లమెంటు సీట్లు పెంచాలనుకుంటే నిష్పత్తి ప్రకారం పెంచొచ్చని, లేదా ఇతర పద్దతులు ఏమైనా ఉంటే వాటిని కూడా పరిశీలించొచ్చని రాఘవులు సూచించారు. ఈ విషయంలో కేంద్రం ఏకపక్షంగా ముందుకు వెళుతోందని అన్నారు. మన రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కూడా వాటి వైఖరి ప్రకటించాలని, ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీలు బిజెపికి వంతపాడుతారా ? లేదా పార్లమెంటు సీట్లు తగ్గినా ఫర్వాలేదంటారా ? ప్రజలకు చెప్పాలని అడిగారు. గత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా తన వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని తెలిపారు. ఈ విషయంలో కేంద్రం అందరికీ న్యాయమైన పద్ధతి అనుసరించాలని తెలిపారు. సీట్ల పెంపు సంఖ్యలో దామాషా పద్ధతి అనుసరిస్తే అన్ని రాష్ట్రాలకు మంచిదని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీట్లు పెరుగుతాయని చెబుతున్నారని, ఎక్కడ పెరుగుతాయో ? ఎలా పెరుగుతాయో చెప్పాలని ప్రశ్నించారు. అమిత్‌షా చెప్పిన దానిలో దామాషా పద్ధతి లేదని రాఘవులు స్పష్టం చేశారు.

# గురు వైభవోత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేశ్



**కర్నూలు, మార్చి1 (నినాదం న్యూస్) :** మంత్రాలయంలో శ్రీ రాఘవేంద్రస్వామి గురు వైభవ ఉత్సవాల్లో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకోగా.. మంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం, లోకేష్ మాట్లాడుతూ.. రాఘవేంద్రస్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాఘవేంద్రస్వామిని దర్శించుకోవడంపై పలువురు పలు రకాలుగా చెప్పారు.. మా అమ్మకి ఫోన్ చేసి అభిప్రాయం అడిగా.. నీ మనసులో ఏముందో అదే మనస్ఫూర్తిగా ఆచరించు అని చెప్పిందని పేర్కొన్నారు. నా తల్లి కోరిక మేరకు శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్నాను అని మంత్రి లోకేష్ చెప్పారు. ఇక, రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, వర్షాలు బాగా కురిసి పాడి పంటలు బాగా పొందాలని ఆ రాఘవేంద్ర స్వామి వారిని కోరుకున్నాను అని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ ప్రాంతంలో వలసలు ఎక్కువగా ఉన్నాయి.. వలసలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దుతాను అని హామీ ఇచ్చారు. త్వరలో వలసలు నియంత్రణ కోసం తగిన కార్యచరణ రూపొందిస్తామన్నారు.

# తిరుమలను నో ఫ్లయింగ్ జోన్‌గా గుర్తించాలి

**- రామ్మోహన్ నాయుడుకు ఛైర్మన్ లేఖ**

**తిరుమల,మార్చి1 (నినాదం న్యూస్) :** తిరుమలను నో ఫ్లై జోన్‌గా ప్రకటించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడికి తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు లేఖ రాశారు. తిరుమల క్షేత్రాన్ని నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని కోరారు. ఆగమశాస్త్రం, ఆలయ పవిత్రత, భద్రతతో పాటు భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని ప్రకటన చేయాలని అభ్యర్థించారు. 'తక్కువ ఎత్తులో ఎగిరే విమానాలు.. ముఖ్యంగా హెలికాప్టర్లు, ఇతర వైమానిక కదలికలతో ఆలయం చుట్టూ ఉన్న పవిత్రమైన వాతావరణానికి భంగం కలుగుతోంది. తిరుమల సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడటానికి ప్రకటన ముఖ్యమైన అడుగు అవుతుంది' అని తితిదే ఛైర్మన్ పేర్కొన్నారు. ఈ లేఖపై కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు సానుకూలంగా స్పందించారు.

# వైభవంగా గంగమ్మ తల్లి జాతర ప్రారంభం


**అనంతపురం, మార్చి1 (నినాదం న్యూస్) :** భక్తుల పాలిట కొంగు బంగారమైన అనంతపురం గంగమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలో గంగమ్మ తల్లి జాతర కొనసాగుతోంది. చాగలగుట్టపల్లిలోని పుట్టింటి నుంచి భారీ ఊరేగింపుతో గంగమ్మ తల్లి జాతరకు చేర్చారు. అడుగడుగునా అమ్మవారికి బోనాలు, మంగళహారతులు పట్టి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. సంతానం కోసం అమ్మవారి ఆలయం ఎదుట మహిళలు వరపడారు. సంతానం ప్రసాదించమని గంగమ్మతల్లిని వేడుకున్నారు. తమ కష్టాలను తొలగించి సుఖశాంతులు ప్రసాదించమని కోరుతూ గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడుతోంది. జాతర వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఒక డీఎస్పీ, 24 మంది ఎస్ఐలు, 7 మంది సీఐలు, 300 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. రాయలసీమలోని వివిధ ప్రాంతాల నుంచి జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. జాతర ఇవాళ, రేపు జరుగనున్నది. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# పదేళ్లయినా కొలిక్కిరాని పంచాయితీ

- నీటి వాటాలు తేల్చుకోవడంలో విఫలం
- ఇరు రాష్ట్రాల మధ్య కుదరని ఏకాభిప్రాయం
- శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లపై పట్టు కోసం పోటీ

**శ్రీశైలం, మార్చి1 (నినాదం న్యూస్) :** శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లపై పట్టు కోసం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం కొలిక్కి వచ్చేలా లేదు. ఇప్పటికీ రెండు రాష్ట్రాలు కలబడుతూనే ఉన్నాయి. 2023 డిసెంబర్ మొదటి వారంలో సాగర్ డ్యామ్‌పై ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. దీంతో ఇరు రాష్ట్రాల పోలీసుల మధ్య ఇరిగేషన్ అధికారులు బాహాబాహీని తిలకించారు. నీళ్ల వాటా విషయంలో కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఇప్పుడు రేవంత్.. కృష్ణా జలాల వివాదాన్ని జఠిలం చేస్తూనే ఉన్నారు. ఎన్నికలొచ్చిన ప్రతీసారీ ఇదొక ప్రచారాస్త్రంగా కూడా మారుతోంది. నదీ జలాల వివాదాలు.. ఏ రాష్ట్రానికీ కొత్త కాదు. ఏ నదికీ లేనివీ కావు. కావేరీ, నర్మద, మహానది, పెరియార్, మహాదాయి ఇలా వివాదాల్లో చిక్కుకున్న నదుల జాబితా చాంతాడంత. ఆ జాబితాలో తెలుగు రాష్ట్రాల నీటివాటాల గొడవ చాలా ప్రత్యేకం. రెండు రాష్ట్రాలకూ జీవనాధారమైన కృష్ణ, గోదావరి జలాల వివాదం కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖకు పెద్ద సమస్యలా మారింది. పాక్, భారత్ కన్నా తీవ్రంగా చూడడం సరికాదు. మహారాష్ట్రలో పుట్టి తూర్పు దిశగా పయనించి కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలిసే కృష్ణానది.. నాలుగు రాష్ట్రాల నీటి అవసరాలకు ఆసరానిస్తోంది. ఆ మేరకు వివాదాలకూ తావిచ్చింది. 70 ఏళ్లకిందట 2060 టీఎంసీలున్న కృష్ణా జలాల పంపకం దగ్గర నాలుగు రాష్ట్రాల మధ్య వివాదం ముదిరింది. పరిష్కారం కోసం రెండుసార్లు ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వం. ట్రిబ్యునళ్లను దాటి సుప్రీంకోర్టు దాకా వెళ్లింది కృష్ణా జలాల వివాదం. రాయలసీమ ఎత్తిపోతలకు తెలంగాణ ససేమిరా అంటే.. పాలమూరు, దిండి ప్రాజెక్టుల మీద ఏపీ సర్కార్ చెయ్యడ్డం పెట్టడంతో.. గతంలో కూడా కేఆర్ఎంబీ సమావేశాల్లో వాడీవేడి చర్చలు సాగాయి. నీటివాటాలపై జగన్, కేసీఆర్ ప్రభుత్వాధినేతలుగా ఉన్నప్పుడూ రాజీ కుదిరింది లేదు. ఓక శాశ్వత పరిష్కారం వారు చూపలేక పోయారు. చంద్రబాబు, రేవంత్ సన్నిహితులే అయినా సమస్య పరిష్కారం కావడం లేదు. అంటే ఎవరి పట్టువారిదే. ఇక్కడ ప్రజలకన్నా, రాజకీయాలే పైచేయి సాధించాయి. 2021లో కూడా కృష్ణా జలాల పంపకాలపై రెండు రాష్ట్రాల మధ్య లేఖల యుద్ధం జరిగింది. కృష్ణా జలాలను చెరి సగం పంచాలని తెలంగాణ, రెండో ట్రైబ్యునల్ ఆదేశాల మేరకే పంపకాలు జరగాలని ఏపీ.. గట్టిగా వాదించాయి. ఉమ్మడి ప్రాజెక్టుల్లో కూడా నీటి వాటాలు ప్రాజెక్టుల వారీగా జరగలేదని కేఆర్ఎంబీ దృష్టికి ఏపీ సర్కార్ తీసుకెళ్లింది. శ్రీశైలం నుంచి చెన్నైకు, సాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీటి కోసం మాత్రమే నీళ్లను తీసుకునేందుకు వెసులుబాటు ఉందని, మిగతాదంతా పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరింది. నాలుగేళ్లు గడిచినా.. తెలంగాణ కోరుతున్న ఫిఫ్టీ-ఫిఫ్టీ డిమాండ్ ముందుకు జరగడం లేదు. ఇదే విషయంలో పదేళ్లు నాన్చిన బిఆర్ఎస్ నేతలు నీతులు వల్లిస్తున్నారు. వాటం తీరు మాట్లాడుతున్నారు. సిగ్గుఎగ్గూ లేకుండా పంచాయితీలో ఆజ్యం పోస్తున్నారు. నీటి వాటాల సమస్య పరిష్కారం కోసం ముందుగా చిత్తశుద్ధితో ఉండాలి. కెఆర్ఎంబి ముందు సామరస్యంగా మాట్లాడుకోవాలి. గత ఏడాది ఏప్రిల్‌లో హైదరాబాద్ జలసౌధలో త్రిసభ్య కమిటీ సమావేశం జరిగింది. కానీ.. రెండు తెలుగు రాష్ట్రాల అధికారులు డుమ్మా కొట్టారు. కెఆర్ఎంబి ఉనికినే ప్రశ్నిస్తున్న తెలంగాణ వాదన వివాదాస్పదంగా మారుతోంది. కెఆర్ఎంబి లేకుంటే ఏపీ, తెలంగాణ మధ్య సమన్వయం ఎలా అని కేంద్ర జలశక్తి శాఖ ప్రశ్నిస్తోంది. విభజన చట్టంలో కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డును ప్రతిపాదించిందే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం. ఇప్పుడు ఆ కాంగ్రెస్ పార్టీ నుంచే వ్యతిరేకత రావడం ఏంటన్నది ఆలోచించాలి..ఏపీ, తెలంగాణ పరస్పరం మాట్లాడుకొని.. పట్టువిడు పులకు పోతే తప్ప ఈ గొడవ సద్దుమణిగేది కాదన్నది నిజం. ప్రాజెక్టుల వారీగా రెండు రాష్ట్రాలకూ నీటి కేటాయింపులు జరగాలని, నీటి విడుదలకూ ప్రొటోకాల్స్ సిద్ధం చేయాలని, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా కేంద్ర జల వనరుల శాఖ మంత్రి ఛైర్మన్‌గా ఒక ఎపెక్స్ కమిటీని వేయాలని విభజన చట్టం ప్రతిపాదించింది. అప్పటి కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఛైర్మన్‌గా ఏర్పాటైన అపెక్స్ కమిటీ అపెక్స్ కమిటీ తొలి సమావేశం 2016లో జరిగింది. నాలుగేళ్ల తర్వాత రెండోసారి సమావేశమైంది. 2015 జూన్‌లో జరిగిన ఒప్పందం ప్రకారమే నీటి పంపకాలు జరగాలి.. దీన్ని కృష్ణా బోర్డు అమలుచేయాలి.. అని గట్టిగా చెప్పారు జగన్. ఇటు.. తెలంగాణ వైఖరి కూడా అంతే కఠినంగా ఉంది. రాయలసీమ ఎత్తిపోతల, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుల్ని వెంటనే నిలిపెయ్యాలన్నది అప్పట్లో కేసీఆర్ పెట్టిన ప్రధాన డిమాండ్. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను తమకే అప్పగించా లన్నది మరో మెలిక. కృష్ణా బోర్డు ఏపీకి మద్దతుగా, తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేస్తోందని ఆరోపించడం ద్వారా.. అప్పట్లోనే కేసీఆర్ మండిపడ్డారు. ఇలా.. నీటి వాటాలపై నాలుగేళ్ల కిందట పడ్డ పీటముడి ఇప్పటికీ విడిపోలేదు. రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారి.. కొత్త ముఖ్యమంత్రులు వచ్చినా.. కృష్ణానదీ జలాల విషయంలో రాజీ కుదరలేదు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కోరిక మేరకు.. కేఆర్ఎంబీ ప్రత్యేకంగా సమావేశమైనా.. పరిష్కారం దిశగా అడుగులు పడలేదు. నీటివాటాలు తేలకుండా కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత జరిగిందని, ఒక్క సంవత్సరం కోసం చేసుకున్న ఒప్పందాన్ని పదేళ్ల తర్వాత కూడా కాంగ్రెస్ కొనసాగించిందని.. దీంతో సమస్య మరింత క్లిష్టమైందని బీఆర్ఎస్ వాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారం లేకపోతే కృష్ణానది నీటివాటాలు తేలడం అసాధ్యమని తేలిపోయింది. కానీ.. నీళ్లను పరిమితికి మించి వాడుకుంటోందని, కేంద్రప్రభుత్వాన్ని మేనేజ్ చేస్తూ కేఆర్ఎంబీని తమకు అనువుగా మలుచుకుంటోందని తెలంగాణ వైపు నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

## పోసానికి స్వల్ప అస్వస్థత : కడప రిమ్స్‌కు తరలింపు



**అన్నమయ్య, మార్చి1 (నినాదం న్యూస్) :** సినీనటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణ మురళి శనివారం స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. ఆయన అస్వస్థతకు గురవడంతో వెంటనే రాజంపేట సబ్ జైలు నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గుండెనొప్పి వచ్చినట్లు జైలు అధికారులకు పోసాని కృష్ణ మురళి చెప్పారు. రాజంపేట ప్రభుత్వ ఆస్పతికి జైలు అధికారులు తరలించారు. రాజంపేట ప్రభుత్వాస్పత్రిలో పోసాని కృష్ణ మురళికి వైద్యులు చికిత్స అందించారు. పోసానిని మెరుగైన వైద్యం కోసం రాజంపేట ప్రభుత్వాస్పత్రి నుంచి కడప రిమ్స్‌కు తరలించారు. కాగా.. అన్నమయ్య జిల్లా ఓబుళవారిపల్లె పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులో పోసాని కృష్ణ మురళిని అదుపులోకి తీసుకున్నారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని మైహోం భూజా అపార్ట్‌మెంట్‌లో ఉన్న పోసాని కృష్ణ మురళి నివాసానికి వెళ్లి... నోటీసులు అందించి, అరెస్టు చేశారు. అన్నమయ్య జిల్లా సంబేపల్లె ఎస్ఐ భక్తవత్సలం ఆధ్వర్యంలో నలుగురు పోలీసులు హైదరాబాద్‌లోని రాయదుర్గం పోలీసులను కలిసి... పోసాని కృష్ణ మురళిపై నమోదైన కేసు వివరాలను అందించారు. వైసీపీ అధికారంలోకి రాకముందు నుంచే పోసాని కృష్ణ మురళి టీడీపీ, జనసేన అగ్రనేతలపై అడ్డగోలుగా మాట్లాడారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై శ్రుతిమించి వ్యక్తిగత విమర్శలు చేశారు. ఇక... వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆయన మరింత రెచ్చిపోయారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను అసభ్యంగా తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. పోసాని వ్యాఖ్యలపై టీడీపీ, జనసేన కార్యకర్తలు అప్పట్లో ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోసాని వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గుంటూరు, విజయవాడ, నర్సారావుపేట, అన్నమయ్య, అనంతపురం, బాపట్ల, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి తదితర ప్రాంతాల్లో టీడీపీ, జనసేన నేతలు ఫిర్యాదు చేశారు. పోసాని కృష్ణ మురళిపై ఏపీవ్యాప్తంగా పదికిపైగా కేసులు నమోదయ్యాయి.

## అమల్లోకి కొత్త వాహన చట్టం

- తనిఖీలు మొదలు పెట్టిన పోలీసులు

**విజయవాడ, మార్చి1 (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శనివారం నుంచి కొత్త మోటర్ వెహికిల్ యాక్ట్ అమల్లోకి వచ్చింది. ఇక, నూతన మోటార్ వాహన చట్టం అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై విజయవాడ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి గల్లీలో స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి.. రూల్స్ పాటించని వారికి భారీగా జరిమానాలు విధిస్తున్నారు. ఈక్రమంలోనే బెజవాడ పోలీసులకు వింత అనుభవం ఎదురైంది. ఓ వాహనదారుడు ట్రాఫిక్ సీఐ రామారావుతో వితండ వాదానికి దిగాడు. పోలీసులు తమ ఐడీ చూపించాలంటూ అతడు హల్‌చల్ చేశాడు.. నకిలీ పోలీసులు తిరుగుతున్నారంటూ నానా హంగామా సృష్టించాడు. దీంతో చివరకు తన ఐడీ కార్డు చూపించిన సీఐ రామారావు సదరు వాహనదారుడికి హెల్మెట్ లేకపోవడంతో ఫైన్ వేశాడు. అయితే, బెజవాడ ఘటనపై పోలీసులు సీరియస్ అయ్యారు. ఫేక్ పోలీసులు ఎవరూ ఉండరు.. ఐడీ కార్డు చూపించేందుకు పోలీసులు రెడీ అని తెలిపారు. అంతేకానీ, అనవసర వాగ్వాదానికి దిగొద్దు అని హెచ్చరించారు. పోలీసు యూనిఫామ్‌పై.. ఎవరూ ఏంటి అన్నది క్లియర్‌గా కనిపిస్తుంది అని పేర్కొన్నారు. పోలీసులకు వాహనదారులు అందరూ సహరించాలి అని సూచించారు. ఐడీ కార్డు చూపించేందుకు అభ్యంతరం లేదు.. కానీ, విధుల్లో ఉన్న పోలీసులతో వాగ్వాదం వద్దు అని ఏపీ పోలీస్ అధికారులు వెల్లడించారు. ఇక, ప్రస్తుతం 75 శాతం ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటిస్తున్నారని, మిగిలిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుని, నిబంధనలను పాటించేలా చేస్తామని ట్రాఫిక్ అడిషనల్ ఏసీపీ ప్రసన్న తెలిపారు.

## 7నుంచి శ్రీవారి తెప్పోత్సవాలు

**తిరుమల, మార్చి1 (నినాదం న్యూస్) :** తిరుమలలో 7 నుంచి 13వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు జరగనున్నాయి. ప్రతిరోజు రాత్రి 7 నుంచి 8 గంటల వరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. తొలిరోజు సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామి పుష్కరిణిలో తెప్పపై మూడుచుట్లు విహరిస్తారు. చివరి మూడు రోజులు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి మూడవరోజు మూడు, నాలుగో రోజు ఐదు, చివరిరోజు ఏడు చుట్లు తెప్పపై విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. లాగే శ్రీలక్ష్మీ జయంతి, తుంబురతీర్థ ముక్కోటి, అన్నమాచార్య వర్ధంతి కార్యక్రమాలనూ టీటీడీ నిర్వహించనుంది.

## బడ్జెట్‌లో సూపర్ సిక్స్‌కు నిధులేవీ

**- మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శలు**

**అమరావతి, మార్చి1 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు మ్యాటర్ ఎక్కువ.. మిాటర్ తక్కువ అని మాజీ ఎంపీ మార్గాని భరత్ అన్నారు. సూపర్ సిక్స్ హామీలకు అనుగుణంగా బడ్జెట్ ఎందుకు రూపొందించలేకపో యారు అని ప్రశ్నించారు. గత బ్జడెట్లో ప్రవేశ పెట్టిన అన్నదాత సుఖీభవ పథకంలో 20 వేల రూపాయలు రైతులందరికీ ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వ లేదు అని క్వశ్చన్ చేశారు. 50 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ అందించాలంటే 11 వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుంది.. మీారెంత కేటాయిం చారు అని మాజీ ఎంపీ భరత్ అడిగారు. ఇక, తల్లికి వందనం పథకంలో భాగంగా ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం స్టూడెంట్స్ వరకు ఉన్న 87 లక్షల మంది విద్యార్థులకు .. 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది అని మాజీ ఎంపీ భరత్ రామ్ అన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం కేవలం 9400 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు.. ఎవరికి కోత విధిస్తారు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు.. నిరుద్యోగ భృతి ఎక్కడ.. దావోస్‌లో ఒక్క రూపాయి అయినా పెట్టుబడులు సాధించారా అని మండిపడ్డారు. మహారాష్ట్ర ప్రభుత్వం 61 ఎంవోయూలు చేసుకుంది.. పక్కనే తెలంగాణలో 20 ఎంవోయూలు చేసుకున్నారు.. 1,61,000 కోట్లు రూపాయలు పెట్టుబడి సాధించారు అని మార్గాని భరత్ రామ్ అన్నారు.

## కడుపు నొప్పి పేరుతో పోసాని డ్రామా : సీఐ

**రాజంపేట, మార్చి1 (నినాదం న్యూస్) :** కడుపు నొప్పి పేరుతో పోసాని డ్రామా ఆడారని రైల్వేకోడూరు సిఐ తెలిపారు. అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్‌జైలులో ఉన్న సినీనటుడు పోసాని కృష్ణమురళి స్వల్ప అస్వస్థతకు గురయ్యారని, ఆయనను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే దీనిపై రైల్వే కోడూరు రూరల్ సీఐ వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడారు. కడుపు నొప్పి అని పోసాని డ్రామా ఆడారని సీఐ తెలిపారు. 'పోసాని అడిగిన అన్ని పరీక్షలు చేయించాం. తనకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి, కడప రిమ్స్ వైద్యులు ధ్రువీకరించారు'.. అని సీఐ చెప్పారు. అందుకే పోసానిని తిరిగి రాజంపేట సబ్‌జైలుకు తరలించినట్లు వెల్లడించారు.

## ఉపాధ్యాయ బదిలీలకు మార్గదర్శకాలు

**అమరావతి, మార్చి1 (నినాదం న్యూస్) :** ఉపాధ్యాయ బదిలీలు పారదర్శకంగా చేపట్టేందుకు బదిలీల నియంత్రణ ముసాయిదా చట్టం-2025ను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచామని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. దీనిపై విలువైన అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో వాగ్దానం చేసినట్లుగా ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే వ్యవస్థను రూపొందిస్తున్నామన్నారు. తద్వారా విద్యా ప్రమాణాలను పటిష్ఠం చేయడంపై దృష్టి సారించామని మంత్రి తెలిపారు. సూచనలు, అభిప్రాయాలను మార్చి 7వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు పంపాలన్నారు.

## ప్రజామోదంగా బడ్జెట్ పద్దు: కందుల దుర్గేశ్

**రాజమండ్రి, మార్చి1 (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ ప్రజామోదంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజమండ్రిలో మంత్రి కందుల దుర్గేష్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్ పై ప్రతిపక్షాలు ఏదో విమర్శించాలని తప్ప ఏమీ లేదని పేర్కొన్నారు.. అలాగే, అన్ని రంగాలకు, పథకాలకు బ్జడెట్ లో కేటాయింపులు ఆశోధనకంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. గతంలో పర్యాటక శాఖ మంత్రులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లను దూషించడానికి పని చేశారు అని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఇక, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి నేను కృషి చేస్తున్నాను అని మంత్రి దుర్గేష్ చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక పాలసీ ద్వారా పెట్టుబడులు భారీగా వచ్చే అవకాశం ఉంది.. ఇందు కోసం ప్రాంతాల వారీగా సమ్మిట్ లు పెడుతున్నాం అన్నారు. ఈ నెల నాలుగు, ఐదు, ఆరు తేదీల్లో జర్మనిలో పర్యాటక శాఖ సమ్మిట్ ఉంది.. ఆ మీటింగ్ లో పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

### సి ఎస్ ఆర్ చైతన్య మహిళా మండలి ఆధ్వర్యంలో

# కుట్టు మిషన్‌లు పంపిణీ

**మహేశ్వర మార్చి 01( నినాదం న్యూస్):**
ఒరాకిల్ సి ఎస్ ఆర్ చైతన్య మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా గత సంవత్సరం (ఫైనాన్షియల్ ఇయర్ ) 2023 - 24 లో 550 మందికి, 20 24- 20 25 ఈ సంవత్సరంలో 440, మొత్తం 990 మందికి కుట్టు మిషన్ లు పంపిణీ చేశారు. ఒరాకిల్ దాని కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) చొరవతో ఒరాకిల్ మద్దతుతో చైతన్య మహీలా మండలి (సిఎంఎం), దాని వస్త్ర తయారీ మిషన్ ద్వారా జీవితాలను మారుస్తూనే ఉంది-ఈ కార్యక్రమం ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యాల నుండి మహిళలను శక్తివంతం చేయడానికి రూపొందించబడింది. చొరవ నాలుగు నెలల ఇంటెన్సివ్ కుట్టు శిక్షణ, ఆర్థిక అక్షరాస్యత వర్క్‌షాప్‌లు మరియు ఆర్థిక రుణ సంస్థలతో సంబంధాలను అందిస్తుంది. ఈ శిక్షణ కోర్సు పూర్తి ధృవీకరణ పత్రాలు మరియు కుట్టు యంత్రాల పంపిణీలో ముగుస్తుంది, మహిళలు స్థిరమైన జీవనోపాధిని నిర్మించటానికి వీలు కల్పిస్తుంది. అదనంగా, పోస్ట్-ట్రైనింగ్ ఫాలో-అప్ యొక్క ఒక సంవత్సరం దీర్ఘకాలిక ప్రభావం మరియు స్వావలంబనను నిర్ధారిస్తుంది. మునుపటి మైలురాళ్లను నిర్మించడం, 119 మంది మహిళలు నిన్న 28 ఫిబ్రవరి 2025 న వారి కోర్సు పూర్తి ధృవపత్రాలు మరియు సరికొత్త కుట్టు యంత్రాలను అందుకున్నారు. అంతకుముందు, మెడ్చాల్, రంగా రెడ్డి మరియు హైదరాబాద్ జిల్లాల నుండి 140 మంది మహిళలు డిసెంబర్ 5, 2024 న మద్దతు పొందారు, ఆగష్టు 3, 2024 న ఈ తాజా డిస్ట్రిబ్యూషన్ (2023 (2024) ఒరాకిల్ యొక్క సి ఎస్ ఆర్ మద్దతు. లబ్ధిదారులలో ఎక్కువ మంది




పాఠశాల మరియు కళాశాల డ్రాపౌట్లు, నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు లేదా స్వతంత్ర ఆదాయ వనరు లేని గృహిణులు. ఈ చొరవ జీవితాన్ని మార్చేది-ఇంతకుముందు ఆదాయాలు లేని చాలా మంది మహిళలు ఇప్పుడు రూ. 500 మరియు రూ. 1,000 మధ్య పొందుతారు 2001 లో ప్రారంభమైనప్పటి నుండి, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో మహిళల సాధికారత, విద్య, అవగాహన కార్యక్రమాలు మరియు మానవ వ్యతిరేక అక్రమ రవాణా కార్యక్రమాలకు చైతన్య మహీలా మండలి కట్టుబడి ఉంది. ఈ సంస్థ పిల్లలు, బాలికలు మరియు మహిళలకు పునరుద్ధరణ సేవలను కూడా అందిస్తుంది. కోవిడ్ -19 మహమ్మారి సమయంలో, (సీఎంఎం) అవసరమైన సామాగ్రి మరియు భోజనాన్ని అందించే ప్రయత్నాలను విస్తరించింది, సంపూర్ణ సమాజ అభివృద్ధికి దాని అంకితభావాన్ని పునరుద్ఘాటించింది. కార్యక్రమంలో చైతన్య మహీలా మండలి డైరెక్టర్ జయ సింగ్ థామస్ మహిళల సాధికారత యొక్క శక్తిని నొక్కి చెప్పారు: గత ఆర్థిక సంవత్సరంలోనే (2023-24. 550, మందికి) 2024-2025,440 ఈరోజు మంది మహిళలు ఉచిత కుట్టు యంత్రాలను అందుకున్నారు, స్వయం ఉపాధి మరియు వ్యవస్థాపకతను పెంపొందించారు. ఈ సంస్థ లబ్ధిదారులకు నిరంతర సహాయాన్ని అందించడానికి కట్టుబడి ఉంది, వారికి స్థిరమైన విజయానికి మార్గనిర్దేశం చేస్తుంది. ఈ కార్యక్రమాన్ని మహిళా నాయకులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు, వారు పాల్గొనేవారి స్థితిస్థాపకత మరియు సంకల్పం జరుపుకున్నారు. చైతన్య మహీలా మండలి స్వయం సమృద్ధి వైపు ఈ రూపాంతర ప్రయాణంలో చేరడానికి నిరుపేద నేపథ్యాల నుండి ఎక్కువ మంది మహిళలను ఆహ్వానిస్తుంది. ఈ సంస్థ తన అచంచలమైన మద్దతు కోసం ఒరాకిల్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చికెన్ పై అపోహలు సోషల్ మీడియా సృష్టి

### తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రోటీన్ వచ్చేది చికెన్ గుడ్లు - తినొద్దు అనే ప్రచారం నమ్మొద్దు : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి01,(నినాదం న్యూస్):**
చికెన్ తినకూడదు అనే ప్రచారంలో అపోహలు తొలగించేందుకు ఉప్పల్ నియోజక వర్గం మల్లాపూర్ చికెన్ సెంటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత చికెన్, ఎగ్ మేళా నిర్వహించారు. శనివారం జరిగిన ఈకార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో సృష్టించే అపోహలను నమ్మదు అన్నారు. బాగా ఉడక పెట్టి తింటే ఎలాంటి వైరస్ సోకదు. అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రోటీన్ ఇచ్చేది చికెన్, కోడిగుడ్డు మాత్రమే 70 డిగ్రీల వరకు ఉడక పెడితే ఎలాంటి వైరస్ ఉండదని ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యూహెచ్ ఓ) చెప్పిన విషయం గుర్తు చేశారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు రైస్, రోటి కంటే చికెన్, గుడ్డే ఆరోగ్యానికి మేలు.. చికెన్ తింటే ఎలాంటి హాని లేదు అన్నారు. నేను కూడా చికెన్ తింటున్నాను అని చెప్పారు. మీరందరూ తప్పకుండ తినండి అని.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉస్మాన్ , అల్లాడి కృష్ణ చికెన్ సెంటర్ యాజమాన్యాలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెరిగిన నేరాలు, హింసలు: హరీశ్‌రావు

హైదరాబాద్, : ఏడాది కిందటి వరకు శాంతియుతంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హింస, నేరాలు పెరిగిపోతున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యనాయక్ తండాలో తాజాగా బీఆర్ఎస్ కేడర్‌పై జరిగిన దాడే దీనికి నిదర్శనమని ఆయన చెప్పారు. కాంగ్రెస్ వస్తే మార్పు వస్తుందని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణులను ఉసిగొల్పుతూ నిజంగానే మార్పు తెచ్చారు. కాంగ్రెస్ మార్క్ ఎమర్జెన్సీని ఆ పార్టీ కొల్లాపూర్‌లో అమలు చేయిస్తోంది. సాతాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై దాడి జరిగి ఒక రోజు గడవక ముందే నార్యానాయక్ తండాలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోయారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు గర్హనీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరుల దాడులు పెరిగిపోతున్నా పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రచారం చేసుకునే హక్కు ప్రతిపార్టీకి ఉంటుంది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం ప్రతిపక్షాల కర్తవ్యం. బీఆర్ఎస్ ఈ పనులు చేస్తుంటే కాంగ్రెస్‌కు జీర్ణం కావడం లేదు. తమ వైఫల్యాలు ప్రజలకు తెలిస్తాయని భయపడుతూ దాడులుకు పాల్పడుతున్నది. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ. ఇలాంటి ఎన్నో అణచివేతలను ఎదుర్కొని నిలిచింది. దాడులకు, కేసులకు మా కార్యకర్తలు భయపడరు. బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది. పోలీసులు నిందితులపై కఠిన చర్యలు తీసుకుని తమ కర్తవ్యం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాను అని హరీశ్‌రావు తెలిపారు. .




### నెలరోజులపాటు కాచిగూడ

# నిజామాబాద్ డెమో రైళ్లు రద్దు

**హైదరాబాద్,:**
కాచిగూడ-నిజామాబాద్ మధ్య నడిచే (77601/77602)డెమూ రైళ్లను శనివారం నుంచి మార్చి నెలాఖరు దాకా రద్దు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. కాచిగూడ-నిజామాబాద్ సెక్షన్‌లో ట్రాక్ పునరుద్ధరణ పనులు జరుగుతున్న కారణంగానే ఈ రైళ్లను రద్దు చేసినట్లు సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు. లింగంపల్లి-విజయవాడ మధ్య నడిచే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (ఎంప్లాయీస్ ట్రైన్)కు అదనంగా మరొక ఏసీ చైర్‌కార్‌ను జత చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. శ నివారం విజయవాడ నుంచి లింగంపల్లి వచ్చే (12795) ఎక్స్‌ప్రెసలో, ఆదివారం లింగంపల్లి నుంచి విజయవాడ వెళ్లే (12796) ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులకు అదనపు ఏసీ చైర్‌కార్ 15రోజుల పాటు అందుబాటులో ఉంటుందని సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు.ప్రజాపాలన అంటే గొంతెత్తిన వారిపై దాడి చేయడమా..?బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడుల చేయడం హేయం : కేటీఆర్‌హైదరాబాద్, నినాదం: ప్రజాపాలన అంటే పాలకులు, అధికారుల నిర్లక్ష్యంపై గొంతెత్తి చెప్తే దాడులు చేయడమా అని..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యనాయక్ తండాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ దాడి అత్యంత హేయమైన చర్య అని పేర్కొన్నారు. నిన్న సాతాపూర్‌లో జరిగిన దాడి మరవ ముందే మరోసారి బీఆర్ఎస్ శ్రేణులపై ఇలా దాడి చేసిన ఘటన చూస్తే, కాంగ్రెస్ అరాచకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందని అర్థమవుతోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు వరుస దాడులకు పాల్పడుతున్నా పోలీసులు కేవలం ప్రేక్షక పాత్రకే పరిమితమై అధికార పార్టీకి వత్తాసుపలుకున్నారు అని మండిపడ్డారు. ప్రజాపాలన అంటే పీకల్లోతు కష్టాల్లో ఉన్న ప్రజల గొంతు వినిపించిన వారిపై విచక్షణా రహితంగా దాడిచేయడమేనా..? ఇందిరమ్మ రాజ్యం నాటి ఎమర్జెన్సీ రోజులకు కొల్లాపూర్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న కొల్లాపూర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఫ్యాక్షన్ తరహా దాడులు పెరిగిపోయాయని కేటీఆర్ తెలిపారు. మంత్రి జూపల్లి అండదండలతోనే ఈ విష సంస్కృతి రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇలాంటి దాడులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదు. ఈ అసమర్థ ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన నిలదీస్తూనే ఉంటాం.. ఇప్పటికైనా పోలీసుశాఖ బాధ్యతగా వ్యవహరించి దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు.

# పంజాగుట్ట హోటల్‌లో అగ్నిప్రమాదం

### తక్షణ చర్యలతో తప్పిన ముప్పు

**హైదరాబాద్, :**
పంజాగుట్టలోని షాన్‌బాగ్ హోటల్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం జరిగింది. షాన్‌బాగ్ హోటల్‌లోని ఐదో అంతస్తులో మంటలు ఎగసి పడ్డాయి. కిచెన్‌లోని తందూరి రోటీ బట్టీలోని చిమ్నీలో ఆయిల్ పేరుకు పోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన హోటల్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపు చేసారు. మరోవైపు.. ఈ ప్రమాదంపై అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందించారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి మంటలార్పారు. ఈ అగ్ని ప్రమాదంపై పంజాగుట్ట సీఐ శోభన్ కుమార్ మాట్లాడుతూ.. పంజాగుట్టలోని షాన్ బాగ్ హోటల్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం జరిగిందని చెప్పారు. వంటగదికి అనుసంధానమైన చిమ్నీ నుంచి స్వల్పంగా మంటలు చెలరేగాయని.. అప్రమత్తమై ఎమ్జ్గం, న్సీ సిలిండర్‌తో సిబ్బంది మంటలు ఆర్పేశారని తెలిపారు. అనంతరం.. ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి పరిశీలించామని.. తందూరి రోటీ- చిమ్నీలో నూనె చుక్కలు పేరుకుపోవడంతో స్వల్పంగా మంటలు చెలరేగాయని సీఐ చెప్పారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని.. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శోభన్ కుమార్ తెలిపారు.



# వైభవంగా బ్రహ్మోత్సవాలు 11వ తేదీన ముగియనున్న ఉత్సవాలు

**యాదగిరిగుట్ట, :**
యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మూల వర్యుల అనుమతితో నిజాభిషేకం, విశ్వక్సేనారాధన, జలపూజ, పుట్టమట్టిలో నవధాన్యాలు నాటడంతోపాటు స్వస్తివాచనం వంటి వైదృశ్య కార్యక్రమాలతో శనివారం బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. ఉదయం 10 గంటలకు స్వస్తివాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు విచ్చేసి సర్వలోకాలకు క్షేమాన్ని కలిగించమని వేడుకునే కార్యక్రమం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం జరిపారు. తొలిపూజల్లో ఆలయ ఆనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో భాస్కర్ రావు, ప్రధాన అర్చకులు నల్లన్తీఘల్ లక్ష్మీ నరసింహ చార్యులు, కాండూరి వెనకటాచార్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ఈ నెల 11 వరకు జరుగనున్నాయి. 1 నుంచి 3 వరకు సహస్రావధాని పద్మశ్రీ గరికపాటి నరసింహారావు 'నృసింహ వైభవం' ఆధ్యాత్మిక ప్రవచనం, 9వ తేదీ వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 7న స్వామివారి ఎదుర్కోలు, 8న తిరుకల్యాణం, 11న అష్టోత్తర శతఘటాభిషేకం



నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హో మం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారు రద్దు చేశారు.

# మణిపూర్‌లో దారికొస్తున్న పరిస్థితులు

### 8 నుంచి రవాణాకు అనుమతులు - ఉన్నతస్థాయిలో సమీక్షించిన హోంమంత్రి అమిత్ షా

**మణిపూర్:**
గత రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో అల్లకల్లోలంగా మారిన మణిపుర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా కేంద్రం కృషి చేస్తోంది. ఇప్పుడు అక్కడ రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలోని భద్రతా పరిస్థితులపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి..కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మార్చి 8నుంచి రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ప్రజల రాకపోకలు స్వేచ్ఛాయుతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అడ్డంకులు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. హింసతో రగిలిపోతున్న ఈశాన్య రాష్ట్రంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడంపై అమిత్ షా అధికారులతో చర్చలు జరిపినట్లు సమాచారం. దిల్లీలో నిర్వహించిన ఈ



సమావేశంలో మణిపుర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆర్మీ, పారామిలటరీ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత అక్కడి పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. దాదాపు రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపూర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల సీఎం బీరెన్ సింగ్ రాజీనామా

చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు గవర్నర్ అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఏడు రోజులలో దాదాపు 300 ఆయుధాలను ప్రజలు ప్రభుత్వానికి అప్పగించినట్లు సమాచారం.

# మల్టీప్లెక్స్‌లకు ఊరట : 16ఏళ్లలోపు పిల్లలకు అనుమతి..

### తదుపరి విచారణ 17కు విచారణ

హైదరాబాద్, :
మల్టీప్లెక్స్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. 16 సంవత్సరాలలోపు చిన్నారులను అన్ని షోలకు అనుమతించాలని ఆదేశించింది. జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను న్యాయస్థానం సవరించింది. అయితే ప్రీమియర్, బెనిఫిట్ స్పెషల్ షోలకు మాత్రం పిల్లల అనుమతికి హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఈ నెల17కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది. కాగా.. జనవరి 21న 16 ఏళ్ల లోపు పిల్లలు మల్టీప్లెక్స్ థియేటర్‌కు వెళ్లే విషయంపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సమయాబావం లేకపోవడంతో పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారించిన హైకోర్టు పలు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు 16 సంవత్సరాల లోపు చిన్నారులు వెళ్లకూడదు అని ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై అన్ని వర్గాల అభిప్రాయాలను సేకరించాలని హైకోర్టు ధర్మాసనం కోరింది. అయితే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై మల్టీప్లెక్స్ యాజమాన్యం పోరాడుతోంది. బెనిఫిట్ షో, స్పెషల్ షోలకు అనుమతులు ఇవ్వకపోయినప్పటికీ తాజాగా 16 ఏళ్లలోపు చిన్నారులను అనుమతించే విషయంలో ఉత్తర్వులను హైకోర్టు సవరణ చేసింది. 16 ఏళ్ల చిన్నారులు థియేటర్‌లోకి వెళ్లే విషయంలో నిబంధనలు విధిస్తే.. సినిమా వసూళ్లపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ఫ్యామిలీ ఆడియన్స్ సినిమాకు వెళ్లే సమయంలో కుటుంబం మొత్తం వెళ్తుంటారు. ఈ క్రమంలో నిబంధనలు ఉంటే ఫ్యామిలీ వెళ్లే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో ఇతర వర్గాల అభిప్రాయాల సే కరించి కోర్టుకు సమర్పించడంతో న్యాయస్థానం జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. అలాగే స్పెషల్ షోలు, బెనిఫిట్ షోలకు ఎట్టిపరిస్థితిల్లో పర్మిషన్ ఇవ్వబోమని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే తేల్చిచెప్పిన విషయం తెలిసిందే. ఇదే అంశాన్ని కూడా హైకోర్టు ప్రస్తావిస్తూ తదుపరి విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది.



# విమానం లొల్లి.. బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

- బీజేపీ, కాంగ్రెస్ పోటా పోటీ ప్రదర్శనలు..
- ఏయిర్ పోర్ట్ స్థలం వద్ద టెన్షన్ వాతావరణం
- మామూనూరులో డిష్యుం.. డిష్యుం..
- అప్రమత్తమైన పోలీసులు..
- ఎలక్షన్ కోడ్ నిబంధనలు బేఖాతర్..?



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** మామునూర్ లో విమానం లొల్లి మొదలైంది. ప్రతి సందర్భం వాడుకోవాల్సిన అవసరమే అన్నట్లుగా మారింది ప్రధాన పార్టీల వ్యవహారం. గొప్పతనం మాదంటే మాదని పోటాపోటీగా దిగడం., ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకోవడం సర్వసాధారణమైంది. సాధించిన విషయం సంతోషమే గానీ, సొంత డబ్బాలకు పోయి ఉన్న పరువును పోగొట్టుకుంటున్న తీరే బాధాకరం. మొన్నటి దాకా కాజీపేట కోచ్ ముచ్చట.., ఇప్పుడు ఎయిర్ పోర్ట్ ఇష్యూలపై ప్రధాన పార్టీలు బాహాబాహీకి దిగుతున్న తీరు మరోమారు చర్చనీయాంశం అయ్యింది. శుక్రవారం ప్రకటన వెలువడింది మొదలు ఇక రెండు పార్టీల్లో లొల్లి మొదలైంది. శనివారం మామునూర్ ఎయిర్ పోర్ట్ ప్రధాన ద్వారం ఎదుట అటు కమలం., ఇటు హస్తం ఉత్సవ ప్రదర్శనకు దిగడంతో ఉద్రిక పరిస్థితి ఏర్పడింది. మా క్రెడిట్ మీరెలా కొల్లగొడతారని వీళ్లంటే., మా మార్కులను మీరెలా లాక్కెళ్తారని వాళ్ళు ఎదురుతిరగడం హాట్ టాపిక్ అయ్యింది. ఓ వైపు ఎన్నికల కోడ్ ఉన్నదనే విషయాన్ని కూడా పట్టించుకోకుండా విమానప్రదర్శనకు వెళ్లిన వాళ్ల అతి చూసిన పోలీసులు వెంటనే అప్రమత్తం కావడంతో కాస్త చల్లబడినట్టు అయింది.

**- ఘనత మాదంటే మాదని లొల్లి....**

వరంగల్ లో విమానం లొల్లి మొదలైంది. రెక్కలు తొడిగిన ఘనత తమదంటే తమదని అటు హస్తం., ఇటు కమలం మొత్తుకుంటున్నాయి. మూడున్నర దశాబ్దాలుగా మూలకుపడిన ఇష్యూ కేంద్ర మంత్రి ప్రకటనతో వెలుగులోకి రావడంతో రాజకీయం షురూవైంది. విమానాశ్రయాన్ని పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తేవడానికి ప్రణాళికలు కదలడంతో శుక్రవారం సంబురాలు అంబరాన్నంటాయి. ఈ క్రమంలోనే శనివారం అటు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ., ఇటు రాష్ట్రంలో పవర్ లో ఉన్న కాంగ్రెస్ పోటాపోటీగా వేడుకలకు సన్నాహాలు మొదలుపెట్టాయి. మామునూరు ఎయిర్ పోర్ట్ పరిసరాల వేదికగా సంబురాలకు తరలివెళ్లాయి. ఇంచుమించు ఒకే సమయంలో రెండు పార్టీల శ్రేణులు ఎదురెదురుపడడంతో జగడం మొదలైంది. తమ ఘనతను మీరెలా హస్తగతం చేసుకుంటారని కమలం శ్రేణులు నిలదీయగా., ఇన్నాళ్లుగా పట్టించుకోని గొప్పోళ్లు తమ సీఎం చొరవతోనే ఫైళ్లను కదిలించారని వీళ్లు గట్టిగానే బదులిచ్చారు. బహాబహీగా మాటలకు దిగడం., ఒకరి ఉత్సవ ఏర్పాట్లను మరొకరు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

**- కోడ్ గోవిందా..**

ఉమ్మడి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఫిబ్రవరి 27వ తేదీన ముగిసిన విషయం తెలిసిందే. ఈ నెల 3వ తేదీన ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి వరకు కోడ్ అమలులో ఉంటుందనే ముచ్చటనే మరచిన ఇరు పార్టీల నేతలు ప్రదర్శనలు., వేడుకల నిర్వహణకు పిలుపునివ్వడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. రెండు జాతీయ పార్టీల నాయకులు తమ అనుచరులతో మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణ సందర్భాన్ని పురస్కరించుకుని ఏ మాత్రం ఆలోచన లేకుండా ఎయిర్ పోర్ట్ ప్రధాన ద్వారం ఎదుట సెలబ్రేషన్స్ చేయడానికి వెళ్లిన తీరుపై మండిపడుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నకల కోడ్ ఇంకా ముగియకముందే ఇలాంటిచట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దిగడం ఏ మాత్రం భరించలేనిదని, పోలీసులు ఈ విషయమై సరైన రీతిలో స్పందించి చట్టపరమైన చర్యలకు పూనుకోవాలని నగరవాసులతో పాటు సామాన్యులు., స్థానికులు కోరుతున్నారు.

## అధిక రుసుం తీసుకుంటే చర్యలు తప్పవు

**- తహశీల్దార్ శ్రీనివాసులు**



**జయశంకర్ భూపాలపల్లి మార్చి 01 (నినాదం న్యూస్):** మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు నిర్దేశించిన రుసుం కంటే అదనంగా తీసుకుం టే చర్యలు తీసుకుంటామని భూ పాలపల్లి తహసీల్దార్ శ్రీనివా సులు, ఈడీఎం శ్రీకాంత్ తెలిపా రు. శనివారం భూపాలపల్లి మం డల కేంద్రంలోని మీ సేవా కేంద్రాలను వారు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యం అని తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని నిర్వాహకులను వారు ఆదేశించారు.

## పంట నష్టంపై క్షేత్రస్థాయి పరిశీలన



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ములుగు జిల్లాలోని వాజేడు, కన్నాయిగూడెం, వెంకటాపురం మండలాల్లో మొక్కజొన్న విత్తన ఉత్పత్తికి సంబంధించిన పంట నష్టంపై అధికారులు క్షేత్రస్థాయిపరిశీలన చేపట్టారు. సింజంట హైటెక్, బయార్ కంపెనీలకు సంబంధించిన మొక్కజొన్న విత్తన ఉత్పత్తిలో నష్టపోయిన రైతుల పంటలను క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మూడు మండలాల్లో ఏడు టీమ్స్ ఏర్పాటు చేసి రైతు వారి వివరాలు సేకరిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతానికి 414 మంది రైతులకు సంబంధించి 838 ఎకరాలు వరకు మొక్కజొన్న విత్తన ఉత్పత్తి సంబంధించి నష్టపోయినట్టుగా గుర్తించడం జరిగిందని, క్షేత్ర పరిశీలన సోమవారం వరకు కూడా కొనసాగుతుందన్నారు. ఎవరైనా మిగిలిన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారికి వారి వివరాలు అందించాలని, మార్చి 05 వరకు పూర్తిస్థాయిలో క్షేత్ర పరిశీలన చేసి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** గోవిందరావుపేట మండలం చంద్రు తండా గ్రామంలో బానోత్ ఇక్కమ్మ ఇల్లు కాలిపోగా ఆమె కుటుంబాన్ని మాజీ జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి పరామర్శించారు. ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగి సర్వం కోల్పోయిన ఆ కుటుంబానికి ఆమె ధైర్యం చెప్పిఅన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఇక్కమ్మ కుటుంబానికి వంట సామగ్రితో పాటు బియ్యం, దుప్పట్లు, ఆర్థిక సాయం అందించారు. అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన బానోత్ ఇక్కమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ లక్ష్మీనరసింహ, మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి ఇరుప విజయ, పుర్రి స్వరూప, తాటి శ్రీనివాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## హత్య కేసులో ఏ 9 నిందితుడి అరెస్ట్...

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** గత వారం రోజుల క్రితం భూపాలపల్లి పట్టణంలో జరిగిన రాజలింగమూర్తి హత్య కేసులో ఏ9గా నమోదైన పుల్ల నరేష్ ను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు సీఐ నరేష్‌కుమార్ తెలిపారు. గత నెల 19న జరిగిన నాగవెల్లి రాజలింగమూర్తి హత్య కేసులో నిందితుడిగా ఉన్న పుల్ల నరేష్ ను అరెస్టు చేసి రిమాండ్ కి పంపినట్లు తెలిపారు. అలాగే మిగిలిన నిందితులను కూడా అతి త్వరలో పట్టుకొని రిమాండ్ కి తరలిస్తామని సీఐ తెలిపారు.

## చికిత్స పొందుతూ విద్యార్థి మృతి



**ఎలక తుర్తి, (నినాదం న్యూస్):** మండలంలోని దామెర గ్రామానికి చెందిన చుంచు ఆలేఖ్య పురుగుల మందు తాగి ఎంజీఎం లో చికిత్స పొందుతూ మృతి చెందింది. అలేఖ్య బీఎస్సీ నర్సింగ్ చదువుకుంటుంది. బంధువుల అబ్బాయితో వివాహం కుదిరింది. తండ్రి రమేష్ ఆర్థిక పరిస్థితులు బాగా లేక వివాహం వాయిదా పడింది. దీంతో మనస్థాపము చెందిన అలేఖ్య గత నెల 27వ తేదీన పురుగుల మందు తాగింది. ఆమెను వరంగల్ ఎంజి ము ఆస్పత్రిలో చికిత్స చేయిస్తుండగా, పరిస్థితి విషమించి శనివారం సాయంత్రం చనిపోయింది. ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రతి పంటకు నీరు అందించడమే ప్రభుత్వం లక్ష్యం...

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్**



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** జిల్లాలో సాగు చేస్తున్న ప్రతి పంటకు సాగునీరు అందించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ అన్నారు. ములుగు మండలం పత్తిపల్లి గ్రామ ఏదర్ల చెరువు ఆయకట్టు రైతులకు, రంగాయ చెరువు ఆయకట్టు రైతులకు యాసింగి పంట పండించడానికి నీరు సరిపోవడం లేదని ఇటీవలే రాష్ట్ర మంత్రి సీతక్కకు రైతులు విన్నవించిన విషయం తెలిసిందే. అయితే ఈ క్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఇరిగేషన్ అధికారులను స్థానిక తహశీల్దార్‌తో మాట్లాడి ఆయా చెరువు ఆయకట్టు రైతులకు సాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యాసింగి పంట సాగు చేసిన ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని, ఈ క్రమంలో ఆయకట్టు ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించడం జరుగుతుందని ఆయన చెప్పారు. మంత్రి ఆదేశాల మేరకు తాము ఇక్కడకు వచ్చి పరిశీలన చేశామని, రైతులు సాగు చేసిన పంటకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

## ఈ ఫైలింగ్ విధానంతో అనేక ప్రయోజనాలు

- ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణబాబు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** డిజిటలైజేషన్ యుగంలో ఈ ఫైలింగ్ విధానంతో అనేక ప్రయోజనాలు ఉంటాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి.నారాయణబాబు తెలిపారు. శనివారం నేటి డిజిటల్ యుగంలో ఆన్లైన్ లో కేసులను ఎలా ఫైల్ చేయాలి, ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాల పట్ల ఎలా జాగ్రత్త వహించాలనే అంశాలపై జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డిజిటల్ లిటరసీ అనేది చాల ముఖ్యమని, కేసుల ఈ ఫైలింగ్ విధానం తెలిస్తే దేశ వ్యాప్తంగా ఎక్కడైన కేసులను వేసుకునే వీలుంటుందని తెలిపారు. విలువైన సమయం, డబ్బులు పొదుపు అవుతాయని, ప్రయాణ భారం తగ్గుతుందని అన్నారు. ఈనాడు ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలు ఎక్కువయ్యాయని వాటి పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, సోషల్ మీడియా, ఏ టి ఎం ల ద్వారా పెద్ద ఎత్తున ఆర్థిక నేరాలు జరుగుతున్నాయని, వాటి విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్ లు పి. సాయి చరణ్, కే. రాకేష్, ఐసిఐసిఐ బ్యాంకు ప్రతినిధులు అనిల్, శ్రీకాంత్ లు పిపిటి ప్రెసెంటేషన్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్ , ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ , పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్ , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్ , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ అక్షయ, అసిస్టెంట్ చీఫ్ లీగల్ ఎయిడ్ జి. ప్రియాంక, జి.పి. ఇందరపు శివకుమార్ , న్యాయవాదులు ఆనంద రావు , రవీందర్ , రజినీకాంత్ , కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి రూ.721 కోట్ల నిధులతో ప్రారంభించే పనుల్లో కేంద్రం వాటా

- ఉద్దెర గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి ఆచరణలో పూర్తిగా వైఫల్యం
- బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ
- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్



**వనపర్తి ప్రతినిధి మార్చి1(నినాదం న్యూస్)** వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం ముఖ్యమంత్రి ప్రారంభించే 721 కోట్ల నిధుల పనుల్లో కేంద్రం వాటా కూడా ఉందని,ఉద్దెర గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి ఆచరణలో పూర్తిగా వైఫల్యం చెందారని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ విమర్శించారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి బిజెపిపై చేసిన విమర్శలకు వారు స్పందించారు. ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన బీజేపీ నేడు 243 లోక్ సభ, 97 రాజ్యసభ సభ్యులు, 20 రాష్ట్రాలలో బిజెపి అధికారం లో ఉందని, మీరు కేవలం 3 రాష్ట్రాలకే పరిమితం అయ్యారని దుయ్య బట్టారు. శిలాఫలకాలు కాదు..ఎంత సమయంలో పూర్తి చేస్తారో సభా ముఖంగా నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల విస్తరణ, రోడ్ల విస్తరణలో నష్టపోయిన భాదితులకు పరిహారం, డబుల్ బెడ్రూం కాలనీల్లో కనీస సదుపాయాలు కల్పించి మంచినీటి ఎద్దడిపై దృష్టి పెట్టాలని వారు హితవు పలికారు.అధికారం కోసం అడ్డగోలు హామీలిచ్చి రాష్ట్ర ఖజానాను దివాలా తీయించారని, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సహకారం లేకపోతే ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టలేదని విమర్శించారు. తెలంగాణలో బిజెపి కలలో కూడా అధికారంలోకి రాదని ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి బీజేపీ పార్టీ పైన చేసిన విమర్శలకు అర్థం లేదని, రెండు సీట్లతో ప్రారంభమైన బీజేపీ నేడు 20 రాష్ట్రాలలో అధికారంలో ఉందని, గత పార్లమెంటు ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ధీటుగా 8 మంది పార్లమెంటు సభ్యులు గెలిచారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరిలో కూడా బిజెపి గెలిచిందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ కు వచ్చిన మెజారిటీని బిజెపి పార్టీ తుడిచిపెట్టి 63 వేలకు పైగా ఓట్లు సాధించిందని అన్నారు. తాజాగా జరిగిన శాసనమండలి ఎన్నికల్లో 3 సీట్లు బిజెపి గెలుస్తుందని, బిజెపి ఎక్కడుందని ప్రశ్నించిన చిన్నారెడ్డికి భవిష్యత్తులో బిజెపి ఎక్కడుందో తెలుస్తుందని ఎద్దేవా చేశారు. వనపర్తి నియోజకవర్గంలో ఆదివారం ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేసే పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిజెపి వెంటాడుతుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భారీ నిధులతో కాంగ్రెస్ చేస్తున్న హంగామా ప్రజలు గమనిస్తున్నారని, వనపర్తి నియోజకవర్గంలో, వనపర్తి జిల్లా కేంద్రంలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల విస్తరణను పూర్తి చేసి డివైడర్లను ఏర్పాటు చేయాలని కోరారు.

## వనపర్తి నియోజకవర్గానికి కాశీంనగర్ ఎత్తిపోతల పథకం మంజూరు

- 6 గ్రామాలు,13 గిరిజన తాండాలకు 4 వేల ఎకరాలకు సాగు నీరు
- సీఎం రేవంత్, ఇరిగేషన్ మంత్రి ఉత్తం కుమార్‌కు ధన్యావాదాలు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మార్చి1(నినాదం న్యూస్)** వనపర్తి నియోజకవర్గానికి కాసింనగర్ ఎత్తిపోతల పథకం మంజూరు అయిందని, దీనివల్ల నియోజకవర్గంలోని ఆరు గ్రామాలు, 13 గిరిజన తాండాల్లోని దాదాపు 4వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి చెప్పారు. కాశీంనగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ఈ మేరకు శనివారం ప్రభుత్వం మెమో నంబర్ 1712/ ప్రాజెక్ట్స్ - 2025, 1-3-2025 ద్వారా జారీ చేసిందని జిల్లెల చిన్నారెడ్డి తెలిపారు.ఆదివారం సర్వే పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని చిన్నారెడ్డి వివరించారు.ఈ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద కాశీంనగర్, జయన్న తిరుమలాపురం, మున్ననూరు, అప్పాయిపల్లి, దత్తయిపల్లి, అంజనగిరి గ్రామాలతోపాటు మరో 13 గిరిజన తాండాలకు నాలుగు వేల ఎకరాలకు సాగు నీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు.కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ సహా ఇతర ప్రతిపాదిత నీటి వనరులకు ఈ ప్రాంతం ఎత్తుగా ఉండటం వల్ల కాశీం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా చివరి ఆయకట్టుకు సాగు నీరు రాక ఇబ్బందులు పడుతున్న రైతులకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పిందని చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కాశీంనగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం వనపర్తిలో జరుగనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని చిన్నారెడ్డి కోరారు

## స్వర్ణ కారుల సమస్యల పరిష్కారానికి కృషి

**చింతపల్లి, మార్చి 1(నినాదం న్యూస్)** స్వర్ణ కారుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే తన లక్ష్యమని పెద్దవూర మండల స్వర్ణకార సంఘ అధ్యక్షుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు అనుముల కిషన్ అన్నారు. నల్గొండ పట్టణంలో శనివారం ఆయన కార్యవర్గ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మాట్లాడారు. నిరంతరం స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట పెద్దవూర మండల స్వర్ణకారులు ,తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ ఉద్యమాల ద్వారనే సాధ్యం

**-డాక్టర్ సిహెచ్ భద్ర పిలుపు**



**హైదరాబాద్ మార్చి1(నినాదం న్యూస్ ) :** పర్యావరణ పరిరక్షణ మహా ఉద్యమాల ద్వారా మాత్రమే సాధ్యమని ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర అన్నారు. ప్రపంచ పర్యావరణ సంస్థ సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ అధ్యక్షతన హైదరాబాదులోని బోరబండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పర్యావరణ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర మాట్లాడుతూ కాలుష్యం నుంచి మానవ సమాజం ఇప్పటికైనా కళ్లు తెరవాలి ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు దేశానికి సేవ చేయాలన్న దైవానికి దగ్గర అవ్వాలన్న పర్యావరణ పరిరక్షణతోనే సాధ్యమవుతుందన్నారు.ముఖ్యంగా విద్యార్థులు ప్రతిరోజు ఉదయం లేచిన దగ్గర నుంచి ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉండాలని మనం తినే ఆహార పదార్థాలను ప్లాస్టిక్ డబ్బాలలో తీసుకొచ్చుకోవద్దని ప్లాస్టిక్ వాటర్ బాటిల్ లో నీళ్లు తాగొద్దని దాని మూలంగా అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. రోజు దేశంలో సగటున 26 వేల నుంచి 30 వేల వరకు జనాలు చనిపోతా ఉన్నారు.ప్రపంచంలో యుద్ధాల మూలంగా చనిపోయిన జనాభా కన్నా కాలుష్యం మూలంగా చనిపోతున్న జనాభానే ఎక్కువ అని మనకి అనేక నివేదికలు చెబుతున్నాయి. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న మన దేశంలో పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజలలో సరైన అవగాహన లేకపోవడం ప్రభుత్వాలకు రాజకీయ నాయకులకు పర్యావరణం పట్ల పూర్తిగా బాధ్యత లేకపోవడం ప్రకృతిని ప్రకృతి సంపదని అమ్మిన వాళ్లు దోచుకునే వాళ్ళు మాత్రమే నేడు రాజకీయాల్లో ఉండడం మూలంగా ప్రజల జీవితాలు చిందర బంధం అవుతున్నాయన్నారు. అందరికీ ఉచితంగా ఇవ్వవలసిన స్వచ్ఛమైన నీరు నేడు ప్లాస్టిక్ డబ్బాలలో డబ్బులు ఇచ్చి కొనుక్కొని రోగాలు కొనితెచ్చుకుంటున్నాం. ఢిల్లీ ముంబై హైదరాబాద్ లాంటి మహానగరాలు నేడు స్వచ్ఛమైన గాలి దొరకగా అనేక రకాల శారీరక మానసిక రోగాలకు ప్రజలకు గురవుతున్నారు. వారు సంపాదిస్తున్న సంపాదనలో 50 శాతం సంపాదన హాస్పిటల్ కి ఖర్చు చేయాల్సిన దయనీయమైన స్థితిలో నేడు మానవ సమాజం ఉందన్నారు. అనేక రకాల క్రిమిసంహారాలు వాడడం మూలంగా ఆహార పదార్థాలు పూర్తిగావిశతుల్యమైపోతున్నాయి.చివరికి మంచి ఆహారం తినకపోవడం మూలంగా స్వచ్ఛమైన ఆలోచనలు కూడా రాక మనుషులు రోజు మందులతో జీవించాల్సిన దౌర్భాగ్యం దాపురించింది. వీటి నుంచి విద్యార్థులు మహా ఉద్యమాన్ని నిర్మించాలి అని పిలుపునిచ్చారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ప్రపంచ పర్యావరణ కార్యవర్గ సభ్యులు టాక్స్ ఫైలింగ్ ఇండియా కంపెనీ సీఈవో శ్రీనివాస్ చెల్లూరి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థ ఆవిర్భావం నుంచి ఈ రోజు వరకు కూడా లక్షలాది మంది విద్యార్థులను ఉపాధ్యాయులను సేవ్ నేచర్ సేవ్ అవర్ ఫీచర్ పేరు మీద ప్లాస్టిక్ వాడొద్దు. గుడ్డ సంచులేముద్దు అన్న నినాదంతో ప్లాస్టిక్ దాని అనర్థాల మీద వందలాది అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ,డాక్టర్ ఏ జోశ్నారావు మాట్లాడుతూ విద్యార్థులందరూ తల్లిదండ్రులను ఉపాధ్యాయులను పర్యావరణ పరిరక్షణను అత్యంత ప్రాధాన్యమైన అంశంగా స్వీకరించాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**చింతపల్లి, మార్చి1( నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాదేపల్లి పులి రాజు, ఉపాధ్యాయులు పాల్వాయి ముత్యాలు, ధనుష్, జయ, రజియా, లత, మమత, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ వడ్లకొండ పాపయ్య మృతికి శ్రద్ధాంజలి

**చింతపల్లి, మార్చి1(నినాదం న్యూస్) :** మండలంలోని ఉప్పరపల్లి గ్రామ సిపిఐ సీనియర్ నాయకులు వడ్లకొండ పాపయ్య మృతి పార్టీకి తీరనిలోటని సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, మాజీ శాసనసభ్యులు ఉజ్జిని యాదగిరిరావు, సీనియర్ నాయకులు ఉజ్జని బాబురావు, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరినాథరావు, సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, మండల సహాయ కార్యదర్శి అంజల్ రావు, లు అన్నారు.

# అట్రాసిటీ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య




**రంగారెడ్డి, మార్చ్1 (నినాదం న్యూస్) :** రంగారెడ్డి జిల్లాలో అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్.సి.,ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా యంత్రాంగానికి సూచించారు. శనివారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, డిసిపిలు శ్రీనివాస్, సునీతల ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్.సి.,ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్.సి.,ఎస్.టి అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో ల్యాండ్ మరియు అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్.సి.,ఎస్.టి అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను నెల రోజుల్లో పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసే గ్రామాభివృద్ధి కమిటీలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ వెంకటయ్య కలెక్టర్, సీ.పీలకు సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని సూచించారు. అధికారులు ఎస్.సి.,ఎస్.టి గురుకుల పాఠశాలలను వసతి గృహాలను తరచు తనిఖీలు చేయాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెరుగైన విద్యను అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్.సి.,ఎస్.టిలకు వేధింపులకు గురిచేసే అధికారులపై కఠిన చర్యలు కమిషన్ తరపున తీసుకున్నట్టు తెలిపారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్.సి.,ఎస్.టిలకు సంబంధించిన అన్ని రకాల కేసులను మార్చి నెలాఖరులోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ప్రతి నెల రోజులకు ఒకసారి ఎస్.సి.,ఎస్.టి సమస్యలపై అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీలకు, ఎస్సీ కమిషన్ చైర్మన్ సూచించారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ భూమి సమస్యలపై ఆర్డీవోలతో ఎంక్వయిరీ చేయించి ఎస్.సి.,ఎస్.టి లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్.సి.,ఎస్.టిల సంక్షేమం కోసం జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలు వసతి గృహాల సమస్యల కోసం పరిష్కారం కోసం చేపట్టిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, ఎస్.సి.,ఎస్.టి కమిషన్ చైర్మన్ కు వివరించారు. జిల్లాలో ఉన్న సమస్యలు 31 మార్చి లోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, రేణిగుంట ప్రవీణ్, నీలాదేవి, జిల్లా శంకర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామరావ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామావేశ్వరి దేవి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా నదిలో పడి ఇరువురు మృతి



**కొల్చారం, మార్చి1 (నినాదం న్యూస్) :** కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామ శివారు పరిధిలోని ఏడుపాయల మంజీరా నదిలో హైదరాబాద్ ఇందిరానగర్ కాలనీకి చెందిన మరియు ఆసిఫ్ నగర్ హైదరాబాద్ కు చెందిన నిన్నేకర్ కృష్ణ తండ్రి గోపాల్ మిల్కీకర్ శ్యాం కుమార్ తండ్రి రాజు వారి కుటుంబ సభ్యులు మూడు రోజుల క్రితం ఏడుపాయల జాతరకు వచ్చినారు తమ కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి ఏడుపాయల ఆలయ సమీపంలోని పోతన జెద్పల్లి శివారులోని మంజీర నది రెండవ బ్రిడ్జ్ వద్ద ఎడమవైపు నాగల మంజీరా నది నందు స్నానానికి వెళ్లి చేస్తుండగా మృతులు ఆగు కృష్ణ 18 సంవత్సరాలు శ్యామ్ కుమార్ 21 సంవత్సరాలు నదిలో ఈత కొట్టుచుండగా దమ్ము సరిగా ఆడకుండా ప్రమాదవశత్తు నీటిలో మునిగిపోయి చనిపోయారు. అక్కడే ఉన్న మృతులకు కృష్ణ అన్న అంబదాస్ గారు నీటిలోకి వెళ్లి కాపాడే ప్రయత్నం చేసిన అప్పటికే మునిగిపోయినారు. వెంటనే పక్కనే ఉన్న గజ ఈతగాల్ల తో ఇట్టి విషయం తెలుపగా బేస్త కాశీరాం మరియు బెస్త శాలయ్య గార్లు వెంటనే నీటిలోకి వెళ్లి గాలించి మృతులను ఒడ్డుకు తీసుకొని వచ్చి చూడగా అప్పటికే ఇద్దరు మరణించినట్లు సమాచారం. ఫిర్యాది నిన్నేకర్ గోపాల్ గారు ఫిర్యాదు ఇవ్వగా ఎస్సై గౌడ్స్ గారు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి

- కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, మార్చి1 (నినాదం న్యూస్) :** మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తున్నానని కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ అన్నారు. శనివారం వెంకన్న కాలనీ. స్రవంతి కాలనీ. గణేష్ నగర్. ఏకలవ్య కాలనీలలో అధికా రులతో కలిసి కార్పొరేటర్ పాదయాత్ర నిర్వహించి కాలనీవాసులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంకన్న కాలనీ. స్రవంతి కాలనీలలో మురికి కాల్వల నిర్వహణకు కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో త్వరలో మురికి కాల్వల నిర్వహణ చెప్పటం జరుగుతుందని ఆయన అన్నారు. నాయకులు బెబ్బులి సురేందర్ రెడ్డి, శ్రీశైలం, వెంకటేష్, కాలనీవాసులు సందీప్ రెడ్డి, ఎల్లారెడ్డి, రవీందర్, ప్రభాకర్, కొండల్ రెడ్డి, సుధాకర్, మల్లారెడ్డి, శ్రీనివాస్, మదన్ పాల్గొన్నారు.

## కరాటే ఛాంపియన్షిప్ అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు అందుకున్న నారాయణ విద్యార్థులు



**అల్వాల్, మార్చి1 (నినాదం న్యూస్) :** ఇంటర్నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ 2025 సంవత్సరం గాను సరూర్ నగర్ ఇండో స్టేడియం హైదరాబాద్ లో జరిగిన కరాట పోటీలలో నారాయణ విద్యార్థులను ప్రతిభను చాటారు. 20 మందిలో 11 మంది గోల్డ్ మోడల్స్. 5 సిల్వర్, 4 బ్రౌ0జ్. మోడల్స్ లను ప్రముఖ సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా విద్యార్థులు మోడల్స్ అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమా, హై స్కూల్ అకడమిక్ డీన్ శైలజ, కరాటే మాస్టర్ అఖిల్, ఏవో మల్లికార్జున్, పాల్గొన్నారు.

## దూది వస్త్రాలతో శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి



**అల్వాల్, మార్చి1 (నినాదం న్యూస్) :** ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరఆలయంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారికి శనివారం దూది వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ గావించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు. దూది వస్త్రాల అలంకరణ లో శ్రీవారు ముత్యాలు, పగడాలు ధరించినట్టు గా అద్భుతంగా దర్శనమిచ్చారని భక్తులు కొనియాడారు. ప్రతి శనివారం నిర్వహించే అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం అన్న ప్రసాద్ వితరణ గావించమని ఆలయ ఈఓ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు, కొండపాక వేణుగోపాల చార్యులు, క్లర్క్ సంఘ సుధాకర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**చేవెళ్ల మార్చి 01(నినాదం న్యూస్) :** దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి 37వ వర్ధంతినీ పురస్కరించుకొని చేవెళ్ల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్నం రాజేందర్ రెడ్డి ఆశయాలను కొనసాగి స్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దల ప్రభాకర్ వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంత గూటికి మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్



**చేవెళ్ల మార్చి1 (నినాదం న్యూస్) :** చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బిసొల్ల శ్రీధర్ శనివారం తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ లకు పార్టీ కలువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ స్పీకర్ మధుసూదన చారి, మాజీ హెూం మంత్రి మహమూద్ అలీ, మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, నాయకులు ,రాము, కిట్టు, రాకేష్ ,ప్రవీణ్ ,చిన్న ,శ్రీకాంత్ ,వంశీ, రఘు, మండల, మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తు పరిశీలన క్రమబద్దీకరణ

- మార్చి 31 లోపు రుసుము చెల్లించే వారికి 25శాతం రాయితీ




**మేడ్చల్ మల్కాజిగిరి, మార్చి1 (నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లాలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులు చేసుకున్న వారు మార్చి 31 లోగా క్రమబద్దీకరణ రుసుము చెల్లించినట్లయితే 25 శాతం రాయితీ వస్తుందని కలెక్టర్ తెలిపారు. దీనిపై దృష్టి సారించాలని మున్సిపల్ కమీషనర్లను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం ఆదేశించారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టరు గౌతం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎల్ఆర్ఎస్ కై దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు సమర్పించిన పత్రాలను పరిశీలించి క్రమబద్దీకరణకు అర్హమైన దరఖాస్తులను పరిశీలించి, వారికి సంబంధిత అధికారులు స్వయంగా ఫోన్ ద్వారా ఈ నెల 30లోగా క్రమబద్దీకరణ రుసుము చెల్లించినట్లయితే ప్రభుత్వం 25 శాతం రాయితీ అందిస్తుందని దరఖాస్తుదారులకు తెలపాలని ఆ దిశగా జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు అందరు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటి వారిగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను కలెక్టరు ఆదేశించారు. ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి త్వరితగతిన దరఖాస్తుల పరిశీలనను చేపట్టి అర్హమైన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టరు సూచించారు. ఈ క్రమంలో ప్రతిరోజు క్రమబద్దికరణ దరఖాస్తుల పై పురోగతిని మెసెజ్ ద్వారా పంపాలని, అదే విధంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు కారణాలు తెలపాలని సూచించారు. దరఖాస్తుదారులు క్రమబద్దీకరణ రుసుము చెల్లించేందుకు ఆన్ లైన్ ద్వారా లేదా వార్డు కార్యాలయాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల వద్ద చెల్లించే విధంగా వారికి మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అంతకు ముందుగా కలెక్టరు మాట్లాడుతూ రానున్న వేసవిలో నీటి ఎద్దడి లేకుండా జిల్లాలో ఉన్న బోర్లను మరమ్మత్తులు చేయించాలని, అవసరమైన చోట వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మైనారిటీ హక్కుల పోరాట సమితి కమిటీల ఏకగ్రీవ ఎన్నిక



**కొడంగల్, మార్చి1 (నినాదం న్యూస్) :** కొడంగల్ పట్టణంలోని ఉర్దూ ఘర్ ఫంక్షన్ హాల్ లో శనివారం రోజు (టీఎంహెచ్పిఎస్.) తెలంగాణ రాష్ట్ర మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వాహబ్ ఆధ్వర్యంలో నియోజికవర్గం మరియు మండలం టౌన్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ వసీమ్,తో పాటు కొడంగల్ నియోజకవర్గ మైనార్టీ నాయకులు డాక్టర్ నవాజ్, మహమ్మద్ పాయుమ్,హాజరై నూతనంగా పలు కమిటీలను ఎన్నుకున్నారు. ఈసందర్భంగాకొత్తగా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులుగా కింది విదంగా ఎన్నుకున్నారు. ఎఫ్ఎస్ సలాం, కొడంగల్ నియోజకవర్గ కన్వీనర్‌గా, మహమ్మద్ సిరాజ్,కొడంగల్ నియోజకవర్గ కో కన్వీనర్లుగా మొహమ్మద్ రఫిక్,మొహమ్మద్ నజీర్, కొడంగల్ టౌన్ కన్వీనర్, అబ్దుల్ రావుఫ్ కో కన్వీనర్, కొడంగల్ టౌన్,అలాగే మొహమ్మద్ హకీమ్ కొడంగల్ మండల కన్వీనర్, మహిముద్, మండల కో కన్వీనర్ అలాగే దౌల్తాబాద్ మండలం కన్వీనర్ గా అయూబ్, కోకన్వీనర్,గా డాక్టర్ రఫీ, కోస్గి మండల కన్వీనర్ గా మహమ్మద్ సిరాజ్, కో కన్వీనర్లుగా మొహమ్మద్ హాజర్, రఫిక్ ఖాన్ మొహమ్మద్ యూసుఫ్,లన ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన తక్షణ డిమాండ్లు:. స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీ నుంచి కార్పొరేషన్ వరకు) అన్ని స్థాయిల పదవుల్లో ముస్లింలకు 12 రిజర్వేషన్ కల్పించాలి.కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లలో ముస్లింల అభివృద్ధికి 12% నిధులు కేటాయించాలని,కేంద్ర, రాష్ట్ర చట్టసభల్లో ముస్లింల జనాభా శాతం మేరకు రిజర్వ్ సీట్లు ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ ఉద్యోగాల్లో ముస్లింలకు వారి జనాభా శాతం మేరకు రిజర్వేషన్లు కల్పించాలని,టీఎంహెచ్పిఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహబ్ అన్నారు. ఈకార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి హుండీ లెక్కింపు

- ఆలయ ఈవో శశిధర్ గుప్త, ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, కమిటీ సభ్యులు సభ్యులు



**జిన్నారం/ పటాన్ చెరు మార్చి1 (నినాదం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామివారి హుండీ ఆదాయాని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ సందర్భంగా ఈవో శశిధర్ గుప్తా, చైర్మన్ బైస సుధాకర్ యాదవ్, స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ, మాట్లాడుతూ.... మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా శివరాత్రి రోజున ఆరు లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని, ఆరు రోజుల్లో స్వామి వారి హుండీ ఆదాయం సుమారు 6,18,694 రూపాయలు, వచ్చాయని, వివిధ సేవ టికెట్ల ద్వారా 20,98,973 రూపాయలు, మరియు వివిధ టెండర్ ల ద్వారా 20,82,116 రూపాయలు, మొత్తం 47,99,283 రూపాయాలు వచ్చిందని తెలిపారు. గత సంవత్సరంలో హుండీ ఆదాయం సుమారు 14 లక్షల రూపాయలు వచ్చాయని, గతం కంటే ఈ సంవత్సరం ఆరు లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని అధికారికంగా తెలిపారు. స్వామివారు కోరిన వారికి కొంగుబంగారమై వరాలనిచ్చే స్వామిగా శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి తరహాలో ఇక్కడ భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లిస్తారని తెలిపారు.

## కార్పొరేట్ విద్యా వ్యవస్థలకు చిత్తశుద్ధి లేదా?

- ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య.



**చేవెళ్ల మార్చి 01(నినాదం న్యూస్) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య పాఠశాలను తనిఖీలు నిర్వహించారు.గతం లో చేవెళ్ల ఎంఈఓ శ్రీ చైతన్య పాఠశాలల్లో 9, 10తరగతులకు సంబంచిన పర్మిషన్ లేదనీ సీజ్ చేశారు.అయినప్పటికీ తెలియకుండా మళ్ళీ తరగతులు ఎలా నిర్వహిస్తారని ఏబీవీపీ శంషాబాద్ విభాగం ఆందోళన చేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ మాట్లాడుతూ10 తరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఆందోళన నిర్వహించకుండా దీనికి కారణమైన పాఠశాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. శంకర్పల్లి చేవెళ్ల నగరాలలో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలకు పర్మిషన్ లేదని ఎవరు కూడా కార్పొరేట్ విద్యావ్యవస్థ వలలో పడిపోయి మోసపోవద్దని గుడ్డిగా నమ్ముతూ పిల్లలని పాఠశాలల్లో చేర్పించవద్దని వచ్చే విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో 10 9వ తరగతులకు సంబంధించిన విద్యార్థులను చేర్పించవద్దని అలా చేస్తే మనమే మోసపోతామని తెలిపారు ఇలా మోసం చేస్తున్న పాఠశాలపై అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ చందు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్ ప్రదీప్ ప్రేమ్, ఆకాష్, వెంకటేష్, ప్రకాశ్, రాజేష్, అశోక్, తీరు,రోహిత్, నితిన్,నరేష్, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహిళలు రాజకీయంగా ముందుకురావాలి




**అల్వాల్, మార్చి1(నినాదం న్యూస్) :** మహిళలు రాజకీయంగా ముందుకు రావాలని మహిళ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షురాలు మీనస్ మేరీ అన్నారు. శనివారంమహిళా కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా వీనస్ మేరీ ఆధ్వర్యంలో మొదటిసారి మహిళా కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తల సమావేశం అల్వాల్ లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు .ఈ సమావేశానికి సీనియర్ నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి ,రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో 9 కార్పొరేటర్లను గెలుచుకునే విధంగా పార్టీ యొక్క విధి విధానాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని ఆమె అభిప్రాయపడ్డారు. అలాగే సాధ్యమైనంత మేరకు పార్టీ మెంబర్షిప్ ను చేయాలని కార్యకర్తలను కోరారు. ప్రజల కోసం కష్టించి పనిచేసే వారికి పార్టీ గుర్తిస్తుందన్నారు. .ఈ కార్యక్రమంలో 135 డివిజన్ అధ్యక్షురాలు పద్మ , ,భబిత. విమల దేవి ,శశికళ ,గాయత్రి, నిర్మల ,విజయ, కవిత, రమాదేవి ,సుజాత ,లక్ష్మి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## అనూషరెడ్డి మైండ్స్ క్లినిక్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కూకట్ పల్లి, మార్చి1 (నినాదం న్యూస్) :** కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి లోని సంకల్ప కళా నిలయంలో అనుష రెడ్డి మైండ్స్ క్లినిక్ 2025 వార్షిక క్యాలెండర్ ను తెలుగు యూనివర్సిటీ ప్రొఫెసర్ చిగిచెర్ల కృష్ణారెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మానవ జీవన విధానంలో శారీరక ఆరోగ్యం ఎంత అవసరమో మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమన్నారు. ఈ రెండింటి సమతుల్యత పైనే సంపూర్ణ ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని విషయాన్ని అందరూ గమనించాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎంసి అండ్ సిడిసి ఫౌండర్, కో ఫౌండర్ మహేష్, క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ అనూష రెడ్డి, అనిత, రవిచందర్, రమేష్, ప్రత్యూష రెడ్డి, సంకల్ప నిలయం అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు

## దామరగిద్ద అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం

- ఎమ్మెల్యే సహకారంతోనే పనులు
- మాజీ సర్పంచ్ వెంకటేశం గుప్తా



**చేవెళ్ల మార్చి1 (నినాదం న్యూస్) :** చేవెళ్లమున్సిపాలిటీలోని దామరగిద్ద వార్డ్లో సిసి రోడ్డు పనులకు రూ.10 లక్షలతో నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం మాజీ సర్పంచ్ వెంకటేశం గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగ్రామాల్లో మౌలిక సదుపాయాల కృనకు ఎమ్మెల్యే కాలే యాదయ్య కృషి ఎంతోఉందిన్నారు. దామరగిద్ద అభివృద్ధికి ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నాడున్నారు.సిసి రోడ్డుపనులకు నిధులు మంజురు చెసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల నర్సిములు,అంజయ్య, అనిల్,బోడ రామయ్య, మల్లేష్,శేఖర్, స్వామి, భీం రాజ్,కుమార్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం



**వెల్గటూర్, మార్చి 01 (నినాదం న్యూస్):** ఎమ్మార్పీఎస్ వెల్గటూర్ ఉమ్మడి మండల అధ్యక్షుడు చెన్న కుమార స్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మాదిగ అమరవీరుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో మంది మాదిగ జాతి బిడ్డలు అసువులు బాసారనీ గుర్తు చేశారు. వారి త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణలో కీలక పాత్ర పోషించిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అరెల్లి అనిల్,రాజేష్, ఓరగంటి నాగేష్, జంగిలి లచ్చయ్య, రమేష్, రేగుంట లింగయ్య, గాజుల రాజయ్య, దావుల శ్రీనివాస్, గసికంటి చిలుకయ్య, సోషల్ మీడియా కన్వీనర్ బచ్చల వినయ్ లు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్య నేరం

## -వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ కె. వెంకటరమణ



**కరీంనగర్, మర్చి 1 (నినాదం న్యూస్ ):** జిల్లాలోని అన్నీ స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ ద్వారా తనిఖీ చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ కె. వెంకటరమణ గారు తెలిపారు. శనివారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994 పరిధిలోని జిల్లా సలహా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ కె. వెంకటరమణ మాట్లాడుతూ, కమీషానర్ ఆదేశాల మేరకు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను ప్రత్యేక బృందం ద్వారా తనిఖీ చేస్తామని తెలిపారు. ప్రత్యేక బృందంలో గైనకాలజిస్ట్, ప్రోగ్రామ్ అధికార మహిళా తహశీల్దార్, మహిళా పోలీస్ అధికారి, సఖి కన్సల్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారని చెప్పారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడూ స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్ట ప్రకారం మూడు సంవత్సరాల వరకు జైల్ శిక్ష, పది వేల రూపాయల జరిమానా విధించబడుతుందని, అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరమని, పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అని చెప్పకూడదని బోర్డులు స్కానింగ్ కేంద్రాలలో ప్రదర్శించాలని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ కె. వెంకటరమణ గారు, డిప్యూటీ.డిఎం%డ%హెచ్.ఓ., డా. సుజాత, డా. సనా జవేరియా గారు, డి.టి.సి.ఓ., డా. రవీందర్ రెడ్డి, పి.ఓ.డి.టి.టి., డా. ఉమాశ్రీ, డి.ఐ.ఓ., డా. సజీదా అతహరి గారు, గైనకాలజిస్ట్, డా. కె. నిర్మల, పెడియాట్రీషన్ డా. కల్యాణి, రేడియాలజిస్ట్ డా. దివ్య, ప్రకృతి రమాదేవి, ప్రశాంత్ భువన్ సిస్టర్ సిరిల్, డి. లక్ష్మి, సఖి కన్సల్టెంట్, రాజగోపాల్, కైక,, సయీద్ సాబీర్, , డేటా ఎంట్రీ ఆపరేటర్ కె. రమేశ్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలను పాటించాలి



**కరీంనగర్, మర్చి 1(నినాదం న్యూస్ ):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు సందర్భంగా మార్చి 3న సోమవారం రోజున లెక్కింపు కొరకు విచ్చేయు కౌంటింగ్ ఏజెంట్లు , క్లరికల్ సిబ్బంది, మీడియా మిత్రులకు అంబేద్కర్ స్టేడియం నందు గల గేట్ నంబర్ 1 నుండి లోపలికి ప్రవేశించి నిర్దేశించబడిన ప్రదేశంలో వారి వాహనాలను పార్కింగ్ చేసుకుని, గేట్ నంబర్ -4 ద్వారా అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలోకి అనుమతించబడును.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు మార్చి 3వ తేదీ సోమవారంనాడు స్థానిక కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం నందు నిర్వహించ నున్నారు. దీనికిగాను తీసుకునే ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించేందుకుగాను ట్రాఫిక్ పోలీసులచే జారీ చేయబడిన నియమాలను పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ బి. యాదగిరి స్వామి సూచించారు. ఓట్ల లెక్కింపు కొరకు విచ్చేయుకౌటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు మరియు కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వచ్చే మీడియా మిత్రులు అందరికి అంబేద్కర్ స్టేడియం నందు గల గేట్ నంబర్ -1 ద్వారా మాత్రమే లోపలికి ప్రవేశించి నిర్దేశించబడిన ప్రదేశంలో వారి వాహనాలను పార్కింగ్ చేసుకుని, గేట్ నంబర్ -4 ద్వారా అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలోకి అనుమతించబడునని ట్రాఫిక్ ఏసీపీ బి. యాదగిరి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. సిబ్బంది, మీడియా మిత్రులు గమనించి సహకరించాలని వారు కోరారు.

# తండ్రి మృతితో విలపించిన ముగ్గురు పిల్లలు

## -ప్రశాంత్ మృతితో శోక సంద్రమైన విలాసాగర్
## -అధిక వేగమే ప్రమాదానికి కారణమా






**జమ్మికుంట, మార్చి 1 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిది ,లోని ధర్మారం గ్రామ శివారులో శనివారం ఉదయం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన ఐలవేని ప్రశాంత్. ప్రశాంత్ స్వగ్రామం మండలం లోని విలాసాగర్ 32 సంవత్స రాల వయసులో ప్రశాంత్ కు ముగ్గురు మగ పిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన ప్రశాంత్ ట్రాక్టర్ నడుపుతూ తన జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. శనివారం ఉదయం విలాసాగర్ మానేరు పరివాహక ప్రాంతం నుండి ఇసుకలోడుతో వస్తున్న ఆయన మున్సిపల్ పరిధిలోని ధర్మారం శివారులోని కెనాల్ వద్దకు రాగానే ట్రాక్టర్ యొక్క పెద్ద టైరు పేలి పోవడంతో వాహనం అదుపు తప్పి కెనాల్ లో బోల్తా పడి ప్రశాంత్ మృతి చెందారు. 32 సంవత్సరాల వయసులో ప్రశాంత్ కు నిండు నూరేళ్లు నిండడం తో గ్రామస్తులు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. అతి చిన్న వయసు ఉన్న ముగ్గురు మగ పిల్లలు తండ్రి అంతిమయాత్ర ముందు నడుస్తుంటే గ్రామస్తులు ప్రశాంత్ సన్నిహితులు దుఃఖసాగరం లో మునిగిపోయారు. జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ లో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం భారీ బైక్ ర్యాలీ తో గ్రామస్తులు శవాన్ని విలాసాగర్ గ్రామం వరకు తీసుకువెళ్లారు. అందరితో కలివిడిగా ఉండే ప్రశాంత్ మృతిని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కూడా జీర్ణించుకోలేక పోతున్నారు.

**అధిక వేగమే ప్రమాదానికి కారణమా.?**

మానేరు పరివాహక ప్రాంతాలైన విలాసాగర్ తనుగుల వావిలాల నుండి ప్రతినిత్యం ఉదయం వందల కొద్ది ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా జరుగుతుంది. ఈ క్రమంలో అధిక స్పీడుతో ట్రాక్టర్లు నడుపుతూ గతంలో కూడా ఎన్నో ప్రమాదాలు జరిగాయి. అయినప్పటికీ ట్రాక్టర్ యజమానుల్లో కానీ డ్రైవర్లలో కానీ మార్పు రావడం లేదు వీరి స్పీడ్ కు రోడ్డుపై ప్రయాణించేవారు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇలాంటి ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయినప్పుడు ఆ కుటుంబాలు పడుతున్న వేదన అంతా ఇంత కాదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీరిని నియంత్రించే ప్రయత్నం చేయాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

## -సిఐ రాం నర్సింహా రెడ్డి



**వెల్గటూర్, మార్చి 01(నినాదం న్యూస్):** మండలంలోని ఆలయాలు, ప్రార్థనా మందిరాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని సిఐ రాం నర్సింహా రెడ్డి అన్నారు. ఉమ్మడి మండలంలోని కొత్తపేట గ్రామంలో హనుమాన్ ఆలయంలో సిఐ రాం నర్సింహా రెడ్డి,ఎస్సై ఉమా సాగర్ తో కలిసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి,వాటిని ఆలయ కమిటీ సభ్యులతో, జే ఎమ్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ జీరెడ్డి మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... అన్ని గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో,ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు అనివార్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జే ట్రస్ట్ అధినేత జిరెడ్డి మహేందర్ రెడ్డి,సిబ్బంది ఆదిల్,ఆలయ చైర్మన్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# తాగు నీటి సరఫరాలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి

- వేసవి కాలంలో నగర ప్రజలకు తాగు నీటి సమస్యలు తలెత్తకుండా ప్రణాళికలు వేయండి
- మోటార్లు బిగించి నీటి చౌర్యానికి పాల్పడిన వారిపై నగరపాలక సంస్థ చట్టం ప్రకారం చర్యలు
- కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్



**కరీంనగర్, మార్చి 1(నినాదం న్యూస్):** త్రాగు నీటి సరఫరా సమయంలో నల్లాలకు మోటార్లు బిగించి నీటి చౌర్యంకు పాల్పడితే నగరపాలక సంస్థ చట్టం ప్రకారం చర్యలు తీస్కోవాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శనివారం రోజు నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం జరిగింది. వేసవికాలంలో త్రాగు నీటి సరఫరా ప్రణాళిక అమలు చేయడం, నీటి సరఫరా లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవడం, రిజర్వాయర్ల వారిగా త్రాగు నీటి సమస్యలు పరిష్కరించడం, ప్రజలకు సమయం ప్రకారం నీటి సరఫరా చేయడం, నల్లా పన్నులు వసూళ్లు చేయడం, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ద్వారా త్రాగు నీటి సరఫరా పర్యవేక్షణ చేయడం, రికేజీలను అరికట్టి ప్రజలకు ప్రతి రోజు నీరు సరఫరా చేయడం లాంటి తదతర అంశాల పై అధికార సిబ్బందితో సుదీర్ఘంగా చర్చించారు. వేసవి కాలంతో ప్రజలకు త్రాగు నీటి సమస్యల రాకుండా ఆక్షన్ ప్లాన్ అమలు, చేపట్టాల్సిన జాగ్రత్త చర్యల పై పలు సలహాలు సూచనలు చేసి ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ,వేసవికాలంలో నగర ప్రజలకు త్రాగు నీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా... సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. నీటి సరఫరా పర్యవేక్షణ కోసం రిజర్వాయర్ల వారిగా ఏఈ, డీఈ, సిబ్బందితో కలిపి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. టాస్క్ ఫోర్స్ ద్వారా ప్రతి రోజు ఒక ఏరియాలో నీటి సరఫరా పై పర్యవేక్షణ చేస్తూ, ఎక్కడెక్క ఎలాంటి సమస్యలు ఉన్నాయో గుర్తించాలన్నారు. వాటికి ప్రణాళికలు సిద్దం చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. నీటి సరఫరా లో రిజర్వాయర్ల వారిగా లీకేజీలను గుర్తించి అరికట్టడంతో పాటు వాల్స్ రిపేర్ చేసి పూర్తిగా చెడిపోయి ఉంటే మార్చాలని అన్నారు. నీటి సరఫరా సమయంలో నివాస గృహాలలో నీరు వృధా చేయకుండ చర్యలు తీస్కోని నల్లాలకు ఆన్ ఆఫ్ లేకుంటే బిగించేలా చర్యలు తీస్కోవాలన్నారు. సరఫరా అవుతున్న త్రాగు నీరు సురక్షితంగా ఉందా లేదా అని తనిఖీ చేయాలని నీరు కలుషితం అయితే వెంటనే తగిన జాగ్రత్తలు తీస్కోవాలన్నారు. నల్లా కనెక్షన్లు లేనివారికి నల్లా కలెక్షన్లు ఇప్పించడంతో పాటు నల్లా పన్నులను వసూలు చేయాలని ఆదేశించారు. ఆన్ లైన్ లేని నల్లాల కనెక్షన్లను ఆన్ లైన్ చేసే చర్యలు కూడ చేపట్టాలన్నారు. నివాస గృహాలలో ఆన్ ఆఫ్ బటన్ లేకుండా నీటిని వృధాగా వదిలేసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టి అలాంటి చర్యలకు పాల్పడిన వారికి పలుమార్లు విన్నవించాలన్నారు. అయినా తీరు మారకుంటే 500 రూపాయి జరిమాన విధించాలన్నారు. నగరంలో నల్లాలకు మోటార్లు బిగించి నీటి చౌర్యానికి పాల్పడితే అలాంటి వారిని గుర్తించి నగరపాలక సంస్థ చట్టం ప్రకారం చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. వేసవి కాలంలో ఎక్కడ నీటి సరఫరా లో అంతరాయం కలిగిన వెంటనే స్పందించి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. విలీన గ్రామాల ప్రజలకు మిషన్ భగీరథ నీరు సరఫరా కాకుంటే నగరపాలక సంస్థ ద్వారా నీరు అందించాలన్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని అందించి ప్రజల దాహం తీర్చాలని అధికారులను ఆదేశించారు. భగీరథ నీరు తగ్గిపోతే ఏఈ డీఈలు సిబ్బందితో కలిసి ప్రత్యేక తనిఖీ పర్యవేక్షణ చేపట్టి పూర్తి స్థాయి స్టడి చేసి రిపోర్టు అందించాలని అన్నారు. ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం త్రాగు నీటి సరఫరా కు తగిన చర్యలు తీస్కోవాలన్నారు. నగర ప్రజలు వేసవికాలం దృష్ట్యా నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. త్రాగు నీటిని వృధా చేయకుండ అవసరం మేరకే వినియోగించుకొని నీరు వృధాగా పోకుండా మీ నల్లాలకు ఆన్ ఆఫ్ బిగించుకొవాలన్నారు. నల్లా పన్నులను చెల్లించి నగరపాలక సంస్థ కు సహాకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఈఈ యాదగిరి, డీఈలు లచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, అయూబ్ ఖాన్, ఏఈలు, పిట్టర్లు, లైన్ మెన్ లు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కృష్ణన్ చేసిన సేవలు చిరస్మరణీయం

- 4వ వర్ధంతి సందర్బంగా ఘన నివాళి



**జమ్మికుంట, మార్చి 1(నినాదం న్యూస్) :** హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయం ఆవరణలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య మాజీ ఉపాధ్యక్షులు, జాతీయ తపాలా ఉద్యోగుల సమాఖ్య మాజీ ఉన్నత కార్యదర్శి(ఎన్ ఎఫ్ పి ఈ )కామ్రేడ్ ఏం కృష్ణన్ వర్ధంతి నాల్గవ వర్ధంతి కార్యక్రమాన్ని అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పోస్టుమాస్టర్ పి అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోస్టల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ యు మహేందర్ మాట్లాడుతూ కామ్రేడ్ కృష్ణన్ 2021 మార్చి 1 న కోవిడ్ తో మరణించడం వల్ల కేంద్ర ఉద్యోగ వర్గం, ముఖ్యంగా తపాలా ఉద్యోగులు ఒక గొప్ప నాయకున్ని కోల్పోయిందని, వారు నిరంతరం ఉద్యోగ సమస్యలపైన, ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలపైన అలుపెరగని పోరాటం చేసే వారని, కేంద్ర ఉద్యోగుల క్యాడర్ రిస్ట్రక్చర్ ఆశం పైన పోరాటం చేసి విజయం సాధించడంలో ముఖ్య భూమిక పోషించాడని, తన వ్యక్తిగత జీవితానికంటే సంఘ జీవితానికే అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చే వారని, వారితో కలసి పనిచేయడం ఎంతో అదృష్టమని,నేడు కేంద్ర ఉద్యోగులు ఎదురుకుంటున్న క్లిష్ట పరిస్థితులల్లో ఇలాంటి నాయకుడు లేకపోవడం ఉద్యోగ వర్గానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ గ్రూప్ సి బ్రాంచ్ కార్యదర్శి జక్కు రజినీకాంత్, గ్రూప్ డి రాష్ట్ర ఆర్గనైసింగ్ కార్యదర్శి బి తిరుపతినాయక్, నాయకులు సిహెచ్ ప్రవీణ్, సమ్ము రాజు, మీస తిరుమలేష్, మోలుగురి శ్రీనివాస్, శివమ్, అనిల్, గౌరవ్, సంకటి హరీష్, సతీష్, స్వామి, రాజేష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం పరికిపండ్ల నరహరి

- నిరుపేదలకు అండగా ఆలయ ఫౌండేషన్
- ఘనంగా ఐఏఎస్ అధికారి జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, మార్చి 1 (నినాదం న్యూస్) :** నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి ఐఏఎస్ సాధించి మధ్యప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్న పరికిపండ్ల నరహరి ఐఏఎస్ జన్మదిన వేడుకలు శనివారం జమ్మికుంట శివాలయం లో ఘనంగా నిర్వహించారు. మానవసేవే మాధవసేవ అని నమ్మి తాను ఎంత ఎత్తుకు ఎదిగినప్పటికీ నిరుపేదలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ఆలయ ఫౌండేషన్ స్థాపించి ఆ సంస్థ ద్వారా ఇప్పటికే వేలాదిమంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప మానవతావాది ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పరికిపండ్ల నరహరి ఐఏఎస్. సమాజ సేవలో తన వంతు భాగంగా దివ్యాంగులకు కృతిమ అవయవాలను అందించడమే కాకుండా నేత్రదానంపై అవగాహన కల్పిస్తూ ఉచిత కంటి హాస్పిటల్ ను ప్రారంభించి ఎంతోమందికి చూపులు ప్రసాదిస్తున్న గొప్ప మానవతవాది నరహరి. తాను ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్నప్పటికీ సొంత రాష్ట్రంపై మమకారంతో ఆలయ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలు అమోఘం. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిరుస్తూ ఆ కుటుంబాలలో వెలుతురు నింపుతున్న అధికారి నరహరి. అలాంటి గొప్ప వ్యక్తి పుట్టినరోజు సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్. ఈ సందర్భంగా గుణ సాగర్ మాట్లాడుతూ, ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వహిస్తూ నిస్వార్థంగా పేద ప్రజలకు సేవలను అందిస్తున్న నరహరి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ పరమేశ్వరుడిని పూజించి వారి పేరుపై అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు కార్యక్రమంలో నేరెళ్ల రఘుపతి అశోక్ గణేష్ నసీరుద్దీన్ సమ్మెట సదానందం న్యాయవాది రాజు ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సంబరాలకు సిద్ధం కండి కాంగ్రెస్ శ్రేణులకు వీఎన్ఆర్ పిలుపు

- గెలుపుపై నరేందర్ రెడ్డి భరోసా



**కరీంనగర్, మార్చి 1(నినాదం న్యూస్ ):** ఈ నెల 27 న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ జరిగిందని.. గెలుపు కాంగ్రెస్ పార్టీ దేనని ,కార్యకర్తలంతా సంబరాలకు సిద్ధంకావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ వద్ద గల ఓ హెూటల్ వద్ద కార్యకర్తలతో సరదాగా చాయ్ తాగుతూ చిట్ చాట్ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుండే తన ప్రచారం ఉమ్మడి నాలుగు జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోని ఉద్యోగ, నిరుద్యోగ పట్టబద్రులను ప్రత్యక్షంగా కలిసి తాను ఎమ్మెల్సీగా గెలిస్తే ఎలాంటి ప్రణాళికతో ముందుకెళ్తానో చెప్పడం జరిగిందని.. వారంతా తన అభ్యర్థనను నిన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత వేశారని రేపటి కౌంటింగ్ లో తాను మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు..గతంలో ఎన్నడూ లేనంతగా శాతం పెరిగిందని.. బిజెపి బీఎస్పీ పార్టీల అభ్యర్థులు సోషల్ మీడియా వేదికగా తన పై చేసిన ఆరోపణలను,విష ప్రచారాన్ని పట్టభద్రులు నమ్మలేదని ఓటరు సైలెంట్ గాఓటు వేసి తన పని తాను చేసుకొని వెళ్లాడని తన గెలుపును జీర్ణించుకోలేని వారే ఓడిపోతున్నాడని, మూడో స్థానానికి వెళుతున్నాడని గ్లోబల్ ప్రచారానికి తెర లేపారని మండిపడ్డారు. కోట్ల రూపాయలతో పట్టుపడ్డ.ప్రతిపక్షాలకంటే చేసింది నేరం కాదని.. తాను ఫోన్ లిఫ్ట్ చేయడని... తన కళాశాలలో ఫీజులు తక్కువ చేయడని విష ప్రచారం చేస్తున్నారని. అవన్నీ పట్టబద్రులు పట్టించుకోలేదని..తన ప్రచారంలో అల్ఫోర్స్ కుటుంబ సభ్యులతో పాటు,కాంగ్రెస్ శ్రేణులు అంతా కష్టపడి తనకు మద్దతుగా నిలిచారని వారందరికీ తాను రుణపడి ఉంటానని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియాగాంధీకి విజయాన్ని బహుమతి ఇస్తానని తెలిపారు.

# వ్యవసాయ కమిషనర్‌ను విధుల నుండి తొలగించాలి

- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి



**కరీంనగర్, మార్చి 1(నినాదం న్యూస్) :** ఇటీవల గుండె పోటు తో మృతి చెందిన చొప్పదండి మండలం భూపలపట్నం గ్రామానికి చెందిన రైతు గుఱ్ఱం దేవేందర్ రెడ్డి కి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో శనివారం రోజున జరిగిన విలేకరుల సమావేశంలో సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతు గుర్రం దేవేందర్ రెడ్డి కి 2022 లోనే పట్టాదారు పాస్ బుక్ జారీ అయినప్పటికీ రైతు బీమా పథకంలో అతని పేరు నమోదు కాలేదని , ఇన్నేళ్లుగా అతని పేరు బీమా పథకంలో నమోదు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. బీమా లేని కారణంగా మృతుడు దేవేందర్ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. ఆపదలో రైతు కుటుంబాల ను ఆదుకునేందుకు ఉద్దేశించిన రైతు భీమా పథకం పరిహారం అందక నేడు అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు. రైతు బీమా నమోదు చేయించని సంబంధిత అధికారుల, ప్రభుత్వ వైఫల్యానికి భాధ్యత వహించి స్థానిక చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం రైతు కుటుంబానికి ఐదులక్షల ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగి రైతు బీమా లో నమోదు చేయించబడని రైతుల సంఖ్య ఏడున్నర లక్షలు గా ఉందని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయన్నారు. తెలంగాణ పల్లెల్లో ప్రతి గ్రామంలో సుమారు 50 నుంచి 100 మంది రైతులు రైతు బీమా పథకంలో నమోదు చేయబడలేదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఏడున్నర లక్షల మంది రైతులను బీమా పథకంలో నమోదు చేయించకుండా వ్యవసాయ శాఖ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.

# నారాయణ జూనియర్ కళాశాలలో సరస్వతి పూజ




**కరీంనగర్, మర్చి 1(నినాదం న్యూస్ )** శనివారం రోజున నారాయణ జూనియర్ కళాశాల కరీంనగర్ బ్రాంచిలో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేశారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా సరస్వతి అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ఈ పూజ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ రమేష్ రెడ్డి కళాశాల ఏజియం తిరుపతి వైస్ ప్రిన్సిపాల్ లావణ్య అధ్యాపకులు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారమిత వరల్డ్ స్కూల్లో ఘనంగా సైన్స్ డే



**కరీంనగర్, మార్చి 1(నినాదం న్యూస్):** కరీంనగర్ పట్టణం అలుగునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్లో విద్యార్థులు ఘనంగా సైన్స్ డే వేడుకలు జరుపుకున్నారు.ముందుగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎం .శ్రీకర్ సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలలకు చెందిన 6,7, 8, 9,10తరగతుల విద్యార్థులు నైట్రోజన్ డయాక్సైడ్ వాయువు, మూత్రపిండాల వర్కింగ్ మోడల్, డైనమో మొదలగు భౌతిక, రసాయనిక,జీవ శాస్త్ర ప్రయోగాలు చేస్తుంటే పలువురు ఆసక్తిగా తిలకించారు.అనంతరం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రాజెక్టు ఆధారిత అభ్యసన సంబంధించి వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించారు.ఈ సందర్భంగా పారమిత మరియు ఎక్స్‌ప్లోరిక పాఠశాలల చైర్మన్ డా. ఈ . ప్రసాదరావు మాట్లాడుతూ, ఇలాంటి సృజనాత్మక సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులు సంవత్సరమంతా చేసిన పనిని ప్రదర్శించడానికి అవకాశం కల్పించే ఒక్క్న వేదిక అని, ఇది విద్యార్థులలో ప్రేరణ కల్పిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు ఎం.ప్రసాద్, ప్రిన్సిపాల్ ఏం. శ్రీకర్, సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు కే.శ్రీనివాస్, కే.వెంకటేష్, ఎస్.వీ.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.


# అదనపు కట్నం కోసం వేధింపులు

## -బాధితురాలు ఫిర్యాదు కేసు నమోదు చేసిన పోలీసులు

**జమ్మికుంట, మార్చి 1(నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం వావిలా లకు చెందిన వెలగందుల ప్రనూష అనే వివాహిత తన భర్త రాకేష్ అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని జమ్మికుంట పోలీసులకు ఫిర్యాదు చేసింది. పట్టణ సిఐ వరగంటి రవి తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన వెలగందుల ప్రనూష (30) అనే ఆమెకు 2017లో లక్షెట్టిపేట గ్రామానికి చెందిన రాకేష్ తో వివాహం జరిగిందని కొన్ని రోజులు సవ్యంగా కాపురం చేసిన రాకేష్ మరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని ఫిర్యాదురాలు ప్రనూష ను హింసిస్తూ 50 లక్షల అదనపు కట్నం కావాలని వేధిస్తున్నారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. భర్త రాకేష్ తోపాటు ఆమె అత్త విజయలక్ష్మి రామ సత్యనారాయణ ఆడపడుచు అరవపల్లి లావణ్య ఆమె భర్త కిషోర్ లపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఉద్యోగ విరమణ

**కరీంనగర్, మర్చి1(నినాదం న్యూస్):** జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఓడ్యారం లో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసి పాలోజు రవీందర్ శనివారం ఉద్యోగ విరమణ చేశారు. పాఠశాలలో ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్నా జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేసిన ఉపాధ్యాయులు ధన్యులు, ఉపాధ్యాయ వృత్తి ఒక వరం అన్నారు. ఈ సందర్భంగా పాలోజు రవీందర్ ని బద్దిపల్లి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.




# ప్రాణాయామాలను ఎలా చేయాలి

**భస్త్రిక:-** పద్మాసనంలో కూర్చుని, బలంగా ఊపిరి పీల్చుకోవాలి. ఇలా చేస్తున్నప్పుడు, గాలి నాసికా రంధ్రాల గుండా ఊపిరితిత్తుల్లోకి చేరుకుంటున్న భావనను అనుభవించాలి. డయాఫ్రమ్ కిందకు కదిలి, గాలితో నిండిన పొట్ట ఎత్తు పెరిగిన అనుభవానికి లోనవ్వాలి. తర్వాత గాలి పీల్చుకోడానికి పట్టిన సమయంలో సగం సమయంలోనే గాలిని బయటకు వదలాలి. ఇలా చేస్తున్నప్పుడు డయాఫ్రమ్ పైకి కదిలి, కడుపు లోపలకి వెళ్తున్నట్టు, ఊపిరితిత్తులు కుంచించుకుపోతున్నట్టు గ్రహించాలి. ఇలా భస్త్రిక ప్రాణాయామాన్ని ఐదు సార్లు చేయాలి.

**కపాలభాతి:-** పద్మాసనంలో కూర్చుని, గాలిని నెమ్మదిగా లోపలికి పీల్చుకోవాలి. గాలిని బయటకు వదిలే సమయంలోపొట్టలోని కండరాలను వేగంగా కదలిస్తూ, శబ్దంతో గాలిని బయటకు వదలాలి. గాలిని బయటకు వేగంగా వదలాలి. బలవంతంగా వదల కూడదు. ఇలా పది సార్లు చేయాలి. అలవాటు పడిన తర్వాత 20 సార్ల వరకూ కపాలభాతి ప్రాణాయామం సాధన చేయవచ్చు.

**అనులోమ విలోమ:-** ఒకసారికి ఒక నాశికా రంధ్రాన్ని మాత్రమే ఉపయోగించే ప్రాణాయామమిది. పద్మాసనంలో కూర్చుని, కళ్లు మూసుకోవాలి. తర్వాత ఎడమ నాశికా రంధ్రాన్ని ఎడమ ఎడమ బొటనవేలితో మూసి ఉంచి, కుడి నాశికా రంధ్రం ద్వారా నెమ్మదిగా గాలి పీల్చుకోవాలి. ఇలా పీల్చుకుంటున్నప్పుడు ఊపిరితిత్తులు, ఉదరం, డయాఫ్రమ్‌లలో గాలి నిండిన భావనకు లోనవ్వాలి. తర్వాత శ్వాస బిగబట్టి, బొటనవేలిని తొలగించి, మధ్యవేలు, ఉంగరపు వేలితో కుడి నాశికా రంధ్రాన్ని మూయాలి. తర్వాత నెమ్మదిగా ఎడమ నాశికా రంధ్రం ద్వారా శ్వాస వదలాలి. ఇలా నాశికా రంధ్రాలను మారుస్తూ ఐదు సార్లు అనులోమ విలోమ ప్రాణాయామం సాధన చేయాలి.

**బాహ్య:-** రెండు నాశికా రంధ్రాల గుండా గాలి పీల్చుకుంటూ, ఊపిరితిత్తులు, డయాఫ్రమ్, ఉదరంలో గాలి నిండిన భావనకు లోనవ్వాలి. తర్వాత కపాలభాతి మాదిరిగా వేగంగా గాలిని వదలాలి. ఇలా చేస్తున్నప్పుడు, తల వంచి, చుబుకాన్ని ఛాతీకి ఆనించాలి. ఉదరం సాధ్యమైనంతగా వెన్నుకు దగ్గరకు లాగాలి. ఈ భంగిమలో కొద్దిసేపు ఊపిరి బిగబట్టి ఉంచి, తలను పైకి లేపుతూ, శ్వాస తీసుకోవాలి. ఇలా 5 నుంచి 8 సార్లు బాహ్య ప్రాణాయామం సాధన చేయాలి.

# ఖాళీ కడుపుతో టమాటా జ్యూస్ తాగితే..ఈజీగా బరువు తగ్గుతారు

టమోటా అనేది దాదాపు ప్రతి ఇంట్లో ప్రతిరోజూ ఉపయోగించే ఒక ప్రధానమైన కూరగాయ. ఇది లేకుండా వంటకు తగినంత రుచి రాదు. వండిన తర్వాత తిన్నా, పచ్చిగా తిన్నా టమోటా రుచికరంగానే ఉంటుంది. ఆరోగ్యాన్ని ఇస్తుంది. టమోటా సలాడ్, సూప్, కూరగాయలతో కలిపి అనేక రకాల వంటకాలను తయారు చేయవచ్చు. కానీ టమోటా రసం తాగడం వల్ల శరీరానికి ఒకటి లేదా రెండు కాదు, లెక్కలేనన్ని ప్రయోజనాలు లభిస్తాయని మీకు తెలుసా? ఎందుకంటే ఇందులో ఫోలేట్, విటమిన్ సి, పొటాషియంతో పాటు ఫైటోన్యూట్రియెంట్స్ కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి శరీరాన్ని అనేక సమస్యల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. కాబట్టి టమోటా రసం ఎవరు తాగాలి.. ఎందుకు తాగాలి అనే దాని గురించి ఆలస్యం చేయకుండా తెలుసుకుందాం. టమోటా రసం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు..

బరువు తగ్గడం : టమోటాలలో కేలరీల పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మీరు కూడా మీ బరువు పెరిగిందని ఆందోళన చెందుతుంటే ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు టమోటా రసం తీసుకోవడం ప్రారంభించండి.

ఎముకలు : మీరు బలహీనమైన ఎముకల సమస్యతో బాధపడుతుంటే టమోటా రసం తీసుకోవడం మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ కె, కాల్షియం ఉంటాయి. ఇవి బలహీనమైన ఎముకలను బలోపేతం చేయడానికి సహాయపడతాయి.

కడుపు సమస్యలు : టమోటా రసం తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు తొలగిపోతాయి. మీరు నల్ల ఉప్పును జోడించి కూడా జ్యూస్ తయారుచేసుకుని తాగవచ్చు.

గుండె : గుండె రోగులు తమ ఆహారం, పానీయాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. ఇక టమోటా గుండె ఆరోగ్యానికి మంచి చేసే కూరగాయ అని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

చర్మం : టమోటాలలో లైకోపీన్, విటమిన్ సి, విటమిన్ ఇ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

# చిన్నతనంలోనే గుండెపోటు గుబులు

**ఆడే పాడే వయసులోనే గుండె చప్పుడు ఎందుకు ఆగిపోతోంది. ఫిట్‌గా ఉన్నవారికి గుండెపోటు ఎందుకొస్తోంది. యువతలో హార్ట్ ఎటాక్ కేసులు ఈ మధ్య ఎందుకు పెరిగిపోతున్నాయి. ఊహ తెలిసీ తెలియకముందే గుండెపోటు ఎందుకు కాటేస్తోంది. ఇందుకు ప్రధాన కారణాలు ఇవే అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు**

ఒక అమ్మాయి లేదా అబ్బాయి స్కూల్ గ్రౌండ్ స్నేహితులతో కలిసి సరదాగా ఆడుకుంటూనే గుండెపోటు వచ్చి హఠాత్తుగా కుప్పకూలిపోతారు. ఇక పట్టుమని పాతిక దాటని యువకుడు చూసేందుకు దృఢంగానే ఉంటాడు. రోజూ జిమ్ చేస్తాడు. కానీ ఇంట్లో వాళ్లతో భోజనం చేస్తూనో, క్లాసులో పాఠాలు వింటూనో, ఆఫీసులో పనిచేస్తూనో సడన్‌గా గుండె ఆగిపోయి చనిపోతాడు. ప్రస్తుతం వార్తాపత్రికలు, టీవీలు, సోషల్ మీడియాలో ఇలాంటి వార్తలు తరచూ వినిపిస్తున్నాయి. ఒకప్పుడు పెద్ద వయసు వాళ్లలోనే కనిపించే ఈ సమస్య పసిహృదయాలనూ వేధిస్తోంది. అసలు ఎందుకిలా జరుగుతోంది.

**కారణాలేంటి...**

మనం బతికున్నకాలం నిర్విరామంగా విశ్రాంతి తీసుకోకుండా పనిచేసే ఏకైక అవయవం గుండె. ఒక్క క్షణం ఆగినా శరీరంలోని ఏ భాగం పనిచేయ లేదు. వందేళ్ల పాటు పనిచేసి మన ప్రాణాలను నిలబెట్టాల్సి గుండె పట్టుమని 18 ఏళ్లు కూడా నిండని వారిలో కూడా ఆగిపోతోంది. ఇందుకు కారణాలు అనేకం. కొన్ని సార్లు చురుగ్గా, క్రమశిక్షణతో ఉండే అథ్లెట్లు హార్ట్ అటాక్ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఎందుకంటే నేటితరం జీవనశైలి పూర్తిగా మారిపోయింది. ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోలేకపోతున్నారు. శారీరక శ్రమ లోపించడం, మానసిక ఒత్తిడి వల్ల కార్టిసాల్ స్థాయి పెరిగి బీపీ రావడం, అనారోగ్యకర ఆహార అలవాట్లు ఇలా ఎన్నో కారణాల వల్ల గుండె పనితీరుకు ఆటంకం కలుగుతోంది.



**ఈ అలవాట్లు మానుకోకుంటే కష్టం..**

నిత్యం క్షణం తీరికలేకుండా గడపుతోంది నేటి యువతరం. అందుకే చాలామంది ప్రాసెస్ ఫుడ్, జంక్ ఫుడ్, బయట వండిన ఆహారాన్ని అతిగా తినేస్తున్నారు. ఈ పదార్థాల్లోని కొవ్వులు, నూనెలు, చక్కెరలు వంటివి బీపీ, షుగర్, అల్సర్లు, కొలెస్ట్రాల్ తదితర అనారోగ్యాలను తెచ్చిపెడుతూ హార్ట్ ఎటాక్ వచ్చేందుకు బాటలు పరుస్తున్నాయి. పుట్టిననాటి నుంచి అనారోగ్యకర ఆహారపు అలవాట్లు, జీవనశైలి సరిగా లేకపోవడం, వ్యాయామాలు చేయకపోవడం, సరిపడినంత నిద్రకు దూరమవడం వల్ల ఊబకాయులుగా మారిపోతున్నారు. గుండెపోటు, డయాబెటిస్, బీపీ సహా అన్ని వ్యాధులకు మూలం అధిక బరువే. ఇక మద్యం, ధూమపానం వంటి అనేక కారణాల వల్ల కూడా శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగిపోయి గుండెకు రక్తప్రసరణ ఆగిపోతోంది. కాబట్టి, మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా జీవనవిధానం, ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకుని మీ గుండెని రక్షించుకోండి.

## మార్కెట్

# ఇప్పటి వరకు విమానం ఎక్కలేదా




చాలా మంది మధ్యతరగతి వారికి విమానం ఎక్కడం ఇప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ఫ్లైట్ టికెట్ చార్జీలు సామన్యులకు అందుబాటులో లేకపోవడమే ఇందుకు కారణం. అయితే, అతి తక్కువ ఖర్చుతో ఫ్లైట్ జర్నీ చేయాలనుకునే వారికి ఎయిర్ ఇండియా ఓ బంపర్ ఆఫర్ ను ప్రకటించింది. కేవలం రూ. 1385కే ఫ్లైట్ ఎక్కే అవకాశం కల్పించింది. బడ్జెట్లో ఫ్లైట్ జర్నీ చేసి రావాలుకునే వారు ఈ ఆఫర్ ను అస్సలు మిస్సవ్వకండి. టాటా గ్రూప్ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక ఆఫర్‌ను ప్రారంభించింది. ఈ ఆఫర్‌లో, మీరు కేవలం రూ. 1,535కే ఎక్స్‌ప్రెస్ వాల్యూ ఛార్జీతో ప్రయాణించవచ్చు. చెక్-ఇన్ బ్యాగులు లేని వారికి, ఎక్స్‌ప్రెస్ లైట్ ధర రూ.1,385 నుండి ప్రారంభమవుతుంది. ఈ అద్భుతమైన ఆఫర్ ను ఎయిర్ ఇండియా 'పేడే సేల్' పేరుతో తీసుకొచ్చింది. దీని ద్వారా మీరు తక్కువ ధరకు టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. ఈ ఆఫర్ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వెబ్ సైట్లో మాత్రమే అందుబాటులో ఉంది. మీరు మార్చి 2, 2025 వరకు టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. మీరు 19 సెప్టెంబర్ 2025 వరకు ప్రయాణించవచ్చు. ఈ ఆఫర్ తక్కువ సమయం మాత్రమే ఉంటుంది. కాబట్టి ఇప్పుడే వినియోగించుకోండి. ఈ ఆఫర్ గురించిన పూర్తి వివరాలు తెలుసుకోండి.

**ఎక్స్ ట్రా చార్జెస్ కూడా లేవు..**

ఈ ప్రత్యేక ఆఫర్ కింద, ప్రయాణీకులు ఎక్స్‌ప్రెస్ లైట్ ఛార్జీలో అనేక గొప్ప ప్రయోజనాలను పొందొచ్చు. బుకింగ్ కోసం మీరు ఎటువంటి అదనపు ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. దీనితో పాటు, మీరు 3 కిలోల అదనపు క్యాబిన్ బ్యాగేజీని కూడా ఉచితంగా తీసుకెళ్లొచ్చు. చెక్-ఇన్ బ్యాగేజీ ధరలు కూడా తక్కువే. దేశీయ విమానాల్లో 15 కిలోల లగేజీ కేవలం 1,000 రూపాయలకే అందుబాటులో ఉంటుంది.

**వారికి అదనపు ప్రయోజనాలు..**

దీనితో పాటు, టాటా న్యూపాస్ సభ్యులు ఈ ఆఫర్ నుండి మరిన్ని ప్రయోజనాలను పొందుతారు. వారు బిజినెస్ క్లాస్ సీట్ అప్‌గ్రేడ్‌లపై ప్రత్యేక తగ్గింపులు, గౌర్మైర్ హాట్ మీల్స్, సీట్ సెలక్షన్ , ఎక్స్‌ప్రెస్ అహెడ్ ప్రాధాన్యతా సేవపై 25శాతం వరకు తగ్గింపును కూడా పొందుతారు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తన కొత్త 33 బోయింగ్ 737-8 విమానంలో బిజినెస్ క్లాస్ సీట్లను కూడా అందిస్తోంది.

**మరిన్ని డిస్కౌంట్ ఆఫర్స్..**

దీనితో పాటు, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు, వైద్యులు, నర్సులు, సాయుధ దళాల సిబ్బంది మరియు వారి కుటుంబాలకు ప్రత్యేక తగ్గింపులు మరియు ప్రయోజనాలను కూడా అందిస్తోంది. ఈ ఆఫర్ భారతదేశంలోని ప్రయాణికులకే కాకుండా మధ్యప్రాచ్యం మరియు ఆగ్నేయాసియాలోని వారికి కూడా వర్తిస్తుంది .

# ఆర్థిక పునర్జీవనానికి సంకేతం

ఆర్థిక వృద్ధిరేటు పునరుద్ధరణకు సంకేతంగా దేశీయ వినియోగం పెరగడంతో గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఫిబ్రవరి నెల జీఎస్టీ వసూళ్లలో 9.1 శాతం వృద్ధిరేటు నమోదై రూ.1.84 లక్షల కోట్లకు చేరాయి. మొత్తం జీఎస్టీ వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ రూ.35,204 కోట్లు అని శనివారం కేంద్ర ఆర్థికశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర జీఎస్టీ (ఎస్‌జీఎస్టీ) రూ.43,704 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ (ఐజీఎస్టీ) రూ. 90,870 కోట్లు ఉంటుంది. సెస్ రూపంలో రూ.13,868 కోట్లు వసూలైంది. దేశీయ లావాదేవీల ద్వారా జీఎస్టీ ఆదాయం 10.2 శాతం వృద్ధి చెంది రూ.1.42 లక్షల కోట్లకు చేరుకోగా, విదేశాల నుంచి దిగుమతులు 5.4శాతం పుంజుకుని రూ.41,702 కోట్లుగా నిలిచాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే గత నెలలో జీఎస్టీ రీఫండ్స్ 17.3శాతం వృద్ధితో రూ.20,889 కోట్లకు చేరాయి. ఫిబ్రవరిలో నికర జీఎస్టీ వసూళ్లు 8.1 శాతం పెరిగి సుమారు రూ. 1.63 లక్షల కోట్ల వద్ద స్థిర పడ్డాయి. గతేడాది (2024) ఫిబ్రవరి స్థూల జీఎస్టీ వసూళ్లు రూ. 1.68 లక్షల కోట్లు, నికర జీఎస్టీ వసూళ్లు రూ. 1.50 లక్షల కోట్లుగా రికార్డయ్యాయి. గత నెలలో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.1.84 లక్షల కోట్లకు చేరుకున్నాయి. అయినా 2025 జనవరిలో వసూలైన జీఎస్టీ ఆదాయం రూ.1.96 లక్షల కోట్లతో పోలిస్తే గత నెల జీఎస్టీ వసూళ్లు తక్కువే. అంతర్జాతీయ ఆర్థిక సవాళ్లను తట్టుకుని జీఎస్టీ వసూళ్లు పెరగడం దేశీయ ఆర్థిక వృద్ధి పురోభివృద్ధికి సంకేతం అని భావిస్తున్నారు. విదేశాల నుంచి దిగుమతిపై వచ్చే ఐ-జీఎస్టీతో పోలిస్తే, దేశీయ లావాదేవీలతో వస్తున్న జీఎస్టీ ఆదాయం నికరంగా పెరుగుతున్నది.




# క్రెడిట్ కార్డుతో బంగారం కొంటున్నారా?

బంగారు ఆభరణాలు కొనడం చాలా ఖర్చుతో కూడుకున్న పని. కాబట్టి చాలా మంది అలాంటి కొనుగోళ్లకు క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తారు. కానీ అది తెలివైన ఆర్థిక చర్య అనే అనుమానం అందరికీ ఉంటుంది. అయితే 2013లో బంగారం దిగుమతులు, రిటైల్ వినియోగాన్ని అరికట్టడానికి ఆర్‌బీఐ చర్యలు తీసుకుంది. క్రెడిట్ కార్డుల ద్వారా చేసిన బంగారం కొనుగోళ్లను సమాన నెలవారీ వాయిదాలు (ఈఎంఐలు)గా మార్చవద్దని బ్యాంకులను ఆదేశించింది. అదనంగా బంగారు నాణేలను కొనుగోలు చేయడానికి క్రెడిట్ కార్డులను అనుమతించరు. చాలా బ్యాంకులు ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ రంగంలో దూకుడుగా ఉన్న బ్యాంకులు గతంలో బంగారు ఆభరణాలతో సహా అధిక-విలువ లావాదేవీలపై ఈఎంఐ సౌకర్యాలను అందించాయి. సాధారణంగా రూ. 5000 కంటే ఎక్కువ కొనుగోళ్లు ఈఎంఐలుగా మార్చడానికి అర్హత కలిగి ఉంటాయి. ప్రాసెసింగ్ ఫీజు మినహాయింపులు, తక్కువ వడ్డీ రేట్లను అందించడానికి కొన్ని బ్యాంకులు వ్యాపారులతో భాగస్వామ్యం కూడా చేసుకున్నాయి. రుణ భారం... తిరిగి చెల్లించే ప్రణాళిక లేకుండా క్రెడిట్ కార్డును ఉపయోగించడం వల్ల అప్పులు పెరిగే అవకాశం ఉంది. చాలా మంది కొనుగోలుదారులు తర్వాత చెల్లించవచ్చని భావించి అధికంగా ఖర్చు చేస్తారు. కానీ బిల్లు చెల్లింపులను చేయకపోతే చార్జీల బాదుడు అధికంగా ఉంటుంది. ఉద్యోగం వదిలి వ్యాపార బాట.. ఈ యువకుడి సక్సెస్ స్టోరీ ఏంటంటే? క్రెడిట్ కార్డుతో ఆభరణాలు కొనడం వల్ల కలిగే ప్రయోజనాలు సౌకర్యవంతమైన చెల్లింపు క్రెడిట్ కార్డులు మీరు తక్షణ కొనుగోళ్లు చేయడానికి అనుమతిస్తాయి. పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. ఇది సురక్షితమైనది, మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. రివార్డ్ పాయింట్లు, క్యాష్‌బ్యాక్‌అ నేక క్రెడిట్ కార్డులు ఆభరణాల కొనుగోళ్లపై రివార్డ్ పాయింట్లు,



క్యాష్‌బ్యాక్ లేదా డిస్కౌంట్‌లను అందిస్తాయి. కొన్ని బ్యాంకులు ప్రత్యేకమైన డీల్‌లను అందించడానికి ఆభరణాల వ్యాపారులతో భాగస్వామ్యం చేసుకుంటాయి. ఈ ప్రయోజనాలు మొత్తం ఖర్చును తగ్గించడంలో సహాయపడతాయి. వడ్డీ చాలా క్రెడిట్ కార్డులు 45-50 రోజుల వరకు వడ్డీ లేని సమయాన్ని అందిస్తాయి. మీరు గడువు తేదీకి ముందే పూర్తి మొత్తాన్ని చెల్లిస్తే మీరు వడ్డీ ఛార్జీలను నివారించవచ్చు.

# చిన్న పరిమాణం.. పనితీరు బ్రహ్మాండం..అమెజాన్ లో తక్కువ ధరకే బెస్ట్ ట్యాబ్‌లు

ఆధునిక కాలంలో ట్యాబ్ ల వినియోగం విపరీతంగా పెరిగింది. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు.. ఇలా అన్ని తరగతుల ప్రజలూ ఎక్కువగా వినియోగిస్తున్నారు. పీసీలను ఇంటికి నుంచి బయటకు తీసుకువెళ్లలేం. ల్యాప్ టాప్ లు పెద్దసైజులో ఉండడంతో వెంట తీసుకువెళ్లడం కష్టం. దీంతో వాటి కన్నా తక్కువ సైజులో ఉండే ట్యాబ్లెట్లకు డిమాండ్ పెరిగింది. చదువు, వినోదం, అధ్యయనం, సినిమాలు, టీవీషోలు, గేమింగ్ తదితర అన్ని అవసరాలకు ఇవి చక్కగా ఉపయోగపడతాయి. ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ లో ఆపిల్, సామ్సంగ్, లెనోవా, షియోమి తదితర బ్రాండ్లకు చెందిన ట్యాబ్ లు అందుబాటులో ఉన్నాయి. వాటి ధర, ఇతర ప్రత్యేకతలను తెలుసుకుందాం. పని, వినోదం రెండింటికీ ఆపిల్ ఐప్యాడ్ చక్కగా సరిపోతుంది. దీనిలోని 10.9 అంగులాల పెద్ద స్క్రీన్ పై ప్రతి విషయం స్పష్టంగా కనిపిస్తుంది. లిక్విడ్ రెటినా డిస్ ప్లేతో కంటికి ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఏ14 బయోనిక్ చిప్ తో ఐప్యాడ్ పనితీరు చాలా వేగంగా ఉంటుంది. 481 గ్రాముల బరువు, 64 జీబీ స్టోరేజీ సామర్థ్యం, వీడియో కాల్స్ కోసం 12 ఎంపీ ఫ్రంట్ కెమెరా, 12 ఎంపీ బ్యాక్ కెమెరా, రోజంతా పనిచేసే బ్యాటరీ, అదనపు భద్రత కోసం అంతర్నిర్మిత టచ్ ఐడీ అదనపు ప్రత్యేకతలు. ఆపిల్ ఐప్యాడ్ (10 జెన్)ను అమెజాన్ లో రూ.49,490కు కొనుగోలు చేయవచ్చు. పని, వినోదం రెండింటికీ ఆపిల్ ఐప్యాడ్ చక్కగా సరిపోతుంది. దీనిలోని 10.9 అంగులాల పెద్ద స్క్రీన్ పై ప్రతి విషయం స్పష్టంగా కనిపిస్తుంది. లిక్విడ్ రెటినా డిస్ ప్లేతో కంటికి ఎటువంటి ఇబ్బంది ఉండదు.

# మహాబ్యాంకు ఉద్యోగుల డిమాండ్ల దినం

## నియామకాలు, హక్కుల కోసం ఉద్యమ కార్యాచరణ ప్రకటన

**పూణే, (నినాదం):** బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (మహాబ్యాంక్) ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్తంగా "డిమాండ్ల దినం" పాటించారు. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐబీఈఏ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఉద్యోగులు బ్యాడ్జిలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు.ప్రధానంగా, అన్ని కేడర్లలో తగినంత సిబ్బంది నియామకం, పదవీ విరమణ చేసిన యూనియన్ కార్యవర్గ సభ్యులకు ప్రాతినిధ్య హక్కును కల్పిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలు, డి జ్యూరీ గుర్తింపు ఒప్పందం అమలు, యూనియన్ కార్యాలయాల పునరుద్ధరణ, ప్రత్యేక సహాయకుల ఒప్పందం అమలు వంటి డిమాండ్లను ఉద్యోగులు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.సమస్యల పరిష్కారానికి యాజమాన్యం తగిన చర్యలు తీసుకోకపోతే, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఉద్యోగులు హెచ్చరించారు. ఈ మేరకు మార్చి 6, 2025న దేశవ్యాప్తంగా ప్రదర్శనలు, మార్చి 12న జోనల్ కార్యాలయాల వద్ద ధర్నాలు, మార్చి 17న పూణేలోని ప్రధాన కార్యాలయం లోక్‌మంగల్ వద్ద ధర్నా, సామూహిక వినతిపత్రం సమర్పణ, మార్చి 20న ఒకరోజు సమ్మె చేపట్టనున్నట్లు యూనియన్ నాయకులు ప్రకటించారు.దేశవ్యాప్తంగా 51 జోన్లలో దాదాపు నాలుగు వేల మంది ఉద్యోగులు ఈ నిరసనలో పాల్గొన్నారు. ఏప్రిల్ 2025లో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. బ్యాంక్ యాజమాన్యం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిగణలోకి తీసుకుని, సత్వరమే పరిష్కరించాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

# ఇకపై ఆధార్ ప్రామాణీకరణ మరింత సులభం..

## కొత్త వెబ్‌సైట్ ప్రారంభించిన కేంద్రం

ఆధార్ ప్రామాణీకరణ అభ్యర్థనల ఆమోద ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధార్ గుడ్ గవర్నెన్స్ పోర్టల్‌ను ప్రారంభించింది. ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థల ద్వారా ఆధార్ ప్రామాణీకరణ అభ్యర్థన కోసం ఆమోద ప్రక్రియను సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ పోర్టల్ పని చేస్తుంది. ఆధార్ (ఆర్థిక, ఇతర సబ్సిడీలు, ప్రయోజనాలు, సేవల లక్ష్య డెలివరీ) చట్టం, 2016 ప్రకరారం ఈ పోర్టల్ వినియోగదారులకు చాలా ప్రయోజనం చేకూరుస్తుంది. ఆరోగ్య సంరక్షణ విషయంలో వేగవంతమైన రోగి ధ్రువీకరణ, అలాగే విద్యారంగంలో పరీక్షలు, ప్రవేశాల కోసం సజావుగా విద్యార్థి ప్రామాణీకరణ పొందవచ్చు. అలాగే ఈ-కామర్స్ & అగ్రిగేటర్లు సురక్షిత లావాదేవీల కోసం సరళీకృత ఈ-కేవైసీ క్రెడిట్ రేటింగ్ & ఆర్థిక సేవలు, రుణాలు, ఆర్థిక ఉత్పత్తుల కోసం సమర్థవంతమైన గుర్తింపు ధ్రువీకరణ పొందవచ్చు. అలాగే కార్యాలయ నిర్వహణ అంటే సిబ్బంది హాజరు, హెచ్‌ఆర్ ధ్రువీకరణ ఆధార్ గుడ్ గవర్నెన్స్ ఉపయోగపడుతుంది. ఆధార్ ప్రామాణీకరణ సేవల కోసం దరఖాస్తు చేసుకునే సంస్థలకు కొత్త ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ దశల వారీ మార్గదర్శిగా పనిచేస్తుంది ముందుగా అధికారిక పోర్టల్‌ను సందర్శించి, అందులో ఒక సంస్థగా నమోదు చేసుకోవాలి. ప్రభుత్వ విభాగాలు, ప్రైవేట్ కంపెనీలు, సంస్థలు దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం దరఖాస్తును సమర్పించి, ఆధార్ ప్రామాణీకరణ ఎందుకు అవసరమో వివరాలను అందించాలి. సిస్టమ్ నియంత్రణ మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తులను ప్రాసెస్ చేస్తుంది. అనంతరం ప్రామాణీకరణ సేవలను ఏకీకృతం చేసి సంస్థలు వారి యాప్‌లు, సిస్టమ్‌లలో ఆధార్ ప్రామాణీకరణను ఏకీకృతం చేయవచ్చు. అలాగే యూఐడీఏఐ సీఈఓ భువనేష్ కుమార్ మాట్లాడుతూ ఆధార్ గుడ్ గవర్నెన్స్ పోర్టల్ ప్రామాణీకరణ అభ్యర్థనల సమర్పణ, ఆమోదాన్ని సులభతరం చేస్తుందని పేర్కొన్నారు. ఈ పోర్టల్ త్వరలో అందరికీ అందుబాటులోకి వస్తుంది.

## టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం



**పెద్దపల్లి,మార్చి 1 (నినాదం న్యూస్):** టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం అవుతున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి ప్రారంభించిన టువంటి నైపుణ్యాభివృద్ధి కేంద్రం టాస్క్ ద్వారా వివిధ కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. వెబ్ అప్లికేషన్స్,జావా ప్రోగ్రామింగ్, పైతాన్ ప్రోగ్రామింగ్,సి ప్రోగ్రాం,సి.ప్లస్ ప్రోగ్రామింగ్ టాటా ప్లస్ ప్రోగ్రామింగ్, అర్థమెటిక్ అండ్ రీజనింగ్, ప్రజెంటేషన్ స్కిల్స్,ఇంటర్వ్యూ స్కిల్స్ ,టాలీ,జిఎస్టి పై కోర్సులలో విద్యార్థులు ముఖ్యంగా ఇంజనీరింగ్ డిగ్రీ ఎంసీఏ పాలిటెక్నిక్ చదువుతున్న లేదా పూర్తి చేసిన విద్యార్థులు శిక్షణ తీసుకోవడానికి అర్హులని అన్నారు.శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ఈ సెంటర్లోనే వివిధ బహుళ జాతి సంస్థల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు జాబ్ మేళా కూడా నిర్వహించడం జరుగుతుందని, ఇటీవల యాక్సిస్ బ్యాంక్ నిర్వహించిన జాబ్ మేళాలో మా సెంటర్లో శిక్షణ తీసుకున్న విద్యార్థులు భవాని రసజ్ఞ హేమంత్ లకు 2.4 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు లభించాయని టాస్క్ మేనేజర్ గంగ ప్రసాద్ గారు తెలిపారు.ఔత్సాహికులైన నిరుద్యోగ విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని, ఆసక్తి కల విద్యార్థులందరూ టాస్క్ కేంద్రానికి వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని, పెద్దపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరములకు పెద్దపల్లి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో గల టాస్క్ ఆఫీసులో సంప్రదించగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ దొంగలు అరెస్ట్



**గోదావరిఖని మార్చి 01 (నినాదం న్యూస్):** రైతుల పొలాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి కాపర్ వైర్ దొంగిలిస్తున్న నేరస్థులను అంతర్గాం పోలీసులు అరెస్ట్ చేశారు. (14) కేసుల్లో నిందితులుగా ఉన్న చింతల చంద్రమౌళి, వానరాసి లక్ష్మణ్, చింతల శ్రీనివాస్, వారణాసి వంశీని బ్రాహ్మణపల్లి కాంటా వద్ద అరెస్ట్ చేసి, 45 కేజీల కాపర్ వైర్ స్వాధీనం చేసుకున్నారు.ఈ దొంగలు మంథని, ఎన్ టి పి సి, బసంత్‌నగర్, వెల్గటూర్, గొల్లపల్లి, ధర్మపురి పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్లు పగులగొట్టి కరెంట్ సరఫరాకు ఆటంకం కలిగించారని నిందితులను రిమాండ్‌కు తరలించామని ఎస్సై వెంకటస్వామి తెలిపారు .

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ



**జమ్మికుంట, మార్చి 1 (నినాదం న్యూస్) :** యప్ టీవీ సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి జన్మది నాన్ని పురస్కరించుకొని వీణ వంక జమ్మికుంట ఇల్లంత కుంట మండలాలలో చదువు తున్న విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ ల తో పాటు పెన్నులను పంపిణీ చేసిన వారి సిబ్బంది. ఈ సందర్భంగా వారి సిబ్బంది తాళ్లపెల్లి కుమారస్వామి బ్రైట్ కోఆర్డినేటర్, దాసారపు లోకేష్, వంశీకృష్ణ, సోషల్ మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక, కస్తూరిబా గురుకుల విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న, మూడు కస్తూరిబా విద్యాలయాలలో 150 మంది విద్యార్థినిలకు 150 పరీక్ష ప్యాడ్స్ 300 పెన్నులను, కేజీబీవీ పాఠశాలలకు వెళ్లి డొనేట్ చెయ్యడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం ఉద్దేశించి శ్రీ పాడి ఉదయ్ నందన్ రెడ్డి విద్యార్థినిలకు పరీక్ష సమయంలో ఒత్తిడి తగ్గించుకొని మంచి ర్యాంకులు సాధించాలని విద్యార్థులందరికీ అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పమని తన అనుచరులతో సందేశం పంపించారు.ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి కుమారస్వామి,దాసారపు లోకేష్,వంశీకృష్ణ,మంతెన శ్రీధర్,తొట్ల రాకేష్, మహంకాళి రాజు,కోరే రాకేష్, మరియు జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక, ఎస్ ఓ లు, టీచర్స్, విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....

## 4న కొమురయ్య వర్ధంతి సభ



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్ ):** ఈ నెల 4న కామ్రేడ్ తాల్లపల్లి కొమురయ్య 16 వ వర్ధంతి సభ శ్రీరాంపూర్ లో నిర్వహిస్తున్నా మని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు పేర్కొ న్నారు. శనివారం శ్రీరాంపూర్ లో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహశీలి సింగపూర్ మాజీ ఉప సర్పంచ్ తాళ్ళపల్లి కొమురయ్య 16 వ వర్ధంతిని విజయవంతం చేయలని పిలుపునిచ్చారు. అమరజీవి కామ్రేడ్ పి నర్సయ్య అనేక ప్రజా కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించారనీ పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా నాటి నుంచి నేటి వరకు ప్రజలకు అందుబాటులో కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారుకూరి నగేష్,లింగం రవి, రామన్న, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై సుగుణాకర్ పై చర్యలు తీసుకోవాలి



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 1(నినాదం న్యూస్):** ఈ నెల 27 న నస్పూర్ లోని తీగల్ పహాడ్ పోలింగ్ కేంద్రం వద్ద బీజేపీ నాయకుడు కమలాకర్ పై చేయి చేయి చేసుకున్న ఎస్ఐ సుగుణాకర్ పై చర్యలు తీసుకోవాలని భాజపా జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం రామగుండం సిపి శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు బీజేపీ కార్యకర్తల పై రాళ్లతో దాడి చేశారని వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ గారు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ గారు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బత్తుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్

### -డివి శ్రీనివాసరావు ఐపీఎస్, జిల్లా ఎస్పీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 01(నినాదం న్యూస్):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి మార్చి 01 వ తేదీ నుండి మార్చి 31 వ తేదీ వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఏలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు.నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కొలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు. ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగానిషేధం అన్నారు.చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నా ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించినా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మార్చి 15 లోపు బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యాలను పూర్తి చేయాలి

- ఎన్.పి.ఏ ను 1శాతం లోపు తగ్గించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు
- వి-హబ్ ద్వారా శిక్షణ అందించేందుకు 100 మహిళలను ఎంపిక చేయాలి
- విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు అందించేందుకు చర్యలు
- డి.ఆర్.డి.ఏ,చే సిబ్బంది పని తీరు పై సంబంధిత డి.పి.ఎం.లు,లు,ఏపీ.ఎంలతో రివ్యూ
- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష




**పెద్దపల్లి, మార్చి01(నినాదం న్యూస్):** జిల్లాలో ఉన్న మహిళా సంఘాల పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ లింకేజ్ నిర్దేశించుకున్న లక్ష్యం లో ఇప్పటి వరకు 90 శాతం మేర రుణాలు పంపిణీ పూర్తి చేయడం జరిగిందని,పెండింగ్ 10శాతం బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ మార్చి 15 వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపెల్లి జిల్లాలో ఉన్న 1.34శాతం ఎన్.పి.ఏ లను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.పి.ఏ,లు అధికంగా ఉన్న సీ.సీ,లు ప్రత్యేక శ్రద్ధ వహించి నెల రోజులలో వాటిని 1శాతం లోపు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. స్త్రీ నిధి రుణాల రికవరీ 72 శాతం నుంచి 80 శాతం పెంచడం పై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద పెట్రోల్ బంక్, గ్యాస్ ఏజెన్సీ,డైరీ ఇటువంటి పెద్దపద్ద యూనిట్ల స్థాపనకు చర్యలు చేపట్టాలని అన్నారు.వీ.హబ్ ద్వారా శిక్షణ అందించేందుకు వీలుగా జిల్లాలో వందమంది మహిళలను సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు . ముత్తరం మండ లంలోని మిర్చి యూనిట్ ఏర్పాటుకు మహిళా సంఘాల ద్వారా 7.5 లక్షల రూపాయల డిపాజిట్ చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కోసం క్లాత్ వారం రోజులలో జిల్లాకు చేరుకుం టుందని, విద్యార్థుల కొలతలు సరిగ్గా తీసుకొని నాణ్యతతో కూడిన యూనిఫాం విద్యార్థులకు అందేలా మహిళా సంఘాల ద్వారా కుట్టు పని జరగాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మంథని మండలంలోని సిరిపురం, శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతి పాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొ న్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని,అడిషనల్ డి.ఆర్.డి.ఓ, రవికుమార్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలా ప్రవర్తించిన ఎస్సై

- సంధ్యారాణి బిజెపి రామగుండం ఇంచార్జి



**గోదావరిఖని మార్చి 01 (నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అంతర్గాం జెడ్పీ స్కూల్ పోలింగ్ కేంద్రంలో నిర్వహించిన పోలింగ్ కేంద్రంలో అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి అధికార కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలా వ్యవహరించి బీజేపీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశ్యపూర్వకంగా వేధింపులకు గురిచేసి బూత్ ఏజెంట్లని వెళ్లగొట్టారని, శనివారం రామగుండం సీపీ కి ఎస్ ఐ పై చర్యలు తీసుకోవాలని బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.పోలింగ్ కేంద్రంలో బీజేపీ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్న కార్యకర్తలను ఎస్ఐ వెంకటస్వామి కాంగ్రెస్ కార్యకర్తలను సెల్ఫోన్తో అనుమతించడం జరిగిందనీ, పోలింగ్ ఆఫీసర్ వారించినా కూడా పట్టించుకోకుండా ఫోన్ బీజేపీ పోలింగ్ ఏజెంట్లకు ఇవ్వడంతో ఫోన్లో మాట్లాడిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ బీజేపీ ఏజెంట్లను బెదిరింపులకు గురి చేయడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారన్నారు. గేటు బయట ఉన్న ఎస్ఐ వెంకటస్వామి మరియు కానిస్టేబుల్ రాజేందర్ కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరించి బిజెపి నాయకులను అడ్డుకున్నారన్నారు. ఎస్ఐ పూర్తి సహకారంతో కాంగ్రెస్ వారిని సెల్ఫోన్తో సహా అనుమతించి, బీజేపీ నాయకులను గేటు బయటనే నిలిపివేసి, మా పోలింగ్ ఏజెంట్లను బెదిరింపులకు గురి చేయడంతోనే వారు పోలింగ్ కేంద్రం నుండి వెళ్లిపోయారన్నారు. నిరసన తెలుపడంతో ఏసీపీ, ఆర్డీఓ స్పందించి. మరొక కార్యకర్తను ఏజెంట్ అనుమతించడం జరిగిందని తెలిపారు..ఎస్ఐ వెంకటస్వామి గతం లో బీజేపీ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశ్యపూర్వకంగా వేధింపులకు గురిచేయడం, కార్యకర్తలు బొట్లు పెట్టుకున్నారని, కాషాయం కండువాలు వేసుకుఎంతున్నారని, పోలీస్ స్టేషన్ కి పిలిపించి గంటల తరబడి పోలీస్ స్టేషన్లోనే నిర్బంధించడం వంటి చర్యలకు పాల్పడ్డారనీ తెలియజేసారు. హనుమాన్ జయంతి, శివాజీ జయంతి ఉత్సవాల నిర్వహణ అనుమతి కోసం ఎస్ వెంకటస్వామి వద్దకు వెళితే గంజాయి తాగేవాళ్ళు అంటూ మమ్మల్ని తీవ్ర అవమానానికి గురి చేయడం జరిగిందనీ అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో జరిగే సివిల్ పంచాయితీల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజాకూర్ వీరాభిమానినని చెప్పుకుంటూ కలుగజేసుకుని సెటిల్మెంట్లకు పాల్పడడం జరుగుతుందనీ,ఎవరైనా ప్రశ్నిస్తే వారిని తిరిగి బెదిరింపులకు పాల్పడుతూ పీడీ యాక్టు పెడతానని, రౌడీ షీట్ ఓపెన్ చేస్తానని బ్లాక్మెయిల్ కు పాల్పడుతున్నాడు అని తెలిపారు.బాధ్యతాయుతంగా పోలీస్ విధులు కాకుండా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ వీరాభిమాననింటూ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా, ఇతర పార్టీలపై విద్వేషాలు పెంచుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలని ఉద్దేశపూర్వకంగా వేధింపులకు పాల్పడుతున్న అంతర్గం ఎస్ ఐ వేంకట స్వామి వ్యవహార శైలిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు...సీపీ కి వినతి పత్రం అందజేసిన వారిలో మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్, మిట్టపల్లి సతీష్, గుండబోయిన భూమయ్య మరియు నాయకులు సిలివేరు అంజి,మాడ అనీల్ రెడ్డి, కందుల పోచం అన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు





**సుల్తానాబాద్, మార్చి 01(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ ప బ్లిక్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుక లు ఘనంగా నిర్వహించారు. జాతీయ సైన్స్ దినో త్సవ వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ, తల్లిదండ్రులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పాఠశాల సైన్స్ దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు అబ్బురపరిచే విధంగా ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శనలతో అందరిని మెప్పించారు.1928 ఫిబ్ర వరి 28లో సి.వి రామన్ ఎఫెక్ట్ అనే ప్రాజెక్ట్ కు నోబెల్ బహుమతి వచ్చిన సందర్భాన్ని పురస్క రించుకొని ప్రతి ఏడాది జాతీయ సైన్స్ దినోత్సవా న్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ వివరించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ ప్రదర్శనలతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనా త్మకత, నైపుణ్యాలు బయట పడతాయని అన్నా రు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయ బృందం,త ల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పరికిపండ్ల నరహరి ఐఏఎస్ జన్మదిన వేడుకలు



**ధర్మారం మార్చ్ 1 (నినాదం న్యూస్):** మధ్యప్రదేశ్ కమిషనర్, సెక్రెటరీ, ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు విద్య, వైద్యం, ఉపాధి పై ఎన్నో సేవా కార్యక్రమాలు వాలంటీర్ల సహాయంతో నిర్వహిస్తున్న పరికిపండ్ల నరహరి (ఐఏఎస్) జన్మదిన వేడుకలను , మండల కేంద్రం లోని స్థానిక ప్రముఖ సంజీవని హాస్పిటల్ డాక్టర్ ప్రశాంత్ (ఎంబిబిఎస్), డాక్టర్ రాజు (బిఎంఎస్), మేనేజింగ్ డైరెక్టర్ ఎండి హఫీజ్ చేతులమీదుగా రోగులకు ఆలయ ఫౌండేషన్ వాలంటీర్లు పండ్లు, బ్రెడ్లు పంచుతూ ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జ్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్, ధర్మారం ఇంచార్జ్ మామిడిశెట్టి శ్రీనివాస్, గౌరవ వాలంటీర్లు తోడేటి మురళి గౌడ్, బొల్లం మల్లేశం, బైరి చంద్రమౌళి, హాస్పిటల్ సిబ్బంది, రోగులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నీటి పర్యంతమైన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

- ఎండిన పంట పొలాల పరిశీలన
- రైతు ద్రోహిగా కాంగ్రెస్ పార్టీ
- కెసిఆర్ పాలనలో రైతు రాజుగా నిలిచాడు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 1 (నినాదం న్యూస్) :** రైతులకు న్యాయం చేస్తానని ఎన్నికలలో గెలిచి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ రైతు ద్రోహిగా మారిందని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట మండలం చిన్న గారకుంట తండా, గాజుల మల్కాపురం గ్రామంలో ఎండిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో ఒక్క ఎకరం కూడా ఎండ లేదని నీళ్లతో మడికట్లలో చేపలు పట్టుకున్న తెలంగాణలో నేడు సమైక్యాంధ్రలో చూసిన కరువును తెలంగాణ ప్రజలు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . పొలాలలో ట్యాంకర్ నీళ్లతో వ్యవసాయం చేసుకోవలసిన దుస్థితి ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఏర్పడిందని మండిపడ్డారు. కృష్ణ, గోదావరి ఆయకట్టులో పొలాలు ఎండిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పాపమేనని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని నమ్మి పంటలు వేసి నష్టపోయామని రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని తెలిపారు. కాళేశ్వరం మా చేతికి ఇస్తే కేవలం మూడు రోజుల్లో చివరి ఎకరం వరకు నీళ్లు పారిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ ఇసుక వ్యాపార దాహానికి రైతులు నష్టపోతున్నారని విమర్శించారు .పంట పండకపోవడంతో గత్యంతరం లేక గొర్ల పశువులకు మేతకు అమ్ముకుంటున్నారని అన్నారు. నీళ్లు ఇవ్వాల్సిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మేత కోసం గొర్లను పంపుతున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**పెద్దపల్లి,మార్చి01(నినాదం న్యూస్):** రంగంపల్లి 33/11 కేవీ రంగంపల్లి సబ్ స్టేషన్ పరిధిలో సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా పెద్దపల్లి, రంగంపల్లీ, నిట్టుర్, పెద్దబొంకూర్, పెద్దకల్వలలో ఆదివారం ఉదయం 08:00 నుండి 09:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని విద్యుత్ శాఖ అదనపు సహాయ ఇంజినీర్ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వినియోగదారులు గమనించాలని ఆ ప్రకటనలో కోరారు.

## ఈస్గాం శివమల్లన్న ఆలయ జాతర హుండీ లెక్కింపు

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 1 (నినాదం న్యూస్)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఈస్గాం శివ మల్లన్న ఆలయంలో మహాశివరాత్రి జాతర 2025 సందర్భంగా వచ్చిన కానుకల హూండిని శనివారం లెక్కించారు.


బహిరంగ వేలంల ద్వారా రూ.11,01, 500లు, ప్రత్యేక దర్శనం టికెట్ల విక్రయము ద్వారా రూ.4,94,450లు, హుండీల ద్వారా రూ.555,368లు,మొత్తం ఆదాయం రూ. 21,51,318లు వచ్చినట్లు ఆలయ ఈఓ వేణుగోపాల్ గుప్తా తెలిపారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 01( నినాదం న్యూస్):** సూర్యాపేట మండలం చివ్వెంల గ్రామంలోని శ్రీ స్వామి నారాయణ గురుకుల అంతర్జాతీయ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూజ్యపాద్ మంత్ర స్వరూప్ దాస్ జి స్వామీజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం విజ్ఞాన శాస్త్రం పట్ల అభిరుచి పెంపొందించేందుకు బావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సంద ర్భంగా విద్యార్థులు 375 నమూనాలను ప్రాజెక్టులను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు సిహెచ్ శ్రీనివాస్, ఆనంద్ ,డైరెక్టర్ హార్దిక్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**చౌటుప్పల్, మార్చి1(నినాదం న్యూస్):** మండలంలోని స్వాములవారి లింగోటంలో శనివారం ప్రాథమిక పాఠశా లలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు వివిధ హోదాలలో తమ బాధ్యతలను నిర్వర్తించారు. కలెక్టర్‌గా జి.చైత్ర డీఈఓగా పి.హర్షవర్ధన్, ఎంఈవోగా కె. ధీరజ్, ఎండివోగా ఎస్. సందీప్, హెచ్ఎంగా వి.శ్రావ్య, తహసీల్దార్‌గా వి.వైష్ణవి, ఎపిపిసి చైర్మన్ గా టి.యోమిని, పిఈటిగా రిషికేష్‌లతో పాటు ఉపాధ్యాయులుగా ఒక రోజు తమ బాధ్యతలు నిర్వ హించారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థు లకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రధానోపాధ్యా యు రాలు కె.ఉమ, ఉపాధ్యాయులు వై.మాధవి, పి.రామలింగం, బి.జ్యోతి, ఎన్.పూజ పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చౌటుప్పల్, మార్చి1(నినాదంన్యూస్):** చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో 31 ఏళ్ల తీపి జ్ఞాపకాలను శ్రీ ఆంధోళ్ మైసమ్మ దేవాలయం వద్ద పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1992-93 విద్యా సంవత్సరం నాటి పూర్వపు విద్యార్థులు 31 ఏళ్ల తర్వాత వారు కలుసుకుని ఆనందంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

## జిల్లాలోని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా రక్షించాలి : కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**రంగారెడ్డి, మార్చి 1 (నినాదం న్యూస్):** పెండింగ్ ల ఉన్న ధరణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా సమీకృత సముదాయ భవనం లోని సమావేశ మందిరంలో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై, ప్రభుత్వ భూముల పరిరక్షణకై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, సెక్షన్ సూపరిటెండెంట్స్, ఆర్డీఓలు, ఎమ్మార్వో లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన దరఖాస్తులను తొందరగా పరిష్కారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోజు వారీగా లక్ష్యాన్ని నిర్ణయించుకోని ఈ నెల 15వ తేదీ లోపు పెండింగ్ లేకుండా పూర్తి స్థాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా డివిజన్ ల పరిధిలోని ప్రభుత్వ భూములు పై ఆర్డీఓ, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సర్వే ల్యాండ్ అధికారులు, ఇరిగేషన్ అధికారులతో కలిసి ప్రభుత్వ భూములను కాపాడేందుకు 15 రోజుల డ్రైవ్ నిర్వహించాలన్నారు. ప్రతి రోజు అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ముందుకెళ్ళాలన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యత కూడా మన అధికారులపైనే ఉందని అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమణలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూములను స్పెషల్ డ్రైవ్ లోనే సర్వే నిర్వహించి, ప్రభుత్వ భూములను గుర్తిస్తూ రాతి కడీలను, సూచిక బోర్డులను, కంచెలు ఏర్పాటు చేస్తే ఆక్రమణకు గురు కాకుండా కాపాడగలుగుతామని సూచించారు. ఆర్డీఓలు క్షేత్రస్థాయిలో పశీలించి నివేదికలు తయారు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా సంబంధిత అధికారులు అందరు సమిష్టిగా పని చేయాలని, అప్పుడే జిల్లాలోని ప్రభుత్వ భూములను కబ్జాలకు గురి కాకుండా కాపాడగలమని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఈ సమావేశంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, చేవెళ్ళ ఆర్డీఓ చంద్రకళ, మండల తాసీల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనఔషధి కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి



- మందుల ఖర్చుల భారం నుండి బయటపడండి
- అవగాహన కోసం ఏర్పాటు చేసిన "వాక్ " కార్యక్రమంలో ఈటల

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి01, ( నినాదం న్యూస్):** పేదరికం తెలిసిన వాడు కాబట్టే పేదల కోసం పథకాలు మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి ఆయన వ్యక్తి నరేంద్ర మోడీ.. మూడుసార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా దేశమే గర్వించే పద్ధతిలో రోల్ మోడల్ గా పనిచేశారు. గుజరాత్ లాగా దేశం అభివృద్ధి చెందుతుందని పార్టీ భావించి వారిని ప్రధానమంత్రిగా ఎంపిక చేసింది.. యావత్ దేశ ప్రజలు మోడీ తమ ఆత్మ ఆవిష్కరించి ఓట్లు వేశారు. ఈ 11 ఏళ్లలో పేదలకు అనేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేయడంలో వారి పాత్ర మాటల్లో చెప్పలేనిదని ఎంపీ ఈటెల రాజేందర్ పెర్కొన్నారు. ఆకలి చవిచూసిన బిడ్డగా, దుఃఖం తెలిసిన బిడ్డగా, ప్లాట్ ఫాం మీద చాయ్ అమ్ముకున్న బిడ్డగా, పేదల కష్టాలు తెలిసిన బిడ్డగా.. దేశ ప్రధాని అయిన తర్వాత ఎన్నో స్కీములను తీసుకువచ్చారు. అందులో భాగంగా వచ్చిందే జనఔషధీ కేంద్రాలని చెప్పారు. వైద్యం చాలా భారమైనది, మందులు కొనుక్కోలేకపోతున్నారు వైద్యం మందుల మీద పెట్టే ఖర్చు భరించలేకపోతున్నారు. అని పేదవారికోసం చౌక మందులు అందించాలని సంకల్పములో భాగంగా భారతీయ జన ఔషధ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే 14,600 ఔషధ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిల్లో 50 నుంచి 80% వరకు రాయితీతో నాణ్యమైన మందులను అందిస్తున్నారు. సంపాదనే ఎజెండాగా కుటుంబాలను రాజకీయాల్లోకి తీసుకు వస్తున్న ఈ రోజుల్లో 140 కోట్ల ప్రజలే నా కుటుంబం అని భావించి దేశం కోసం అంకితమైన మహనీయుడు నరేంద్ర మోడీ.. గ్రామీణ ప్రాంతాల్లో టాయిలెట్స్ కట్టించి మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో రాకెట్ యుగంలో సాటి మహిళకు ఒక టాయిలెట్ కట్టించలేని దుస్థితి ఉండకూడదని 12 కోట్ల టాయిలెట్స్ కట్టించారని ఆయన కీర్తించారు. ప్రపంచవ్యాప్తంగా మో పరిపాలన, భారతదేశ గొప్పతనాన్ని చాటి చెబుతున్న తీరు భారత జాతి ఆత్మగౌరవం ప్రపంచ చిత్రపటం మీద ఎంత గొప్పగా ఎదుగుతుందో చూస్తున్నాం. సగటు భారతీయుడు " ఐఆమ్ఆన్ ఇండి యన్" అని చెప్పుకొనే స్థాయికి తీసుకువచ్చిన వ్యక్తి నరేంద్ర మోడీ. కొన్ని మందుల కంపెనీలు, ప్రైవేట్ వ్యాపారులు జనఔషధ కేంద్రాలలో నాణ్యమైన మందులు దొరకవని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వీటిని ప్రభుత్వమే కొనుగోలు చేసి తక్కువ ధరకు అందిస్తుంది. జనఔషధి కేంద్రాలు మరిన్ని ప్రారంభం కావాలి. ప్రజలందరూ ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.కెమికల్స్ ఫర్టిలైజర్స్ ఫార్మసిటికల్స్ పార్లమెంటరీ స్ట్రాండింగ్ కమిటీలో నేను సభ్యున్ని 30 మంది పార్లమెంట్ సభ్యుల్ని మూతపడ్డ ఐడిపిఎల్ కంపెనీకి తీసుకెళ్లాను.. సౌత్ ఇండియాలో నాణ్యమైన మందులు కావాలంటే, అందుబాటులో మందులు కావాలంటే ఐడిపిఎల్ కంపెనీని మళ్లీ పునరుద్ధరించాలని కోరాను. ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ పరియోజన కార్యక్రమంలో భాగంగా జన ఔషధీ దివస్- 2025 పేరిట మార్చి ఒకటో తేదీ నుంచి 7వ తేదీ వరకు. జన చేతన అభియాన్ పాదయాత్ర కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో నేరేడ్మెట్ క్రాస్ రోడ్ లో జన ఔషధీ మెడికల్ షాప్ దగ్గర నుంచి ఈ పాదయాత్ర నిర్వహించారు. గోపు రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్కే శ్రీనివాస్, కార్పొరేటర్ మీనా ఉపేంద్రరెడ్డి, శ్రవణ్, ఆదిత్య ప్రసన్న సుధాకర్ శర్మ సత్యనారాయణ బాబు సుదర్శన్, మాజీ సైనికులు, పలువురు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 1(నినాదం న్యూస్):** జిల్లాలో ఈ నెల 5 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్యలతో కలిసి ముఖ్య పర్యవేక్షకులు, సంబంధిత అధికారులతో ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4 వేల 965 మంది జనరల్, 935 మంది ఒకేషనల్, ద్వితీయ సంవత్సరంలో 5 వేల 625 మంది, 1 వేయి 15 మంది ఒకేషనల్ విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్, త్రాగునీరు, ఫ్యాన్లు, వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థుల పరీక్ష కేంద్రంలోనికి వెళ్ళే సమయంలో తనిఖీలు నిర్వహించాలని, విద్యార్థినులను తనిఖీ చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రంలోని మొబైల్, ఇతర ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని, తనిఖీ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రశ్నా పత్రాలు తరలించేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి అవసరమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని, ప్రశ్నా పత్రాలు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆయా రూట్లలో సమయానుసారంగా బస్సులు నడిపించాలని తెలిపారు. పరీక్ష ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాలను బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 1(నినాదం న్యూస్):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య పేర్కొన్నారు. శనివారం సింగరేణి చైర్మన్ బలరాంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించే వరకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలనీ పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులు వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని, మైన్స్ అక్ట్ ప్రకారం ప్రతి కాంట్రాక్టు కార్మికునికి పండుగ సెలవులు, లీవులు, ఇవ్వాలని, గర్వజరు పేరిట కార్మికుల వద్ద నుంచి కాంట్రాక్టర్లు వసూలు చేస్తున్న పెనాల్టీ సిస్టం వెంటనే రద్దు చేయాలని, ఓపెన్ కాస్ట్ లలో పనిచేసే డ్రైవర్లను వోల్వో ఆపరేటర్లుగా గుర్తించి హై స్కిల్డ్ వేతనాలు చెల్లించాలన్నారు. సింగరేణి కార్మికులకు చెల్లించే విధంగా అలవెన్స లను కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాలని, ఓవర్ టైం అలవెన్స్ మరియు ఆదివారం డ్యూటీ చేస్తే అదనంగా వేతనం చెల్లించాలని, ఓపెన్ కాస్ట్ లలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కొందరు కాంట్రాక్టర్లు టెండర్లో ఉన్న కార్మికుల కంటే అదనంగా కార్మికులను తీసుకొని వారి వద్ద నుండి డబ్బులను వసూలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పనిని బట్టి సేమి స్కిల్డ్,స్కిల్డ్, హైస్కిల్డ్ వేతనాలు చెల్లించాలని కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్ కుమార్, అక్బర్ ఆలీ, బుర్ర తిరుపతి, అఫ్రోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# వరుస ఛాన్స్‌లతో కావ్యథాపర్ బిజీ

టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా ఛాన్స్ లు అందుకుంది. టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా ఛాన్స్‌లు అందుకుంది. కావ్య హీరోయిన్ గా తొలి సినిమా ఈ మాయ పేరేమిటో. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఏక్ మినీ కథ అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ సినిమా డైరెక్ట్‌గా ఓటీటీలో రిలీజ్ అయ్యి మంచి టాక్ సొంతం చేసుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేసింది. బిచ్చగాడు 2, ఈగల్, ఊరు పేరు భైరవకోన, డబుల్ ఇస్మార్ట్, విశ్వం సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. ఇక ఈ అమ్మడు తన గ్లామర్ తో కుర్రకారును కట్టిపడేస్తుంది. సినిమాల రిజల్ట్ ఎలా ఉన్నా కూడా ఈ భామ తన అందచందాలతో మెప్పించింది. క ఇప్పుడు ఈ అమ్మడు వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. సోషల్ మీడియాలోనూ సెగలు పుట్టించేలా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను కవ్విస్తుంది కావ్య. తాజాగా ఈ చిన్నది షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# కీరవాణి లైవ్ కన్సర్ట్ కోసం ఎదురుచూస్తున్నా : రాజమౌళి



ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి లైవ్ కన్సర్ట్ చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 'నా టూర్ ఎం. ఎం.కె' పేరిట ఈ కన్సర్ట్ చేయనుండగా.. మార్చి 22న సాయంత్రం 7గంటలకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఈ ఈవెంట్ ప్రారంభం కానుంది. అయితే ఈ వేడుకను సక్సెస్ చేయాలని కోరుతూ ఆయన తమ్ముడు దిగ్గజ దర్శకుడు రాజమౌళి ఒక వీడియో విడుదల చేశారు. ఈ వీడియోలో అభిమానుల నుంచి సపోర్ట్‌ను కోరారు. మార్చి 22 కోసం నేను చాలా ఆతృతగా ఎదురుచూస్తున్నాను. ఎందుకంటే ఆరోజు అన్నయ్య ఎం.ఎం. కీరవాణి కన్సర్ట్ ఉంది. ఈ కన్సర్ట్‌లో నా సినిమా లోని పాటలతో పాటు ఆయన సంగీతం అందించిన పాటలను పాడనున్నారు. నా డిమాండ్ ఏంటి అంటే ఆయన ఒ.ఎస్.టి (ఒరిజినల్ సౌండ్ ట్రాక్)లూ ఉండాలనేది నా డిమాండ్. ఎందుకంటే ఆయన రీ రికార్డింగ్ అద్భుతంగా ఉంటుంది. ఆయన పాటలు ఎంత ఫేమసో అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌లు కూడా అంతే ఫేమస్. ఆ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌లను, ఒ.ఎస్.టి లను లైవ్‌లో ప్లే చేయాలని కోరుకుంటున్నా అంటూ రాజమౌళి చెప్పుకోచ్చాడు.

# కన్నప్ప నుంచి మరో టీజర్ రిలీజ్

నినాదం సినిమా



మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. ఈ సినిమాలో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఈ చిత్రం. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ చేస్తున్న ఈ చిత్రం తాజాగా మరో టీజర్‌ను వదిలింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. ఈ సినిమాలో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఈ చిత్రం. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ చేస్తున్న ఈ చిత్రం తాజాగా మరో టీజర్‌ను వదిలింది.



# ప్రత్యేక పాత్రలతో అలరిస్తున్న సుప్రీత



సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్‌ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. ఎన్నో సినిమాల్లో అద్భుతమైన పాత్రలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. సూపర్ హిట్ సినిమాల్లో మంచి పాత్రలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె మరెవరో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తనకంటూ మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సురేఖ వాణి. ఆమె కూతురు సుప్రీత త్వరలోనే హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వనుంది. సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్‌గా సినిమా చేస్తుంది. మొనీమద్యే అమర్ దీప్ హీరో గా ఓ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. త్వరలోనే ఈ సినిమా నుంచి అప్డేట్స్ ఇవ్వనున్నారు. ఇక తాజాగా సురేఖావాణి సుప్రీత వెకేషన్స్ కు వెళ్లారు. అక్కడి నుంచి గ్లామరస్ ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తున్నారు. సురేఖ వాణి, సుప్రీత ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. సుప్రీతా అందాలకు కుర్రాళ్ళు ఫిదా అయ్యారు.

# క్రేజీ పిక్స్‌తో మతిపోగొడుతున్న సీరత్‌కపూర్

రన్ రాజా రన్ సినిమా తర్వాత కొన్ని సినిమాలు చేసింది.. కానీ.. ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. 2015లో సందీప్ కిషన్ నటించిన టైగర్ చిత్రంలో నటించింది. ఇక ఆ తర్వాత కొలంబస్, రాజు గారి గది 2, టచ్ చేసి చూడు, ఒక్క క్షణం చిత్రాల్లో నటించింది. శర్వానంద్ హీరోగా నటించిన రన్ రాజా రాజా రన్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది క్రేజీ బ్యూటీ సీరత్ కపూర్. ఆ తర్వాత ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో మెప్పించింది. ఆతర్వాత తెలుగులో ఎక్కడా కనిపించలేదు ఈ చిన్నది. రన్ రాజా రన్ సినిమా తర్వాత కొన్ని సినిమాలు చేసింది.. కానీ.. ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. 2015లో సందీప్ కిషన్ నటించిన టైగర్ చిత్రంలో నటించింది. ఇక ఆ తర్వాత కొలంబస్, రాజు గారి గది 2, టచ్ చేసి చూడు, ఒక్క క్షణం చిత్రాల్లో నటించింది. అయితే ఈ సినిమాలన్ని బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ కాగా.. ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741